## వివాహం ఒక పరిచర్య శీర్షికలు

# బలమైన పునాది

## చేతి పుస్తకం

**సంపుటి 1**

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను. **మత్తయి 28:19-20**

FDM .WORLD

Craig Caster

*Strong Foundation* in Telugu
*Marriage Is a Ministry series, Volume 1 of 5*

*వివాహం ఒక పరిచర్య సిరీస్ నందు*

*బలమైన పునాది మొదటి సంపుటి.*

**వివాహం ఒక పరిచర్య సిరీస్ నందు ఉన్న ఇతర శీర్షికలు:**

*ప్రేమ అంటే ఏమిటి ( సంపుటి 2)*

*ప్రత్యేక అవసరాలు ( సంపుటి 3)*

*భౌతిక నెరవేర్పు ( సంపుటి 4)*

*దైవిక నాయకత్వం ( సంపుటి 5)*

*నాయకుని మార్గదర్శిని*

**FDM.world ద్వారా ఇతర చేతి పుస్తకములు**

*క్రిస్టియన్ ఫౌండేషన్ ట్రూత్స్: ఎ స్ట్రాంగ్ ఫౌండేషన్ ఫర్ ఎ డిసిపుల్, క్రెయిగ్ కాస్టర్*

*పేరెంటింగ్ ఈస్ మినిస్ట్రీ సిరీస్, క్రెయిగ్ కాస్టర్*

*అండర్ స్టాండింగ్ టీన్స్, క్రెయిగ్ కాస్టర్*

**అన్ని FDM.world చేతి పుస్తకములు వ్యక్తిగత అధ్యయనం కోసం, చిన్న సమూహాల కోసం, శిష్యత్వ సాధనాలుగా మరియు కౌన్సెలింగ్‌లో సిఫార్సు చేయబడ్డాయి.**

**దయచేసి గమనించండి: ఆరంభ చేతి పుస్తకముల నుండి అన్ని ఖాళీ పేజీలు తీసివేయబడ్డాయి. ఈ కారణంగా కొన్ని పేజీ సంఖ్యలు దాటవేయబడవచ్చు.**

# బలమైన పునాది

## వివాహం ఒక పరిచర్య సిరీస్

### సంపుటి 1

క్రెయిగ్ కాస్టర్

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను. (మత్తయి 28:19–20)

Phone: (619) 590-1901

Email: info@FDM.world

Websites: www.FDM.world

Strong Foundation, Marriage Is a Ministry Workbook, Volume 1, by Craig Caster

ISBN 978-1-7331045-0-0

Print and Electronic Version Copyright © 2020 by Craig Caster. All rights reserved.

09012020 revision

Unless otherwise noted, all Scripture quotations are taken from the New King James Version®. Copyright © 1982 by Thomas Nelson. Used by permission. All rights reserved.

Scripture quotations marked AMP are taken from the Amplified Bible. Copyright © 2015 by The Lockman Foundation, La Habra, CA 90631. All rights reserved. For Permission to Quote information visit http://www.lockman.org/

Scripture quotations marked KJV are taken from the King James Version, 1987 printing. Public domain.

Scripture quotations marked NLT are taken from the Holy Bible, New Living Translation, copyright © 1996, 2004, 2015 by Tyndale House Foundation. Used by permission of Tyndale House Publishers, Inc., Carol Stream, Illinois 60188. All rights reserved.

Without limiting the rights under copyright reserved above, no part of this publication——whether in printed or e book format, or any other published derivation——may be reproduced, stored in or introduced into a retrieval system, or transmitted, in any form or by any means (electronic, mechanical, photocopying, recording, or otherwise), without prior written permission.

# విషయ సూచిక


ముందుమాట ........................................................................................................ 1

పరిచయం ........................................................................................................... 2

పాఠం 1: ఒక వ్యక్తిగత ప్రయాణం .................................................................. 5

పాఠం 2: ప్రారంభంలో .........................................................................................12

పాఠం 3: దేవుడు, వివాహ సృష్టికర్త .................................................................20

పాఠం 4: వివాహం కోసం దేవుని ఉద్దేశాలు.....................................................25

పాఠం 5: దేవుని క్రమశిక్షణతో సహకరించడం ................................................35

పాఠం 6: బలమైన పునాది ...................................................................................43

పాఠం 7: మూడు ఆవశ్యక మూలకాలు ............................................................49

పాఠం 8: దేవుడు మీ ఆప్యాయతను కోరుకుంటాడు.........................................57

పాఠం 9: ముఖ్యమైన మూలరాయి .....................................................................66

పాఠం 10: అద్భుతమైన పరివర్తన .......................................................................73

అనుబంధం వనరులు .............................................................................................82

ముగింపు గమనికలు ...............................................................................................83

రచయిత గురించి ...................................................................................................93

కుటుంబ శిష్యత్వ మంత్రిత్వ శాఖల గురించి .....................................................94

# ముందు మాట

మనం వివాహం అని పిలవబడతున్నవ్యవస్థను దేవుడు సృష్టించాడు మరియు నేడు దాని మీద తీవ్రమైన దాడి జరుగుతుంది. ఈ ప్రకటన మీకు వింతగా అనిపించవచ్చు, అయితే చాలా అర్ధవంతమైన ప్రతికూల ప్రభావాలు భార్యాభర్తల మధ్య సంబందాల నుండి ఉద్భవిస్తాయి. ఒక జంట వివాహం చేసుకున్న తరువాత, ప్రతీ భాగస్వామి వారి స్వంత అవసరాలు మరియు కోరికలు తీర్చుకోడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. సమయం గడిచేకొద్దీ, సమస్యలు పరిష్కరించబడకుండా ఉంటాయి మరియు నిరాశ, చిరాకు మరియు కోపం వారిని బాధిస్తాయి, తద్వారా ఇది పగ మరియు ప్రతీకారానికి దారి తీస్తుంది. ఇద్దరు వ్యక్తులు మంచి ఆశయాలతో, మంచి ఉద్దేశాలతో వివాహ జీవితంలోనికి ప్రవేశించినప్పుడు, చాలా వివాహాలు ఎందుకు విఫలమవుతున్నాయి? ప్రత్యామ్నాయంగా, అనేక మంది  దంపతుల జంటలు అసంపూర్ణ సంబంధాలతో ఎందుకు స్థిరపడుతున్నారు?

ఈ పుస్తకం దేవునికి మరియు ప్రతి దాంపత్య జంట, వివాహంలో ఆయన ఉద్దేశించిన ఆశీర్వాదాలను అనుభవించాలానే ఆయన అభిలాషకు అంకితం చేయబడింది. ఇద్దరు వ్యక్తులు దేవుని నియమాలపై ఎటువంటి శిక్షణ లేకుండా భార్యాభర్తలుగా ఏకమైనప్పుడు మరియు తరచుగా వారి గతంలో ఎటువంటి దైవిక ఉదాహరణలు లేనప్పుడు, వారు ఒకరినొకరు సంరక్షించుకోవడం నిజంగా అజ్ఞానంగా ఉంటారు. వారు ఈ సవాలుకు జోడించే గత గాయాలను మరియు భావోద్వేగ శూన్యతలను తీసుకు రావచ్చు. ఈ సాధనం ద్వారా, దేవుడు తప్పనిసరిగా అనుసరించాల్సిన చర్చించలేని సత్యాలను వెల్లడి చేస్తున్నాడు, లేదా దాని ఫలితం నిరుత్సాహంగానూ మరియు నిస్పృహనూ ఉంటుంది. సంక్షిప్తంగా, చాలా బాధ.

క్రైస్తవుల మధ్య అనేక వివాహాలు విడాకులతో ముగుస్తున్నాయని గణాంకాలు సూచిస్తున్నాయి. దేవుని పిల్లలుగా మరియు ఆయన వాగ్దానాలన్నింటికీ వారసులుగా, విశ్వాసులు ఎందుకు విఫలమవుతున్నారు? సమస్య సమాచారం లేకపోవడం, బైబిలు నియమాలలో శిక్షణ లేకపోవడం. విచారకరంగా, అనేక మంది ని నాశనం మార్గంలోనికి నెట్టివేస్తున్న ఆటుపోట్లను మార్చడానికి సంఘం ప్రస్తుతం ఈ విషయంలో తగినంత కృషి చేయడం లేదు. వివాహిత జంటలకు దేవుని సత్యంలో ఇతరుల చేత శిక్షణ పొందియుండడానికి సరియైన బైబిలు బోధ చాలా అవసరం. విశ్వాసులు దేవుడు కోరుఉన్న దానిని నేర్చుకుని, క్రీస్తు శిష్యులుగా ఆయనను వెంబడించాలాని నిర్ణయించుకున్నప్పుడు, వారు ఎటువంటి సమస్యనైనా అధిగమించగలిగే కృపను మరియు శక్తిని పొందుకుంటారు.

దేవుడు మన తరపున తనను తాను బలంగా ప్రత్యక్ష పరచుకోవాలని కోరుకుంటున్నాడు మరియు మన వివాహాలలో మనం ఆయనను మహిమపరచాలాని కోరుకుంటున్నాడు. అయితే మనం కూడా అదేవిధంగా కోరుకోవాలి. వివాహం అనేది దేవునికి చాలా ప్రాముఖ్యమైనదని మనకు తెలుసు, అయినప్పటికీ అనేక మంది  క్రైస్తవులు వివాహం అయిన పది సంవత్సరాల తరువాత కూడా ఇతరులకు బోధించుటకు వారు అయోగ్యులమని భావిస్తూ ఉంటారు. పదేళ్లపాటు ఉద్యోగం చేసిన వ్యక్తిని తీసుకోండి. మరొకరికి శిక్షణ ఇవ్వడానికి వారు చాలా ఆత్మవిశ్వాసంతో ఉంటారు. మరియు మన వృత్తుల కంటే మన జీవిత భాగస్వామిని మనం ఏ విధంగా సంరక్షిస్తున్నాము అనే దాని గురించి దేవుడు చాలా ఎక్కువ శ్రద్ధ వహిస్తాడు.

మీరు ప్రార్థనాపూర్వకంగా, భార్యాభర్తలుగా ఈ వరుస అంశాలను పూర్తి చేస్తూ ఉండగా, దేవుడు మీ పట్ల తన ఉద్దేశ్యాన్ని వెల్లడి చేస్తాడు. సమాచారం అంతా బైబిలు సత్యం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. చేతి పుస్తకాలు మీకు లేఖనాలతో మార్గనిర్దేశం చేస్తాయి మరియు మీరు నేర్చుకుంటున్న సూత్రాలను అమలు చేయడంలో మీకు సహాయపడటానికి మీకు ఆచరణాత్మక దృష్టాంతాలను అందిస్తాయి. ఈ వరుస అంశాలు, ఇతరులను శిష్యులుగా సిద్ధపరచడానికి ఒక సాధనంగా కూడా ఉద్దేశించబడ్డాయి. దేవుడు మీ జీవితాన్ని అద్భుతమైన రీతిలో మార్చడం ద్వారా మీ కళ్ళు తెరిచినప్పుడు, అనేకమంది ఇతరులకు కూడా ఈ సహాయం అవసరమని మీరు చూస్తారు.

ప్రభువైన దేవా, నీ వాక్యం ద్వారా నీ హృదయాన్ని మరియు నీ చిత్తాన్ని మాకు వెల్లడించినందుకు ధన్యవాదాలు. దయచేసి ఈ పుస్తకాన్ని చదివే వారిని ఆశీర్వదించండి. ఈ సూత్రాలను స్పష్టం చేయండి. వారిని గాయపరచిన వారిని క్షమించేందుకు వినయపూర్వకమైన హృదయాలను మరియు వారు బాధపెట్టిన వారి నుండి క్షమాపణ అడగాలనే కోరికను వారికి ఇవ్వండి. దేవా, నిన్ను వెంబడించుటకు ఇష్టపడే వారి వివాహాలలోనూ మరియు వాటి ద్వారానూ నీకు మహిమ కలుగునుగాక. ఆమెన్.

# పరిచయం

ఈ చేతిపుస్తకం మిమ్ములను శిష్యత్వపు మార్గంలోనికి తీసుకురావడానికి రూపొందించబడింది, అంటే దేవుని యొక్క నియమాలలో నడవడం. నడవడం వంటి పదాలను మనం ఉపయోగించినప్పుడు, ఈ నియమాల ప్రకారం జీవించడం నడక నేర్చుకోవడం వంటి ప్రాథమికమైనదని మీరు అర్థం చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

**మన చేతి పుస్తకం యొక్క లక్ష్యాలు:**

1. దేవుడు వివాహానికి సూత్రాలను ఉంచాడని మీకు చూపించడం,

2. ఈ సూత్రాలను అన్వయింప చెయ్యడానికి, సాధనాలు మరియు అన్వయాలతో మిమ్ములను సన్నద్ధం చేయడానికి, మరియు

3. దేవునికి విధేయత చూపడం ద్వారా వచ్చే క్షమాపణ, స్వస్థత మరియు ఐక్యతలోనికి మీ వివాహాన్ని మరియు కుటుంబాన్ని నడిపించడం.

క్రీస్తు శరీరం యొక్క ముఖ్యమైన విభాగాలలో, అవగాహన కల్పించడంలో కుటుంబ శిష్యత్వం పరిచర్యలు సహాయపడడానికి ఉన్నాయి. ఇతరులను శిష్యులుగా చేయడంలో వైఫల్యం అనేది నేటి వివాహాలలో వైఫల్య గణాంకాలకు నేరుగా సంబంధించినదిగా ఉంది. మరియు ఇది మనకు ఏ విధంగా తెలుసు? ఈరోజు నిరూపితమైన గణాంకాలలో మనం చూసిన, అనుభవించిన మరియు కనుగొన్న వాటి ద్వారా తెలుసుకున్నాము.

**ప్రక్రియ**

ఈ అధ్యయనం ఐదు సంపుటాలుగా విభజించబడింది. సంపుటి 1తో ప్రారంభించి, ప్రతి సంపుటిని క్రమంలో కొనసాగించండి. మీ ఆసక్తిని రేకెత్తించే సంపుటికి లేదా విభాగానికి మీరు దాటివెళ్ళేలా మీరు శోధించబడవచ్చు. అయితే అటువంటి సూచన చెయ్యబడలేదు, ఎందుకంటే ప్రతి సంపుటి మరియు పాఠం ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, మీరు పురుషుడు లేదా స్త్రీ యొక్క సాహచర్యం అవసరాల మీద పట్టు సాధించాలానుకోవచ్చు, అయితే మీరు మీ జీవిత భాగస్వామి అవసరాలను దైవిక మార్గంలో సరిగ్గా తీర్చడానికి ముందు తప్పనిసరిగా నేర్చుకోవలసిన బైబిలు సూత్రాలు ఉన్నాయి. ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఒక పాఠాన్ని పూర్తి చేయడానికి కృషి చేయండి. పట్టుదలతో రోజువారీ అధ్యయనాన్ని నిర్మించడం ఆత్మీయ విజయానికి కీలకం.

ఈ సూత్రాలు ప్రయత్నించబడ్డాయి మరియు విజయవంతం అని నిరూపించబడ్డాయి. వాటిని నా స్వంత వివాహంలోనూ మరియు అనేక ఆలోచన మరియు వివాహ తరగతులలోనూ లెక్కలేనంత మంది మనుష్యుల జీవితాల ద్వారా అనుభవించాను. ఇది "వివాహానికి ఐదు సులభమైన దశలు" అనే చేతిపుస్తకం కాదు అని దయచేసి అర్థం చేసుకోండి. బైబిలు పరమైన శిష్యత్వం అనేది సవాలుతో కూడిన కార్యం.

మరియు మీరు మీ వైఖరులు మరియు ప్రవర్తనలలో కొన్నింటిని మార్చుకుంటూ ఉండగా, దేవుని చిత్తానికి మీ సమర్పణను కోరుతుంది. ఈ ప్రక్రియకు మీ సమర్పణ, త్యాగం మరియు వినయం అవసరం.

**ప్రతి దినాన్ని ప్రారంభించడం**

మీ రోజువారీ అధ్యయనాన్ని మీ దేవునితో గడిపిన సమయంగా చూడండి మరియు ఆయన తన వాక్యం ద్వారా మీతో మాట్లాడాలని ఆశించండి.

మీరు ఎవిభాగంలో మార్పు చెందాలి మరియు మీరు నేర్చుకుంటున్న వాటిని అన్వయించుకోవడానికి మీకు తగిన శక్తిని ఇవ్వమని దేవుడిని అడుగుతూ, ప్రతి రోజును ప్రార్థనతో ప్రారంభించండి. ఆలోచనా విధానం గల మనస్తత్వాన్ని కలిగి ఉండండి. ఈ పుస్తకాన్ని పూర్తి చేశామని చెప్పడానికి తొందరపడకండి. మీతో మాట్లాడటానికి దేవునికి సమయం ఇవ్వండి మరియు మీరు నేర్చుకున్న వాటిని ధ్యానించండి.

**గమనించవలసిన సంగతులు**

ఈ అధ్యయనం ఒక నూతన ప్రాధాన్యత గలది, మరియు ఇందుకు అంకిత భావం గల సమయం అవసరం. పాఠాలు రోజువారీ ప్రాతిపదికన పూర్తిచేయాలి. మీరు ఒక రోజును కోల్పోయినట్లయితే, దానిని దాటవేయవద్దు, అయితే అన్ని పాఠాలను క్రమంగా పూర్తి చేయడానికి కృషి చేయండి.

వివాహము దేవునికి ముఖ్యమైనదని లేఖనము స్పష్టంగా చెపుతుంది. మీరు పాఠాలను పూర్తి చేయడంలో ఇబ్బంది పడుతున్నట్లయితే, మీ ప్రాధాన్యతలు మరియు ఇతర పనులను గురించి ప్రార్థించండి. అవసరమైతే ప్రార్థన కోసం జవాబుదారీ భాగస్వామి సహాయాన్ని తీసుకోండి.

ఈ ప్రయత్నంలో మీ జీవిత భాగస్వామి ముఖ్యమైనవారు అని జ్ఞాపకం ఉంచుకోండి. కలిసిగా గానీ లేదా విడిగా గానీ అధ్యయనం చేయండి, అయితే మీరు నేర్చుకున్న వాటిని ఎల్లప్పుడూ చర్చిస్తూ ఉండండి మరియు అవసరమైన ఏవైనా మార్పులను అమలు చేయడానికి ప్రార్థనాపూర్వకంగా సమర్పించుకొని ఉండండి.

పాఠాలలో అందించబడిన మొత్తం సమాచారంలో మార్పు ఉండవచ్చు. మీరు ప్రతిదానిని పూర్తి చేసిన తరువాత, దేవునితో మీ సమయాన్ని ప్రణాళిక చేసుకోవడానికి మరియు దాని నుండి ఎక్కువ ప్రయోజనం పొందడానికి తదుపరి పాఠం కోసం ఎదురు చూడండి.

చేతి పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానమివ్వడానికి మరియు మీ ఆలోచనలు మరియు ప్రార్థనలను నమోదు చేయడానికి చోటు ఇవ్వబడింది. మీరు ఈ చేతి పుస్తకమును డౌన్‌లోడ్ చేసి, ప్రింట్ చేసి ఉంటే, మీరు దీనిని మూడు-రింగుల బైండింగ్ లో ఉంచాలానీ మరియు వ్యక్తిగత దినచర్య మరియు వివరణ కోసం అదనపు కాగితాన్ని చేర్చాలనీ మేము సూచిస్తున్నాము.

**లోతుగా తవ్వడం**

ఈ విభాగం బోధించే అంశానికి సంబంధించిన లేఖనాలను చదవడానికి ఒక అవకాశాన్ని సూచిస్తుంది. బైబిలుతో మరియు వివాహానికి సంబంధించిన బైబిలు పరమైన సూత్రాలతో మరియు జీవిత భాగస్వామిగా మీ నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో అన్నవాటితో మీకు మరింత పరిచయం ఏర్పడుతుంది.

.

### స్వీయ పరీక్ష

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేస్తున్నప్పుడు, స్వీయ-పరిశీలన కోసం మరియు వ్యక్తిగత మెరుగుదలకు అవసరమయ్యే రంగాలను కనుగొనుటకు ఈ విభాగం సమయాన్ని ఇస్తుంది. ఆ మార్పులు చేయడానికి బలం మరియు జ్ఞానం కోసం, అంతర్దృష్టి, ఒప్పుకోలులను, మరియు ప్రార్థనలను ఒక జాబితా చేయడానికి స్థలం కేటాయించబడింది. శిష్యత్వం ప్రక్రియ యొక్క ఒక అంశం, వ్యక్తిగత జవాబుదారీతనం. మీరు మీ జీవిత భాగస్వామికి లేదా పిల్లలకు వ్యతిరేకంగా పాపం చేసినట్లు దేవుడు వెల్లడించినట్లయితే, మీ పాపాన్ని వారితో ఒప్పుకుని, క్షమించమని వారిని అడగండి. అలా చేయాలనీ వ్రాసుకోనప్పటికీ, దీనిని క్రమం తప్పకుండా సాధన చేయండి.

**వాస్తవ అంశం**

ఇలాంటి పెట్టెలు బైబిలు నుండి పదాలు లేదా పదబంధాల నిర్వచనాలను అందిస్తాయి. మేము సుప్రసిద్ధమైన, వేదాంతపరంగా మంచి బైబిలు నిఘంటువులను మరియు స్పష్టత కోసం వ్యాఖ్యానాలను ఉపయోగించడానికి గొప్ప జాగ్రత్త తీసుకున్నాము, సాధ్యమైనమేర రిఫరెన్సులు ఇచ్చాము. వీటిలో చాలా నిర్వచనాలు అనుబంధం ఆర్ పదకోశంలో కనిపిస్తాయి

### కార్యాచరణ ప్రణాళిక

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేసిన తరువాత, కార్యాచరణ చేయాలని మరియు మీరు నేర్చుకున్న వాటిని మీ వివాహంలో అన్వయించమని సవాలు చేస్తుంది. నిజమైన శిష్యులుగా వుండాలంటే మనం జ్ఞానంతో ఎదగాలని దేవుడు కోరుకోవడం మాత్రమే కాదు, మనం వాటి ప్రకారం జీవించాలాని కూడా ఆయన కోరుతున్నాడని మనం అర్థం చేసుకోవాలి.

### అనుబంధ వనరులు

దయచేసి చేతిపుస్తకం చివరిలో ఉన్న అనుబంధాల యొక్క ప్రయోజనాన్ని పొందండి. అవి మీ ఎదుగుదల కోసం అక్కడ పొందుపరచబడిఉన్నాయి మరియు మేము వాటిని చేతిపుస్తకం అంతటా సూచిస్తున్నాము. మీరు ఈ అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, దయచేసి అనుబంధం ఎ: సమర్పణ పత్రాన్ని పూరించండి.

### నాయకుని మార్గదర్శి

నాయకుని మార్గదర్శి , FDM.worldలో ఉచిత పరిచర్యలు డౌన్‌లోడ్‌ల క్రింద అందుబాటులో ఉంది. మా వెబ్‌సైట్‌లోని అన్ని ముఖ్యమైన సంగతులు శిష్యత్వం మీద దృష్టిని నిలుపుతాయి. మరియు ఉచితంగా అందిస్తాయి.

# పాఠం 1

# ఒక వ్యక్తిగత ప్రయాణం

ఈ అధ్యయనం మొత్తం వివాహం కోసం దేవుని రూపకల్పన మీద దృష్టి పెడుతుంది, ఇది అర్థమువుతుంది, ఎందుకంటే ఈ పవిత్రమైన కలయికలో ఏకం చేయడానికి పురుషుని మరియు స్త్రీని సృష్టించింది ఆయనే. వివాహాన్ని ఒక పరిచర్యగా చూడటం విజయవంతమైన వివాహానికి పునాదిగా, పరిచర్య మనస్తత్వం అవసరమన్న మన నమ్మకాన్ని తెలియజేస్తుంది. భార్యాభర్తలిద్దరూ ఇప్పుడు పూర్తికాల పరిచర్యలో ఉన్నారు, దేవుడు ఉద్దేశించిన ఉద్దేశాలతో ఒకరికొకరు పరిచర్య చేస్తున్నారు. మన సొంతంగా వివాహాన్ని ప్రణాళిక చేస్తామని దేవుడు మనల్ని ఈ భూమి మీద ఉంచలేదు. బైబిలు——దేవుని వాక్యం——సంబంధంలోని అన్ని విభాగాలలో మనకు మార్గనిర్దేశం చేసేందుకు పూర్తి సమాచారాన్ని కలిగి ఉంది.

దేవుడు తన వాక్యంలో వివాహానికి సంబంధించిన తన ఉద్దేశాలను మాత్రమే కాకుండా విజయవంతమైన వివాహానికి పునాదిని ఏ విధంగా ఏర్పాటు చేయాలో కూడా చూపుతున్నాడు. ఈ అధ్యయనం ద్వారా, మీరు నిజమైన ప్రేమ యొక్క స్వభావాన్ని, మానవజాతి యొక్క గొప్ప సహచర్య అవసరాన్ని నేర్చుకుంటారు. అంతకు మించి, భర్త లేదా భార్యకు ఉండే విశిష్టమైన ఇతర సహచర్య అవసరాలను తెలుసుకొంటారు, ఎందుకంటే మీకు తెలిసినట్లుగా, పురుషులు మరియు స్త్రీలు భిన్నంగా ఉంటారు. మనం ఆ విధంగా ఉంటాము కాదా? ఇప్పటికి, మనం శారీరకంగా మరియు మానసికంగా విభిన్నంగా ఉన్నామని అనుభవం బోధించి ఉండాలి.

సాహచర్య అవసరాల గురించి దేవుని వాక్యం ఏమి చెపుతుందో అర్థం చేసుకోవడం పునాది వంటిది. ఇది లేకపోతే, మనకు ఏది అవసరమో లేదా మరొక వ్యక్తి నుండి మనం ఏమి ఆశించాలో అన్న మన స్వంత ఆలోచనలు మాత్రమే కలిగి ఉంటాము. "నేను అనుకొంటున్నాను......ఇది నాకు అవసరం" అనే వైఖరి వివాహ సంబంధంలో భార్య గానీ లేదా భర్త గానీ ఏమి ఇవ్వవలసి ఉందని మన నమ్మకం విషయంలో అనేక బైబిలు వ్యతిరేక అంచనాలను ఉత్పన్నం చేస్తుంది. కేవలం దేవుడు ఇచ్చిన మన నిజమైన సాహచర్య అవసరాలు గుర్తించబడి, ఆయన ప్రణాళిక ప్రకారం తీర్చబడినప్పుడు మాత్రమే మనం వివాహంలో నెరవేర్పును అనుభవిస్తాము.

ఈ అధ్యయనం ముగిసే ముందు, మీరు యాజకత్వపు నాయకత్వం గురించి ముఖ్యమైన సమాచారాన్ని నేర్చుకుంటారు, అది భర్త కోసం దేవుడు ఇచ్చిన పిలుపు, అయితే భార్యలకు సమానమైన విలువైన సమాచారం. స్త్రీలారా, మీ జీవితంలో బైబిలు పాత్ర యొక్క కీలకమైన ప్రాముఖ్యత నుండి ప్రేరణ పొందండి, ఇది దేవుడు అభిషేకించిన పరిచర్యలో మీ గృహాన్ని నింపుటకు మీ పురుషునికి సహకారాన్ని నివ్వడం. ఇలా చేయడం ద్వారా, మీరు మీ భర్త విజయవంతం కావడానికి మరియు అతడు దేవుని కృప ద్వారా దైవభక్తిగల నాయకుడిగా మారగలడనీ మరియు విజయానికి కావలసినవన్నీ సరఫరా చేయడానికి దేవుణ్ణి విశ్వసించగలడనీ నమ్మడంలో ఆయన కి సహాయపడతారు.

దేవుడు తనను తాను నమ్మదగినవానిని చూపించుకొనుటకు ఆశపడుతున్నాడు. ఆయన చూపించుకోడానికి ఇష్టపడతాడు. ఆయన నిజంగా చేస్తాడు. మనుష్యులు ఆయన మంచితనాన్ని చూడాలని, వివాహం ద్వారా ఆయనను మహిమపరచాలని ఆయన కోరుకుంటున్నాడు, తద్వారా కష్టపడుతున్న ఇతరులు, నిలిచి మనకు లేనిది వారిలో ఏముంది? అని ఆశ్చర్యపోతారు. ఈ చీకటి ప్రపంచంలో వెలుగుగా ఉండమని దేవుడు మనలను పిలుస్తున్నాడు.

ఈ వివాహ శిష్యత్వం చేతిపుస్తకం, మీ సమస్యలకు పరిష్కారాలను కలిగి ఉంది, మీకు మీ చుట్టూ ఎదురౌతున్న ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయి. మీరు యేసుక్రీస్తులో రక్షణ ద్వారా దేవుని కుటుంబంలో జన్మించినట్లయితే, ఆయన మిమ్ములను తన బిడ్డ అని పిలుస్తాడు మరియు తన వాక్యం నుండి మీకు బోధించడానికి తన పరిశుద్ధాత్మను మీలో ఉంచాడు. విజయానికి కావలసినవన్నీ మీ వద్ద ఉన్నాయి. మీ వివాహంలో ఆయన చిత్తాన్ని, ఇష్టాన్ని నెరవేర్చాలనే కోరిక మీ వంతు, మరియు అది దేవుని ఆశీర్వాదాలను పొందే సూత్రం. హృదయాన్ని కోల్పోవద్దు. ముందుకు కొనసాగండి.

మోసపోకుడి , దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలయనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి అక్షయమను పంటను కోయును; ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును. మనము మేలు చేయుట యందు విసుకక యుందము, మనము ఆలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కోతుము. (గలతీయులు 6:7–9)

అనేక సంవత్సరాల మార్గనిర్దేశం తరువాత కూడా, నేను అనేక మంది  క్రైస్తవులకు వివాహంలో దేవుని చిత్తం ఏమిటో తెలియదని నేను గమనించాను.

దేవుని మీద ఆధారపడండి

మీకు ఏది అవసరమో దానిని ఆయన అందించగలడని దేవుడు మీకు తెలియజేయాలను కుంటున్నాడు. మీరు ఈ వచనాలను చదివేటప్పుడు, విశ్వాసంతో ఆయన వాగ్దానాలను అభ్యర్ధించండి.

దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసును గుర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి అయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనువైబ్రహించెను. (2 పేతురు 1:3-4)

బైబిలు పరమైన వివాహాన్ని నిర్మించడానికి అవసరమైన అన్ని సాధనాలను కలిగి ఉన్న “జీవితానికి సంబంధించిన అన్ని సంగతులను” దేవుడు మనకు అనుగ్రహించాడని పేతురు చెప్పాడు. మరియు 3వ వచనంలో వాగ్దానం చేసినట్లుగా, “ఆయన దైవిక శక్తి” ద్వారా మనం విజయం సాధిస్తాము అన్నది దేవుని వాక్యము యొక్క హెచ్చరిక.

**వాస్తవ అంశం**

**శక్తి - డునామిస్ (గ్రీకు).** శక్తివంతమైన బలం లేదా దేవుడు మాత్రమే చేయగలిగినది చేయగల సామర్థ్యం. మన మూలం "ఆయన దివ్య శక్తి."

**జ్ఞానం-ఎపిగ్నోసిస్ (గ్రీకు).** జ్ఞానాన్ని పొందడంలో పూర్తిగా పాల్గొనడం. మనం దైవిక స్వభావంలో పాలుపంచుకుంటాము మరియు "ఆయనను గూర్చిన జ్ఞానం ద్వారా" వాగ్దానం చెయ్యబడుతుంది.

మనము యేసు క్రీస్తు నందు విశ్వాసముతో తిరిగి జన్మించినప్పుడు, మనము పరిశుద్ధాత్మను పొందుకుంటాము (ఎఫెసీయులకు 1:13-14), మరియు ప్రభువైన యేసును మృతులలోనుండి లేపిన శక్తి మనలో కార్యాన్ని జరిగించడం ప్రారంభిస్తాడు. (ఎఫెసీయులకు 1:19-20). అయితే "ఆయనను గూర్చిన జ్ఞానం ద్వారా" మాత్రమే ఇదంతా అందుబాటులోనికి రావడం సాధ్యమౌతుందని గమనించడంలో వైఫల్యం చెందకండి.

క్రీస్తును గూర్చిన జ్ఞానం విశ్వాసిని శక్తివంతంగా ప్రభావితం చేస్తుంది మరియు రక్షణ ద్వారా ఆయనలో మరియు ఆయన వాక్యంలో నిలిచి యుండడం ద్వారా మాత్రమే ఇది కలుగుతుంది. నిలిచి యుండడం అంటే "నివసించుట" అని అర్థం మరియు ఇది కేవలం మనసుకు సంబంధించిన జ్ఞానాన్ని ఇవ్వడం మాత్రమే కాకుండా, యేసు గురించిన మేధోపరమైన అవగాహనను సూచిస్తుంది. అంటే వాక్యాన్ని సత్యంగా స్వీకరించి విధేయత చూపడం అని అర్థం.

మనము క్రీస్తులో నిలిచి కొనసాగుతూ ఉండగా, మనలను మార్చగల జ్ఞానాన్ని మనం పొందడమే కాకుండా, 100 శాతం నమ్మకస్థుడైన దేవుని నుండి "ఉన్నతమైన మరియు విలువైన వాగ్దానాలను" పొందడానికి కూడా అర్హత పొందుతాము. మరియు, "దైవిక స్వభావంలో భాగస్వామి"గా, ఆయన వాగ్దానాల ప్రకారం, మీ వివాహానికి మానవాతీత జ్ఞానం మరియు బలాన్ని మీరు నిజంగా పొందగలరు.

**లోతుగా త్రవ్వు**

ఈ వాక్యాలలో దేవుడు ఏమి వాగ్దానం చేస్తున్నాడో గుర్తించండి.

దేవుడైన యెహోవా సూర్యుడును కేడెమునై యున్నాడు యెహోవా కృపయు ఘనతయు అనుగ్రహించును యథార్థముగా ప్రవర్తించువారికి ఆయన యే మేలును చేయక మానడు. (కీర్తనలు 84:11)

కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును. (మత్తయి 6:33)

**స్వీయ పరీక్ష**

ఈ సత్యాలు మీ వివాహం పట్ల మీ వైఖరిని ఏ విధంగా ప్రభావితం చేస్తాయి?

**లోతుగా త్రవ్వు**

ఈ లేఖనాలలోని సూత్రాలను మరియు మీకు వాగ్దానం చేయబడిన వాటిని గుర్తించండి.

మోస పోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీ రేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును, ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్య జీవమను పంట కోయును. మనము మేలుచేయుటయందు విసుకకయుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంట కోతుము. (గలతీయులకు 6:7–9)

దేవుని గుర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి అయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకుని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. (2 పేతురు 1:3-4)

**గత అనుభవాన్ని ప్రశ్నించండి**

మన తల్లిదండ్రులు తమ వివాహంలో సమస్యలను పరిష్కరించడానికి "అయితే అయినట్టు లేకపోతే కాన్నట్టు " అన్న తత్వాన్ని ఉపయోగించారని మనలో అనేక మంది అనుమానిస్తారు.

మీ తల్లిదండ్రులతో గడిపిన జీవితాన్ని తిరిగి చూస్తే, వారు ఒకరినొకరు సంరక్షించుకోవడానికి సమర్థవంతమైన బైబిలు ప్రణాళికను కలిగి ఉన్నారని మీరు నమ్ముతున్నారా?

అవును - కాదు.

మీ స్వంత వివాహంలోని పద్ధతులు (వైఖరులు, అంచనాలు మరియు సంభాషణలు) అన్నీ బైబిలు నియమాలపై ఆధారపడి ఉన్నాయా?
అవును - కాదు.

సాధారణంగా వ్యక్తులు తమ తల్లిదండ్రులు చేసిన మంచి పనులను అనుకరిస్తారు, చెడును కప్పివేసి, మిగిలిన మంచిని ఎంచుకుంటారు. అంటే మన ఎంపికలలో ఎక్కువ భాగం మన వ్యక్తిత్వం మరియు అనుభవం నుండి వచ్చినవే.

భార్యాభర్తలిద్దరికీ ఒకే రకమైన ఉదాహరణలు లేనందున, ప్రతి ఒక్కరూ తమ గతాన్ని వర్తమానంలోనికి తీసుకువస్తారు, ఆపై వారు వివాహానికి పరస్పరం ఆమోదయోగ్యమైన విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ విషయంలో, వారి విభిన్న వ్యక్తిగత దృక్పథాల కారణంగా పరస్పరం ఇది సాధ్యం కాదు మరియు అనేక విధ్వంసక అలవాట్లు దారి పొడువునా అభివృద్ధి చెందుతాయి.

వీటన్నింటిని అర్థం చేసుకున్నాక, ప్రభావవంతమైన వివాహానికి కీలకమైన మొదటి నియమాన్ని తెలుసుకోవడానికి మనం ఆసక్తిగా ఉండాలి: దేవుని వాక్యంపై ఆధారపడటం చాలా అవసరం. “నేను నా తల్లిదండ్రుల కంటే మంచి ఉద్యోగం చేస్తున్నట్లయితే, నా వివాహం వారి కంటే బాగుండేదని నేను అనుకున్నాను! ” అన్నటువంటి తర్కము అసాధారణం కాదు, అయినప్పటికీ విజయానికి అది పునాది కాదు. బైబిలు మీ వివాహానికి పునాదిగా ఉండాలి మరియు విజయానికి సంబంధించిన ప్రక్రియ దేవుని జ్ఞానాన్ని అన్వయించడం. తన చిత్తాన్ని చేయాలని హృదయపూర్వకంగా కోరుకునే ఎవరికైనా దేవుడు అవసరమైన సమాచారం మరియు కృపను అందించాడని ప్రతి జీవిత భాగస్వామి తెలుసుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడు.

**లోతుగా త్రవ్వు**

తనను వెంబడించడం లేదా మీ స్వంత జ్ఞానాన్ని అనుసరించడం గురించి ఏమి చెపుతున్నాడో గుర్తించండి.
**నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము**
**నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. (సామెతలు 3:5—6)**

**ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు**
**అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును. (సామెతలు 14:12)**

ఈ లేఖనంలో ఒక స్పష్టమైన మార్గంలో ఒక ప్రత్యేకమైన రీతిలో నడవమని పౌలు మనకు ఆజ్ఞాపించాడు:

మనం ఏ విధంగా నడవాలి? మీరు అలా నడుస్తుంటే, అది మీ వివాహాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

**కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన విధముగా ఆయనయందు వేరుపారినవారై, యింటివలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించుచు, ఆయనయందుండి నడుచుకొనుడి. (కొలస్సయులకు 2:6—7)**

పౌలు గారు 8వ వచనంలో సంబంధిత పోలిక చేసాడు. ఆయన  జాగ్రత్త అని చెప్పాడు, అంటే "జాగ్రత్తగా ఉండండి మరియు తెలుసుకోవడం కొనసాగించండి."

ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వజ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి (కొలస్సయులకు 2:8)

ప్రమాదం ఏమిటి? ఈ ప్రమాదానికి మూలం ఏమిటి? ఈ లేఖనం ప్రకారం, మనం దేని గురించి జాగ్రత్త వహించాలి?
మన సమాచారం, జ్ఞానం మరియు సూచనలను మనం ఎక్కడ పొందాలి?

**లోతుగా త్రవ్వు**

మంచి మరియు చెడు రెండింటిలో సాధ్యమయ్యే పరిణామాలను ఈ క్రింద గుర్తించండి.
వ్యర్థమైన మాటల వలన ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి; ఇట్టి క్రియల వలన దేవుని ఉగ్రత అవిధేయులైనవారి మీదికి వచ్చును. (ఎఫెసీయులు 5:6)

ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతోకూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొని యున్నారు. (కొలొస్సయులకు 1:10)

మరియు మాట చేత గాని క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి. (కొలొస్సయులకు 3:17)

## కార్యాచరణ ప్రణాళిక

దేవుని వాక్యం, శక్తి మరియు జ్ఞానం కాకుండా, మనం దేవుడు కోరుకునే జీవిత భాగస్వాములము కాలేము. మీరు దేవుని బిడ్డగా ఉండుటకు సందేహంగా ఉంటే, అనుబంధం బి ని చూడండి: మీ జీవితాన్ని క్రీస్తుకు అప్పగించండి మరియు మీరు ఆయన కుటుంబంలోనికి ఏ విధంగా రావచ్చనే దానిపై ఆయన వాక్యంలోని మార్గదర్శకాలను అనుసరించండి.

# పాఠం 2

# ఆదియందు

ప్రారంభంలో, దేవుడు స్త్రీ మరియు పురుషులను సృష్టించాడు మరియు వారిరువురికి, వివాహం అని మనకు తెలిసిన పరిపూర్ణ కలయికను రూపొందించాడు.

కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు. (ఆదికాండము 2:24)

వివాహం యొక్క ప్రపంచ నిర్వచనం సమూలంగా మారింది, అయితే దేవుని అసలు రూపకల్పన మారలేదు. బైబిలు దృష్టికోణం నుండి నిజాయితీగా చూస్తే, చాలా మార్పులు దైవికమైనవి కాదని మరియు వివాహం మరియు కుటుంబం చాలా శ్రమలకు లోనయ్యాయని మనం అంగీకరించేలా చేస్తుంది. T. దీనికి ప్రధాన కారణం దేవుని వాక్యం పట్ల, ప్రత్యేకించి వివాహం కోసం ఆయన రూపకల్పన మరియు ఉద్దేశ్యం పట్ల మనకున్న అజ్ఞానం. ఈ సమాచారం అందుబాటులో ఉన్నప్పటికీ, వివాహ సూత్రాలపై ప్రజలకు బోధింప బడలేదు లేదా శిక్షణ ఇవ్వబడలేదు.

బైబిలు బోధ లేకపోవడం, లేదా దేవుని అధికారాన్ని అసలు తిరస్కరించడం అన్నది, జంటలు ప్రపంచ ప్రభావాన్ని లేదా వారి స్వంత మార్గాన్ని అనుసరించేలా చేస్తుంది. కాలక్రమేణా, వివాహ సమర్పణ లేకుండా కలిసి జీవించే జంటలలో 400 శాతం పెరుగుదల అని అంచనా వేయబడింది. భర్త లేదా మగ భాగస్వామి లేకుండా స్త్రీ గర్భం ధరించడం లేదా బిడ్డను దత్తత తీసుకోవడం ఇప్పుడు చాలా ఆమోదయోగ్యమైనది. స్వలింగ కలయికలు పెరుగుతున్నాయి మరియు పిల్లలను పెంచడానికి ఆమోదయోగ్యమైన వాతావరణంగా పరిగణించబడుతున్నాయి. ప్రముఖ మీడియా, ఆన్‌లైన్ మరియు పత్రికలలో హాలీవుడ్ సాధారణీకరణను ఎత్తిచూపే, ఈ విధ్వంసకర రంగాలలో ముందున్న అనేక మంది  ఆదర్శంగా ఉన్నారు.

**నిరుత్సాహపడవద్దు**

మిత్రమా, సాంస్కృతిక పోకడలు వివాహం గురించి మిమ్ములను నిరుత్సాహపరచ నివ్వవద్దు. సాతాను అస్పష్టమైన చిత్రాన్ని చిత్రించడానికి ఇష్టపడతాడు, అయితే దేవుడు గొప్పవాడని మరియు శక్తిమంతుడని తెలుసు. వివాహాన్ని ఎంచుకునే వ్యక్తులలో, సమర్పణ ఇప్పటికీ బలంగా ఉందని మరియు గొప్ప ఆనందం మరియు పరిపూర్ణతను తెస్తుందని పరిశోధనలు చెపుతున్నాయి. శుభవార్త ఏంటంటే, 50 శాతం వివాహాలు లౌకిక జీవితంలో మరియు సంఘాలలో విడాకులతో ముగుస్తాయనే గణాంకాలను షుంతి ఫెల్డాన్ ఖండించారు. పెళ్లయిన వారిలో 72 శాతం మంది ఇప్పటికీ తమ మొదటి జీవిత భాగస్వామితో ఉన్నారని మరియు మొత్తం వివాహాలలో 80 శాతం మంది సంతోషంగా ఉన్నారని అయన పరిశోధన వెల్లడించింది. విశ్వాసంలో చురుకుగా ఉన్న క్రైస్తవులలో, వారం వారం సంఘానికి హాజరయిన వారిలో మాత్రమే, వార్షిక మొత్తం విడాకుల రేటులో 25 నుండి 50 శాతం వరకు విడాకుల రేటును గణనీయంగా తగ్గిస్తుందని వారు కనుగొన్నారు. "వాస్తవానికి, భార్యాభర్తలిద్దరూ 'దేవుడు మధ్యలో ఉన్నాడు' అని చెప్పినప్పుడు, ఆ జంటలలో పూర్తిగా 53 శాతం మంది వైవాహిక ఆనందం యొక్క అత్యధిక స్థాయిలో ఉన్నారు" (ఫెల్డాన్, పేజీ ఈ గణాంకాలు మనకు గొప్ప నిరీక్షణను అందించాలి మరియు మన వివాహాలలో దేవుని చిత్తాన్ని వెదకడానికి మనల్ని ప్రేరేపించాలి.

2014లో, బర్నా గ్రూప్ నుండి వచ్చిన గణాంక పరిశోధనలు యునైటెడ్ స్టేట్స్‌లో దాదాపు 40 శాతం ఒంటరి తల్లి లేక తండ్రి నడిపే కుటుంబాలుగా వర్గీకరించబడ్డాయని సూచించింది. అయితే, ఇందులో వితంతువులు, విడాకులు తీసుకున్నవారు లేదా జీవిత భాగస్వామి లేకుండా కుటుంబాన్ని నడిపే వ్యక్తులు ఉన్నారు. దాదాపు 39 శాతం మంది సమ్మిళిత కుటుంబాల (విడాకులు లేదా మరణం తరువాత తిరిగి పెళ్లి చేసుకున్న పిల్లలు ఉన్న వ్యక్తులు) అర్హత సాధించారు మరియు 3 శాతం కంటే కొంచెం తక్కువ మంది తాతామామ్మల నేతృత్వంలో ఉన్నావారు. ఇది సాంప్రదాయ కుటుంబంగా అంటే అసలు భార్యాభర్తలుగా నిర్వచించబడిన వర్గంలో 20 శాతం కంటే తక్కువగా ఉంటుంది. ఏ విధంగానూ కఠినంగా లేదా నిర్ణయాత్మకంగా ఉండకుండా, దేవుని రూపకల్పన మరియు చిత్తం ప్రకారం సంపూర్ణంగా రూపొందించబడినది సాంప్రదాయ కుటుంబం అని నేను నమ్ముతున్నాను. "సాంప్రదాయం" అనేది విడాకులను మినహాయించినప్పటికీ, దేవుడు సమ్మిళిత మరియు ఒంటరి తల్లి లేక తండ్రి కుటుంబాలను తన అనుమతించదగిన చిత్తంలో భాగంగా అర్థం చేసుకుంటాడని మరియు పరిగణిస్తాడని కూడా నాకు తెలుసు. దేవుడు తన సహాయాన్ని కోరుకునే ఎవరి వెనకైనా 100 శాతం ఉన్నాడు మరియు ఈ పరిస్థితులలో, ఆయన ఇప్పటికీ " ఆయన తన చిత్తాను సారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు. (ఎఫెసీయులకు 1:11).

" (ఎఫెసీయులకు 1:11).

మార్పుచెందే నిర్వచనాలు

నేడు, వివాహం మరియు కుటుంబం కోసం దేవుని యొక్క రూపకల్పన మార్పుకు లోనవడమే కాకుండా వాస్తవానికి దాడికి గురవుతున్నట్లు మనం చూస్తున్నాము. 1944లో, వెబ్‌స్టర్స్ డిక్షనరీ, వివాహాన్ని "వివాహం చేసుకోవడం అంటే, వ్యతిరేక లింగానికి చెందిన వ్యక్తితో భర్త లేదా భార్యగా ఏకం కావడం; కుటుంబాన్ని స్థాపించడం మరియు నిర్వహించడం కోసం భార్యాభర్తల పరస్పర సంబంధాలు, అని నిర్వచించింది. 2018లో, ఆ నిర్వచనం "చట్టం ద్వారా గుర్తించబడిన ఏకాభిప్రాయ మరియు ఒప్పంద సంబంధంలో జీవిత భాగస్వాములుగా ఐక్యమయ్యే స్థితిగా; వివాహం చేసుకునే చర్య లేదా వివాహిత స్థితిని అమలు చేసే ఆచారం; ఒక సన్నిహిత లేదా సన్నిహిత కలయికగా " పరిణామం చెందింది. (మెరియం-వెబ్‌స్టర్స్ కాలేజియేట్ డిక్షనరీ). ఆ మార్పు ఏ విధంగా వచ్చింది, మరియు దాని అర్థం ఏమిటి?

మన సమాజంలో వివాహానికి ఆత్మీయ పునాది క్రమంగా క్షీణించడాన్ని మారుతున్న నిర్వచనాలు ప్రదర్శిస్తాయి. మొదటి నిర్వచనంలోని ముఖ్య పదాలు, ‘‘ఒక భర్త లేదా భార్యగా..... ఐక్యంగా ఉండటం ,’’ అన్నది వ్యతిరేక లింగానికి చెందిన వ్యక్తితో ఒకటిగా మారడాన్ని సూచిస్తుంది. ఈ వచన భాగం నేరుగా బైబిలు నుండి వచ్చింది (ఆదికాండము 2:24). ఈ అధ్యయనం పురోగమిస్తున్న కొద్దీ, వివాహం కోసం ఆయన అసలు రూపకల్పనను నిర్వచించే దేవుని నుండి నిర్వచనాలను ఇది వెల్లడిస్తుంది, అంతే కాని మానవీయ ఆలోచనలు లేదా లౌకిక సంస్కృతి నుండి వచ్చే అభ్యాసాలు కాదు.

వెబ్‌స్టర్ యొక్క 1944 నిర్వచనం "పరస్పర సంబంధాన్ని" సూచిస్తుంది, ఇది ఒకరి సహచర్య అవసరాలను తీర్చడానికి ఒకరికొకరు సమాన మొత్తాలలో ఇచ్చిన లేదా అనుభూతి చెందడాన్ని ఇది సూచిస్తుంది. "కుటుంబాన్ని స్థాపించడం మరియు నిర్వహించడం" అంటే ఒక ప్రత్యేకమైన జీవన నాణ్యత మరియు ప్రవర్తనను ప్రోత్సహించడానికి మరియు పిల్లలను పెంచడానికి ఒక దృఢమైన ఆధారాన్ని ఏర్పాటు చేయడం. నిర్వచనాలలో మార్పు, ప్రాథమిక భావనలు ఏ విధంగా మార్చబడ్డాయి మరియు వివాహం మరియు కుటుంబం ఏ విధంగా దిగజారిపోతున్నాయో చూపిస్తుంది. దేవుని రూపకల్పన అనేక గృహాలలో చాలా అరుదుగా గుర్తించబడదు.

'' దేవుడే వివాహానికి సృష్టికర్త అని మరియు వివాహం పట్ల ఆయన  చిత్తం మరియు ఉద్దేశ్యం ఎన్నటికీ మారలేదని విశ్వాసులందరూ తమ హృదయాలలో తెలుసుకోవాలి. వివాహం వలె చాలా ముఖ్యమైనది, అందమైనది మరియు సంక్లిష్టమైన దానిని దేవుడు రూపించి, "ఏయ్, దానిని మీరే సొంతంగా నిర్వహించుకోండి" అని చెప్పడం, చెడ్డ ఉపాయం అవుతుంది.

వివాహం కఠినమైనది. 1980లో వివాహం, చేసుకున్న నాకు తెలుసు, ఇది ఒక శ్రమతో కూడినది. మీరు ఆయన  సత్యాన్ని కనుగొని, బైబిలు సూత్రాలను వర్తింపజేసినప్పుడు మరియు మీరు క్రీస్తులో ఉన్నందున, అది తియ్యగా తయారవుతుందని ప్రభువును స్తుతించండి. దేవుడు కోరుకునేది అదే. ప్రతి సంవత్సరం అది ఇంకా తియ్యగా మారాలని ఆయన  కోరుకుంటాడు. గడిచే ప్రతి సంవత్సరం, నేను నా భార్యతో మరింత ప్రేమలో ఉన్నాను మరియు ఆమె కూడా నాతో ఉందని నేను మీకు చెప్పగలను.

వివాహంలో దేవుని సత్యాన్ని మరియు ఉద్దేశాలను తెలుసుకోవడానికి మనం సమయాన్ని వెచ్చించినప్పుడు మరియు ఈ సూత్రాలను మనం పాటించి, ఆచరించినప్పుడు, వివాహం సంపన్నమౌతుంది. మన వివాహాలలో దేవుడు మహిమపరచబడాలని కోరుకుంటున్నాడు. ఆయన మనతో మరియు మన కోసం ఉన్నాడని చూపించడం ద్వారా మనపై తన ప్రేమను నిరూపించుకోవాలని ఆయన  కోరుకుంటాడు.

వివాహానికి సరైన అంచనాలు

ప్రతి ఒక్కరు అంచనాలతోనే వివాహ జీవితంలోనికి ప్రవేశిస్తారు. ప్రతి ఒక్కరూ. అవి వ్రాయబడకపోవచ్చు, అయితే అవి ఉన్నాయి: మీరు దేనికి అర్హులో మరియు మీరు ఏమి ఇవ్వాలి లేదా ఏమి ఇవ్వకూడదు అనే దాని గురించి అంచనాలు.

"ప్రేమ గుడ్డిది'' అనే సామెతను మీరు బహుశా విని ఉంటారు. అవును అది నిజం. శృంగారభరిత ప్రేమ అలానే ఉంటుందనే అంచనాతో పాటు వారిని తీసుకువెళుతుంది అని డేటింగ్ (వివాహానికి ముందు ఒకినొకరు అర్థం చేసుకోడానికి కలిసి యుండడం) నుండి వివాహంలో ప్రవేశించేవరకు ప్రతి వ్యక్తి వారి యొక్క మంచితనాన్ని ప్రదర్శిస్తుంటారు. అయితే, హనీమూన్ ముగిసినప్పుడు, మరియు మీరు కలిసి , ఒక పాపి మరొక పాపితో జీవిస్తున్నప్పుడు, వాస్తవికత ఏర్పడుతుంది మరియు మీరు అనుభవించేది మీరు ఊహించినది కాదు.

**వాస్తవ అంశం**

ఎదురుచూపు ——ఏదైనా జరుగుతుందని ఎదురు చూడడం లేదా భావన, ఒక ఊహించిన ప్రమాణం

## స్వీయ పరీక్ష

మీ వివాహం నుండి లేదా మీ జీవిత భాగస్వామి నుండి మీరు ఏమి ఆశించారు? దీనిని విడిగా వ్రాసి, ఆపై కలిసి చర్చించండి.

**మూర్ఖపు అంచనాలు**

నేను దేవుని సత్యానికి దగ్గరగా లేని దృక్పధాలతో మరియు అంచనాలతో వివాహంలోనికి ప్రవేశించాను. నన్ను పొందడం ఆమె అదృష్టమని అనుకున్నాను. నేను ఒక మంచి ఎంపిక అని నిజంగా అనుకున్నాను. నేను ఎంత మూర్ఖుణ్ణి. ఆమె అసలైన మంచి ఎంపిక. వారాంతాలు నావి గాబట్టి, నా కిష్టమొచ్చినట్టు చేయగలనని నేను ఊహించాను. ఆ సమయంలో, నా అలవాట్లు పరుగు పందాలు, ఈత, చేపలు పట్టుట మరియు వేట మొదలైనవి. మరియు నేను చాలా నిమగ్నమై ఉన్నాను.

"నేను ఏది ప్రణాళిక చేయకపోతే, మనము ఏదైనా కలిసి చేద్దాము." అని ఆమెతో స్పష్టంగా చెప్పాను, అయినప్పటికీ ఆమె నన్ను వివాహం చేసుకుంది. జీవితం ఇలాగే ఉంటుందని నేను అనుకున్నాను.

ఇంకొకటి ఏమని ఆశించానంటే, ఆమె నుండి ఎటువంటి ప్రమేయం లేదా అభిప్రాయం లేకుండా నా డబ్బును నేను కోరుకున్న విధంగా ఖర్చు చేయడం. ఆమె అందంగా ఉండాలని మరియు నా శారీరక అవసరాలన్నింటినీ తీర్చాలని, పిల్లలను చూసుకోవాలని మరియు మా ఇంటిని శుభ్రంగా ఉంచాలాని కూడా నేను కోరుకున్నాను. అది అంత కష్టం కాదు కదా? అది న్యాయంగా అనిపిస్తుందా? మీ భర్తలు అలాంటివారు కాదు అని స్త్రీలైన మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. (ఆయన కి కూడా ఆశ ఉంటుంది.)

నాకు ఇంతకన్నా ఎక్కువ తెలియదు. కాబట్టి భార్యాభర్తలుగా ఏ విధంగా ఉండాలో మనం ఏ విధంగా నేర్చుకోవాలి? మన తల్లిదండ్రులు ఏమి చేశారో లేదా చేయలేదో గుర్తుంచేసుకుని, వారి మార్గాన్ని అనుసరిస్తాము మరియు మనము అక్కడ నుండి అభివృద్ధి చెందుతాము. మీరు ఒంటరి తల్లి లేక తండ్రి, లేదా సమ్మిళిత కుటుంబం నుండి వచ్చినప్పుడు లేదా తాతలు లేదా పెంపుడు తల్లిదండ్రుల ఇంటిలో పెరిగినప్పుడు ఈ రకమైన సంగతులు మరింత గందరగోళంగా ఉంటాయి. ఆపై ఒంటరి తల్లి దండ్రి లేదా తల్లిదండ్రులు ఇద్దరు , పని కారణంగా ఎక్కువగా గైర్హాజరయ్యే గృహాలు ఉన్నాయి.

మనమందరం తప్పుడు అంచనాలతో వివాహం చేసుకుంటాము, ఫలితంగా నిరాశ, నిస్పృహ మరియు అసంపూర్తి భావన ఉంటుంది. మా పెళ్లయిన మొదటి రెండేళ్ళలో, నా భార్య నన్ను మార్చడానికి ఎక్కువ సమయం కేటాయించింది. మీలో కొందరు దీని గురించి చెప్పవచ్చు. ఆమె నా బలహీనతలను ఎత్తిచూపడానికి ప్రయత్నిస్తూనే ఉంది, ఇది నాకు చాలా చికాకు కలిగించింది. నా అంచనాలు అసాధారణమైన, స్వార్థపూరితమైనవి మరియు దేవుని చిత్తానికి దూరంగా ఉన్నాయని నేను ఇప్పుడు గ్రహించాను, అయితే అప్పుడు నాకు అది తెలియదు. మా పెళ్లికి ముందు నేను నా దర్శనాన్ని ఆమెతో స్పష్టంగా చెప్పాను, అయినా ఆమె నన్ను మార్చడానికి ఎందుకు ప్రయత్నిస్తుంది? కేవలం ఒక భర్తను మెరుగుపరచడానికి స్త్రీలు సాధారణంగా చేసే పనులన్నీ నా భార్య చేస్తోంది.

**నిర్ఘాంత పోయాము** మేము మా మొదటి వివాహితుల సభలో పాల్గొన్నప్పుడు, నా భార్య మరియు నేను ఇద్దరం క్రైస్తవులుగా మారిపోయాము మరియు సంఘానికి హాజరవుతున్నాము. మేము ఇద్దరమూ వెళ్తున్నాము అని అనుకున్నాను. ఎట్టకేలకు, నా భార్య తాను ఏమి తప్పు చేస్తుందో వినబోతోంది, ఎందుకంటే తన భర్తను మార్చడానికి ప్రయత్నిస్తున్న భార్యకు బైబిలు బోధించదని నాకు తెలుసు. I నా

భార్య తను చేస్తున్న తప్పు వింటుందని, ఆమె ఏమని ఆలోచిస్తుందో ఊహిస్తుందని అనే ఆలోచనతో నేను వెళ్లాను. అవును, అదే విషయం. మేమిద్దరం ఒకరినొకరు మంచిగా మార్చే విషయాన్ని వినబోతున్నామని అనుకున్నాము.

మేము వివాహితుల సభకు వెళ్ళినప్పుడు, అక్కడ ప్రసంగీకుడు బైబిలు నుండి బోధించాడు. దేవునికి స్తోత్రం. మరియు భార్యాభర్తలుగా ఉండటం అంటే ఏమిటో దేవుడు ఎంతగా చెప్పాడో అని మేము ఇద్దరం సంపూర్ణమైన ఆశ్చర్యంతో ఆ వారాంతాన్ని పూర్తి చేసాము.'' మేము ఆలోచించిన విధానం, మేము ఒకరి యెడల ఒకరు ఏ విధంగా ప్రవర్తించాము మరియు ఏ విధంగా ప్రతి విషయాన్నీ సాధించాము అనేవి, దేవుని వాక్యం చెప్పేదానికి చాలా దూరంగా ఉన్నాయి, అందుకు మేమిద్దరమూ వారాంతంలో దేవునిచే తాకబడ్డాము. సభ ముగిసిన తరువాత ఆ ప్రసంగీకుని కలిసి, మీరు, మా దంపతుల మనస్సులను సరి చేసారు, నాకు సహాయం కావాలి." అని చెప్పాను. ఈ వ్యక్తి ఆ సంవత్సరాంతము వరకు నాకు శిక్షణ ఇచ్చాడు. మీరు వారాంతపు సభకు వెళ్లి "సరే, నాకు ఇప్పుడు అర్థమైంది" అని చెప్పకండి. అది మనం కోరుకున్న ఆలోచన మరియు మన మూర్ఖత్వం.

నా భార్య మరియు నేను చెప్పగలం, ", మేము వివాహితుల సభకు వెళ్ళాము." అయితే మేము ఎంత గ్రహించాము మరియు మా జీవితంలో ఎంత పని చేయడం ప్రారంభించాము? మేమిద్దరం ఈ పరిచర్యలో పాల్గొని, బైబిలు అధ్యయనం చేయడం ప్రారంభించినప్పుడు, దేవుడు మా వివాహంలో ఒక అద్భుతమైన మార్పు చేసాడు, అది మేము ఇతరులతో పంచుకోకుండా ఉండలేము.

**వివాహం పరిచర్య**

ఆ సమయంలో నా క్రైస్తవ ప్రయాణంలో శిష్యత్వం అనే భావన, ఒక ప్రత్యేకమైన అభ్యాస ప్రక్రియ మరియు ఆత్మీయ సత్యాలను అన్వయించడంలో అది పోషించే ముఖ్యమైన పాత్ర అని నాకు తెలియదు.

'' నేను నేర్చుకుంటున్న విషయాలను ప్రజలతో పంచుకోవడం మొదలుపెట్టాను, చివరికి నా సంఘ కాపరి నన్ను పిలిచి, '' మీరు ప్రజలకు ఏమి చెప్తున్నారు? మీరు వారిని ఆశీర్వదిస్తున్నారు మరియు మీరు నిజంగా వారికి పరిచర్య చేస్తున్నారని వారు చెప్పుకుంటున్నారు, అని చెప్పాడు . '' వావ్, దేవుడు నాలాంటి మూర్ఖుణ్ణి ఉపయోగించుకోగలడని అనుకోవడం నాకు గుర్తుంది. అప్పుడు మా పాస్టర్ నన్ను ''వివాహ పరిచర్యను ప్రారంభించడం గురించి ప్రార్థిస్తావా?'' అని అడిగాడు.

కాబట్టి నేను మరియు నా భార్య వివాహం గురించి ఒక చిన్న బైబిలు అధ్యయనాన్ని ప్రారంభించాము, అది మూడు నెలల వ్యవధిలో మూడు నుంచి ముప్పై కంటే ఎక్కువ జంటలకు చేరుకుంది. దేవుడు మా జీవితాలలో మరియు ఇతరుల జీవితాలలో అలాంటి అద్భుతాన్ని చేయడం ప్రారంభించాడు. సరే, దేవా, ఇది అద్భుతంగా ఉంది. అప్పుడు వివాహం గురించి బైబిలు లో ఉన్న విషయాలను నేను పట్టుదలతో చదవడం మొదలుపెట్టాను. ప్రజలు నిజంగా దేవుని చిత్తం చేయడానికి కట్టుబడి ఉన్నప్పుడు మరియు భార్యాభర్తలుగా ఆయన వాక్యాన్ని అనుసరించినప్పుడు, వారు స్వస్థత మరియు ఆశీర్వాదానిని అనుభవిస్తారని మేము పదే పదే చూశాము. మరియు నేను నా జీవితాంతం ఈ పరిచర్య చేయగలనని నాకు తెలుసు. అయితే మూడు సంవత్సరాల తరువాత, దేవుడు నన్ను లౌకిక భావాలు గల యూవతకు పాస్టర్‌గా మార్చాడు. ఎదో తప్పు జరిగిందని అనుకున్నాను. అయితే జ్ఞాపకం ఉంచుకోండి, దేవునికి ఎల్లప్పుడూ ఒక ప్రణాళిక ఉంటుంది.

నేను ఆవిధంగా నాలుగున్నర సంవత్సరాలు గడిపాను. దేవుని పరిపూర్ణ పాఠశాలలో, వివాహం గురించి మాత్రమే కాకుండా తల్లిదండ్రుల విధుల గురించి కూడా ప్రజలకు బోధించడానికి మరియు శిష్యులను చేయడానికి మరియు నన్ను ఈ పరిస్థితులలోకి తీసుకురావడానికి

ఆయన  నా జీవితంలో చాలా చేశాడు. యువతతో పని చేయడం వల్ల కుటుంబ వ్యవస్థపై నాకు ప్రత్యేకమైన అంతర్దృష్టి మరియు దృక్పథాలు ఏర్పడ్డాయి. వందల వేల మందిని తాకడానికి దేవుడు నన్ను సిద్ధం చేస్తున్నాడు. అది ఆయన  ప్రణాళిక, అయితే నేను దేవుని చేతి పనిని చూడడానికి మరియు నిజమైన బైబిలు జ్ఞానాన్ని పొందే ముందు ఆయన  నాకు బోధించిన వాటిని హత్తుకొని మరియు ఆ సూత్రాలను వర్తింపజేయాలి.
నన్ను నేను పైకి ప్రదర్శన లేదా దేని గురించి గొప్పగా చెప్పుకోవడం లేదు, ఎందుకంటే నేను అందించడానికి నాది ఏమి లేదు. నేను దేవుణ్ణి విశ్వసించి, ఆయన సూత్రాలను అనువర్తిస్తే, నా జీవితంలో మరియు కుటుంబంలో ఆయన చేసిన వాటిని నేను అనుభవించానని మాత్రమే నాకు తెలుసు. మరియు దేవుడు కోరుకునేది అదే. ఆయన  మన ద్వారా ప్రదర్శించుటకు ఇష్టపడతాడు.

**తప్పుడు అంచనాలు**

మీరు తప్పుడు అంచనాలతో వివాహం చేసుకుంటే, మరియు దేవుని వాక్యం ప్రకారం మీ వివాహాన్ని ఏ విధంగా కొనసాగించాలో మీకు తెలియకపోతే, మీకు సమస్యలు ఉంటాయని కాదు, అయితే అవి అనేకంగా ఉంటాయి.

మీరు కారు కోసం $30,000 ఖర్చు చేస్తే, ఆ కారు కనీసం ఇరవై సంవత్సరాల పాటు మీరు కొనుగోలు చేసిన రోజు వలె మంచిగా కనిపించాలని మరియు నడుస్తుందని మీరు ఆశిస్తారు. మీరు అంత డబ్బు ఖర్చు చేసినందున, అది మొత్తం ఇరవై సంవత్సరాలు ఒకే పెట్రోల్ ట్యాంక్‌పై నడుస్తుందని, ఆయిల్ మార్చాల్సిన అవసరం ఉండదని, బ్రేకులు మరియు టైర్లు చాలాకాలం మన్నుతాయని మరియు ఎటువంటి శుభ్రపరచడం లేదా పాలిషింగ్ లేకుండా మెరుస్తూ ఉంటుందని మీరు నమ్ముతారు.

అదే మీ నిరీక్షణ అయితే, మీరు మొదటి సారి నడిరోడ్డుపైకి వెళ్ళి పెట్రోల్ అయిపోతే ఏమవుతుంది? మీరు కారు దిగి, కలత చెంది, ఈ కారుకి ఏమైందని ఆశ్చర్యపోవచ్చు. మీరు హైవే పెట్రోల్‌మ్యాన్‌కి కారు పనిచేయట్లేదు అని చెప్తే, ఆయన  మిమ్ములను చూసి -పెద్దవాడైన మిమ్మును డ్రగ్స్ వాడినట్టు, లేదా మూర్ఖుడి వాలే చూస్తాడు మరియు మీకు పెట్రోల్ అయిపోయిందని వివరిస్తాడు.

" "పెట్రోల్ అయిపోయిందా, ఏమిటి నీ ఉద్దేశం? నేను కారులో పెట్రోల్ కొట్టించాలా?"

పెట్రోల్ బంక్ వద్దకు తోసుకుని వెళ్ళినతరువాత్త, పెట్రోల్ పోసిన తరువాత , మరల పోసేవరకు వరకు అది మీకు మరో 250 మైళ్లు మాత్రమే పరిగెడుతుందని మీరు కనుగొంటారు. మీరు చిరాకుపడతారు. మీరు చివరకు ఆ పరిస్థితిని అంగీకరించే స్థాయికి చేరుకున్నప్పుడు, మీరు అలసిపోవచ్చు. మీ టైర్లు అరిగిపోయాయని మరొక మెకానిక్ మీకు చెప్పవచ్చు. దుకాణం వద్ద, మీకు కొత్త టైర్లు మరియు బ్రేక్‌లు అవసరమని మీరు కనుగొనవచ్చు. మరో $1,200 ఖర్చు, అంతే మీరు పట్టీలు కొడతారు. ఆరు నెలల తరువాత, కారు పొగ ఎక్కువగా వదలడం ప్రారంభించవచ్చు మరియు మీరు దానిలో ఆయిల్ వేయనందుకు దుకాణానికి తిరిగి వస్తారు.

మీరు తప్పుడు అంచనాలను కలిగి ఉంటే, మీరు నిరాశ చెందుతారు మరియు మీరు మోసపోయారని లేదా దోచుకోబడ్డారని నమ్మడం ప్రారంభిస్తారు. అంటే మీరు సహజంగానే నమ్ముతారు. మరియు వాస్తవం ఏమిటంటే మీరు అస్సలు మోసపోలేదు. ఆ కారు ఏ విధంగా పని చేయాలో మరియు దానిని నిర్వహించే మీ బాధ్యతపై తప్పుడు అంచనాలను మీరు కలిగి ఉన్నారు.

ఈరోజు అనేక మంది వివాహంలో మోసపోయామని అనుకుంటారు. భార్యాభర్తలు సలహాల కోసం వచ్చి కూర్చున్నప్పుడు నేను అది గమనిస్తాను. వారు సోఫాపై ఇటు అటు కూర్చుని, " ఏమండి, "నేను ఇక్కడ ఒక పొరపాటు చేశాను!" అన్నది అంతా వారి ముఖాలలో మరియు ప్రవర్తనలో కనిపిస్తుంది, ఒకరికొకరు ఏమి ఇచ్చి పుచ్చుకోవాలో వారి నుండి తెలుసుకున్న తరువాత, వారు ఎందుకు సంతోషంగా మరియు సంతృప్తి లేకుండా ఉన్నారో నేను అర్థం చేసుకోగలను. అయినప్పటికీ , మనం కొన్ని తెలివితక్కువ తప్పులు చేస్తాము, అయితే మన వివాహాలలో మనం చేసే అనేక తప్పులు, కేవలం తప్పుడు అంచనాల వల్లనే జరుగుతాయి అన్నది నిజం.

దేవుడు మనకు , నిర్వహణాత్మక నియామావళియైన తన వాక్యాన్ని ఇచ్చాడు. మనం ఒక పరిపూర్ణమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి మరియు కొనసాగించడానికి కావలసినవన్నీ బైబిలులో ఉన్నాయి. వివాహంలో " నేను బాగానే ఉన్నాను " అని చెప్పగలిగే స్థితికి మనము ఎన్నడూ రాము. " నేను ఇకపై నా భార్య లేదా నా భర్తను ఏమీ సంరక్షించవలసిన అవసరం లేదు". ఇది పరిశుద్ధాత్మ శక్తి ద్వారానే నిరంతర పరస్పరం సంరక్షణ సాధ్యం.

## లోతుగా తవ్వండి

దేవుని చిత్తం మరియు అంచనాలను తెలుసుకోవడానికి సమయాన్ని వెచ్చించడం గురించి ఈ వచనాలు ఏమి చెపుతున్నాయో గుర్తించండి.

దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము. (2 తిమోతి 2:15)
ఒకడు తనకేర్పరచుకొనిన మార్గము ఎట్టిదైనను తన దృష్టికది న్యాయముగానే అగపడును
యెహోవాయే హృదయములను పరిశీలన చేయువాడు. (సామెతలు 21:2)
యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి హృదయమును సంతోషపరచును
యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది, అది కన్నులకు వెలుగిచ్చును. (కీర్తనలు 19:8)

మీరు దేవుని యొక్క వాక్యంలోనికి వెళ్లినప్పుడు, వివాహం కోసం ఆయన ఉద్దేశాలు మరియు భార్యాభర్తలుగా మీ సాహచర్య అవసరాల గురించి తెలుసుకుని, ఆయన సూచనలను అనుసరించడానికి కట్టుబడి ఉంటే, దేవుడు మీ కోసం ప్రణాళిక చేసిన వివాహంలో మీరు సంపూర్ణతను పొందుతారు. మీరు ఆనందం మరియు శాంతిని అనుభవించకుండా, దయనీయమైన పరిస్థితిలో ఉన్నప్పుడు, క్రీస్తు చెప్పేది గుర్తుంచేసుకోండి.

ప్రాపంచిక మనస్తత్వశాస్త్రం లేదా తత్వశాస్త్రాలు, మీ తల్లిదండ్రుల ఉదాహరణలు లేదా స్నేహితుల వద్దకు వెళ్లండి అని యేసు చెప్పలేదు, అయితే ప్రభువు మరియు ఆయన వాక్యం వద్దకు రండి, మరియు అక్కడ మీరు బైబిలు జ్ఞానం నేర్చుకుంటారు, అది మీకు దైవిక అంచనాలను ఇస్తుంది అని చెప్పాడు.

తండ్రి చిత్తాన్ని నెరవేర్చడానికి ఏకాగ్రత కలిగి ఉండడానికి యేసు ఉత్తమ ఉదాహరణ. మీరు సువార్తలను చదువుతున్నప్పుడు, మత పెద్దలు ఆయనను దారిలో పెట్టడానికి ప్రయత్నించారని మీరు గమనించవచ్చు, అయితే దేవుడు చెప్పినదానిని నెరవేర్చడమే ముఖ్యమైనది అని యేసుకు తెలుసు.

నా యిష్టమును నెరవేర్చు కొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగి వచ్చితిని. (యోహాను 6:38)

నా అంతట నేనే ఏమియు చేయలేను; నేను విను నట్లుగా తీర్పు తీర్చుచున్నాను. నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది. (యోహాను 5:30)

యేసు వారిని చూచి—నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమై యున్నది. (యోహాను 4:34)

యేసు తన తండ్రి చిత్తాన్ని నెరవేర్చడానికి, ఆయన ప్రణాళిక మరియు ఉద్దేశ్యాన్ని అమలు చేయడానికి వచ్చాడు. ఆయన ఆహారం తండ్రి చిత్తం చేయడమేనని గమనించండి. మనం జీవితాన్ని ఆ విధంగా చూడాలి, అందులో మన వివాహాల పట్ల శ్రద్ధ కూడా ఉంటుంది.

## లోతుగా తవ్వు

దేవుని చిత్తం గురించి ఈ వచనాలు ఏమి చెపుతున్నాయో మరియు మనం ఏమి చేయాలో గుర్తించండి.

మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి. (రోమా 12:2)

మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు, కంటికి కనబడుటకే కాక, క్రీస్తు దాసులమని యెరిగి, దేవుని చిత్తమును మనఃపూర్వకముగా జరిగించుచు, (ఎఫెసీయులకు 6:6)

రోమా 12:2 చెప్పినట్లు, మనమందరం "దేవుని చిత్తం" ఏమిటో నిరూపించాలి మరియు దానికి ఏకైక మార్గం ఆయన వాక్యాన్ని తెలుసుకోవడం.

# పాఠం 3

# దేవుడు, వివాహం సృష్టి కర్త

అమెరికా దేశంలో చట్టబద్ధమైన వివాహం సాంప్రదాయకంగా ఒక భర్త మరియు ఒక భార్య మధ్య ఉంటుంది. ఈ దేశాన్ని స్థాపించిన వారి క్రైస్తవ దృక్పథం దీనికి కారణం, అయితే ప్రస్తుతం, వివాహం యొక్క నిర్వచనం దాడికి గురవుతుంది. కొన్ని ఇతర సంస్కృతులలో, మనిషి యొక్క జ్ఞానం ప్రబలంగా ఉంది, ఫలితంగా బహుభార్యాత్వం ఏర్పడింది. స్త్రీలు ఆధిపత్యం చేయబడే వస్తువులుగా పరిగణించబడతారు మరియు వారికి భార్యలుగా మరియు వారి పిల్లల తల్లులుగా కూడా కొద్ది హక్కులు మాత్రమే ఉంటాయి. "నువ్వు నన్ను సంతోషపరిచేంత వరకు మనము కలిసి ఉంటాము." అన్నది నేటి లోకం పోకడ. 2010 ప్యూ రీసెర్చ్ సర్వే ప్రకారం, "పది మందిలో దాదాపు నలుగురు అమెరికన్లు వివాహం ఇప్పుడు వాడుకలో లేదని చెప్పారు."

ఏదిఏమైనా, ఈ సాంస్కృతిక నిబంధనలకు విరుద్ధంగా, వివాహాన్ని సృష్టించిన నిజమైన దేవుడు, భార్యాభర్తల సరైన ప్రవర్తనలు, వైఖరులు మరియు అంచనాల గురించి చాలా చెప్పవలసి ఉంది. వివాహం ఏ విధంగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు అనే సత్యాన్ని దేవుడు మాత్రమే కలిగి ఉన్నాడు. ఆయనే దీనికి రూపకర్త. కింది లేఖనం దేవుని దృక్పథాన్ని మరియు దేవుని మార్గాలకు మరియు మనిషికి మధ్య వ్యత్యాసాన్ని నిర్వచిస్తుంది.

నా తలంపులు మీ తలంపులవంటివి కావు, మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు, ఇదే యెహోవా వాక్కు, ఆకాశములు భూమికి పైన ఎంత యెత్తుగా ఉన్నవో మార్గములకంటె నా మార్గములు, మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి. (యెషయా 55:8–9)

### కార్యాచరణ ప్రణాళిక

దేవునికి ఒక ప్రార్థనను వ్రాయండి. మీరు మీ స్వంత మార్గాలను అనుసరిస్తున్నట్లయితే, దానిని ఆయనతో ఒప్పుకోండి మరియు ఆయన ని క్షమించమని అడగండి. ఆయన  ఇష్టాన్ని తెలుసుకోవడానికి మరియు మీ వివాహంలో ఆయన మార్గాన్ని అనుసరించడానికి కట్టుబడి ఉండండి.

దేవుడు తన వివాహ ప్రణాళిక గురించి మీ ఊహలలో మిమ్ములను వదిలిపెట్టడు. దేవుడు వివాహాన్ని సృష్టించాడని మరియు దాని కోసం ఒక ప్రణాళిక మరియు ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడని ఆదికాండము 2:18 మనకు చూపిస్తుంది.

మరియు దేవుడైన యెహోవా–నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికోసం చేయుదుననుకొనెను. (ఆదికాండము 2:18)

'' మొదట, ఎవరు సంభాషిస్తున్నారో గమనించండి: "దేవుడైన ప్రభువు చెప్పాడు." తాను ఒక భార్యను తెచుకోవాలన్నది ఆదాము యొక్క ఆలోచన కాదు; అది దేవునిది. రెండవదిగా, ''మనిషి ఒంటరిగా ఉండడం మంచిది కాదు'' అని దేవుడు చెప్పాడని గమనించండి.

దేవుని సృష్టిలో మిగతావన్నీ మంచివి (ఆదికాండము 1:4, 10, 12, 18, 21, 25), అయితే మనిషి ఒంటరిగా ఉండటం మంచిది కాదు. ఇది మనిషి యొక్క అసంపూర్ణతను నేరుగా సూచిస్తుంది. మూడవది, ''నేను వానికోసం సాటియైన సహాయాన్నీ చేయుదును. '' అని దేవుడు చెప్పాడని గమనించండి. దేవుడు తన రూపకల్పన, ఆయన ప్రణాళిక, ఆయన ఆలోచనలు మరియు ఆయన మార్గాల ప్రకారం స్త్రీని సృష్టించాడు. యోహాను మెక్ ఆర్థర్ జూనియర్ ఈ విషయాన్ని గట్టిగా నొక్కి చెప్పుటకు సహాయం చేస్తాడు:

మనిషి యొక్క స్థితి మంచిది కాదని గమనించి, ఆయన (దేవుడు) ఆరవ రోజు ముగిసేలోపు ఆయన అసంపూర్ణత గురించి వ్యాఖ్యానించాడు ఎందుకంటే ఆదాము యొక్క ప్రతిరూపమైన స్త్రీ ఇంకా సృష్టించబడలేదు. ఈ వాక్యంలో పదాలు మనిషి యొక్క ఒక తోడు, ఒక సహాయం మరియు సాటియైన (అంటే దేవునికి విలువలో సమానం) అవసరాన్ని నొక్కి చెప్పాయి. భూమిని నింపడం, అంతటా విస్తరించడం మరియు భూమిపై ఆధిపత్యం వహించే పనిని పూర్తి చేయడంలో ఆయన ని అభినందించేవారెవరు లేకుండా ఆయన అసంపూర్ణుడు.[3]

ఇక్కడ విషయం ఏమిటంటే, దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చడానికి వివాహాన్ని సృష్టించాడు, మనది కాదు. ఆదాము మరియు హవ్వలు, వారి సంబంధం ద్వారా, వివాహం కోసం ఆయన రూపకల్పనను సాధించిన మొదటి జంట. " యెహోవా తన మార్గములన్నిటిలో నీతిమంతుడు, తన క్రియలన్నిటిలో కృప చూపుచున్నాడు" (కీర్తన 145:17). మనకు మంచి జరగాలని దేవుడు వివాహాన్ని సృష్టించాడు; మనము ఆయన నుండి ఒక కృపగల బహుమతిగా వివాహాన్ని స్వీకరించాలి. దేవుడు మన ప్రయోజనాల కోసం వివాహాన్ని సృష్టించాడని అనేక మంది ప్రజలు గ్రహించలేరు. దేవుడు నీతిమంతుడు. మీరు సంపూర్ణులయ్యి ఆయనను మహిమ పరచుటకు, స్పష్టమైన సూచనలు మరియు పరిశుద్ధాత్మ శక్తి లేకుండా, వివాహమనే ముఖ్యమైన భారాన్ని మీపై పెడితే అది అన్యాయమౌతుంది.

దురదృష్టవశాత్తు, తమను తాము విశ్వాసులమని చెప్పుకునే చాలామంది కూడా క్రమంగా సత్యానికి దూరంగా ఉన్నారు. నేడు అనేక మంది క్రైస్తవులుగా చెప్పుకునే వారు వివాహం లేదా సంతాన సాఫల్యానికి సంబంధించిన సూచనలకు బైబిలు సంబంధితమైనదని నమ్మరు. సలహాలకు వచ్చినప్పుడు, ఆ నిజం చాలా వాస్తవమౌతుంది. అనేక సంవత్సరాలుగా క్రైస్తవులుగా ఉన్న చాలామందికి వివాహానికి సంబంధించిన ప్రాథమిక బైబిలు సూత్రాలు తెలియవు. బైబిలు పట్ల వారికి ఉన్నతమైన దృక్పథం లేదని లేదా వారికి అవసరమైన సమాచారం బైబిలలో ఉందని తెలియదు లేక ఎవరు చెప్పలేదని ఇది వెల్లడిస్తుంది. కారణం ఏదైనా, లేఖనాలు అవగాహనకు దారితీస్థాయిని మరియు వివాహం యొక్క పనితీరు ఏంటో బహిర్గతం చేస్తుందని వారికి తెలియదు.

## స్వీయ పరీక్ష 1

ఆయన వాక్యం పట్ల మీ నిజమైన వైఖరిని బహిర్గతం చేయమని దేవుడిని అడగండి. వివాహము గురించి వాక్యము నుండి అయన మీకు చూపించబోయే సమస్తాన్ని విశ్వసించేలా, ఆయనను నమ్మే విశ్వాసము కోసం ఒక ప్రార్ధనను వ్రాయండి. .

నిజం చెప్పాలంటే, మీ జీవిత భాగస్వామి దేవుడిచ్చిన బహుమానం మరియు మీరు ప్రేమించేదానికంటే ఆయనకు వారిపట్ల ఎక్కువ ప్రేమ ఉన్నందున, వారిని సంరక్షించుటలో మీరు తెలుసుకోవలసిన ప్రతి అవసరాన్ని ఆయన అందిస్తాడని మనము నమ్మాలి. మీ చర్యలు ఆయనను మహిమపరచాలాని మరియు ఆయన మీకు ఇచ్చిన జీవిత భాగస్వామిని ఆశీర్వదించాలాని ఆయన కోరుకుంటున్నారు,

## దేవుని వాక్యం మీద ఉత్తమైన దృక్పథం

దేవుని వాక్యమే సత్యమని మరియు దైవిక జీవనానికి మరియు విజయవంతమైన వివాహానికి అన్ని సమాధానాలను ఆయన అందిస్తున్నాడని మీరు తెలుసుకోవడం చాలా ముఖ్యం. మనకు దేవుని ''దైవ శక్తి'' ఉందని మరియు ఆయన ''జీవమునకును మరియు భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేసాడు.'' అని 1వ పాఠంలో నేర్చుకున్నాము (2 పేతురు 1:3-4). మనలను మార్చడానికి '' సజీవమైన మరియు శక్తివంతమైన '' తన వాక్యాన్ని దేవుడు ఉపయోగిస్తాడు (హెబ్రీయులు 4:12). పౌలు తిమోతికి వ్రాసినట్లుగా, తాను కాపరిగా చేయుచున్న సంఘంలో ఉన్నవారిని నడిపించడానికి మరియు మార్చడానికి వాక్యంపై పూర్తిగా ఆధారపడాలని అతన్ని ప్రోత్సహించాడు. మనకు కూడా ఇదే దృక్పథం ఉండాలి. దేవుని వాక్యం మన ప్రవర్తనకు మార్గనిర్దేశం చేయడానికి మరియు బోధించడానికి "ప్రయోజనకరమైనది" (2 తిమోతి 3:16).

**వాస్తవ అంశం**

**సిద్ధాంతం**-దేవుని యొక్క దైవిక హెచ్చరిక జీవితానికి, దైవభక్తికి మరియు కుటుంబానికి అవసరమైన దైవిక సత్యాన్ని సమగ్రంగా మరియు సంపూర్ణంగా అందిస్తుంది.

**గద్దింపు**——నమ్మకం మరియు ప్రవర్తనలో ఏది తప్పు లేదా పాపం అని దేవుని వాక్యం చెపుతుంది.

**దిద్దుబాటు**——ఏదైనా ఒక దానిని సరైన స్థితికి ఏవిధంగా పునరుద్ధరించాలో, పడిపోయిన దానిని స్థిరంగా ఉంచడం, దైవిక జీవనాన్ని చూపడం దేవుని వాక్యం ఏవిధంగాగో చెపుతుంది.

**నీతిలో ఉపదేశము** – లేఖనం దైవిక ప్రవర్తనలో సానుకూల శిక్షణను అందిస్తుంది (ఉపదేశం అంటే వాస్తవంగా శిశువుకు తర్ఫీదు ఇవ్వడాన్ని సూచిస్తుంది.), తప్పు ప్రవర్తనను మందలించడం మరియు సరిదిద్దడం మాత్రమే కాదు (అపొస్తులుల కార్యములు 20:32; 1 తిమోతి 4:6; 1 పేతురు 2:1,2).

కింది లేఖన భాగాన్ని ధ్యానించండి:

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది. (2 తిమోతి 3:16–17)

**ప్రతి మంచి కార్యానికి సంపూర్ణంగా సన్నద్ధం కావడం-ఆయన చిత్తాన్ని అర్థం చేసుకోవడం మరియు ఆయన వాక్యంలోని** బైబిలు సూత్రాలను అనుసరించడం ద్వారా విధేయతతో అనుసరించే శక్తిని పొందాలన్నదే మన విషయంలో దేవుని ఉద్దేశం.

## స్వీయ పరీక్ష 2

**ఈ వాక్యం నేర్చుకోవడానికి ఏ విధంగా వర్తిస్తుందో మరియు మీరు దానిని వర్తింపజేస్తే అది మీ వివాహాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో గుర్తించండి.**

**ఈ వచనం దేవుని వాక్యం పట్ల సరైన వైఖరిని ఏ విధంగా వివరిస్తుంది? ఇది నిజం అని మీరు నమ్ముతారా? మీరు దానిని స్వాగతిస్తారా?**

**ఆ హేతువుచేతను, మీరు దేవునిగూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్య మని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది. (1 థెస్సలొనీకయులకు 2:13)**

## స్వీయ పరీక్ష 3

**దేవుని వాక్యాన్ని స్వీకరించడానికి సరైన మరియు తప్పు మార్గాలను మరియు ప్రతిదాని లక్షణాలను గుర్తించండి.**

**మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడి. ఎవ డైనను వాక్యమును వినువాడైయుండి దానిప్రకారము ప్రవర్తింపనివాడైతే, వాడు అద్దములో తన సహజముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవునుగదా అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును.**

**(యాకోబు 1:22–25)**

**దేవుని వాక్యం పట్ల మన వైఖరి ఏ విధంగా ఉండాలి?**

**మనం దేవుని వాక్యానికి లోబడినప్పుడు ఎలాంటి సానుకూల పరిణామాలు ఉంటాయి?**

**ఈ వచనాలు మీ గురించి మరియు దేవుని వాక్యం గురించి ఏమి చెపుతున్నాయో గుర్తించండి.**

**ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు. (యెహోషువ 1:8)**

యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది అది ప్రాణమును తెప్పరిల్లజేయును
యెహోవా శాసనము నమ్మదగినది అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును.
యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి హృదయమును సంతోషపరచును యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది, అది కన్నులకు వెలుగిచ్చును.
యెహోవాయందైన భయము పవిత్రమైనది, అది నిత్యము నిలుచును యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి.
అవి బంగారుకంటెను విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినవి తేనెకంటెను జుంటితేనెధారలకంటెను మధురమైనవి.
వాటివలన నీ సేవకుడు హెచ్చరిక నొందును వాటిని గైకొనుటవలన గొప్ప లాభము కలుగును. (కీర్తనలు 19:8—11)

ప్రభువు దయాళుడని మీరు రుచిచూచియున్నయెడల సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్త దూషణమాటలను మాని, క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి. (1 పేతురు 2:2—3)

# స్వీయ పరీక్ష 1

దేవుని వాక్యం ప్రకారం మీ జీవిత భాగస్వామికి ఏ విధంగా పరిచర్య చేయాలో మీకు తెలుసని మీ వివాహ ప్రయాణంలో ఈ సమయంలో మీకు నమ్మకం ఉందా? _ అవును / కాదు

దేవునికి మీ బలాలు మరియు బలహీనతలు తెలుసు మరియు మీరు మీ వివాహంలో ఆయన చిత్తాన్ని నెరవేర్చాలని వెతికి మరియు కోరుకుంటే, మీకు జ్ఞానాన్ని మరియు బలాన్ని ఇస్తానని వాగ్దానం చేశాడు. ఈ వాగ్దానానికి మీరు ఎంత కృతజ్ఞతతో ఉన్నారో దేవునికి తెలియజేస్తూ కొన్ని ఆలోచనలను వ్రాయండి.

## లోతుగా తవ్వండి

పౌలు దేవుణ్ణి సంతోషపెట్టడమే తన లక్ష్యంగా చేసుకున్నాడు. ఆయన  దాని గురించి చాలా ఉద్దేశపూర్వకంగా చెప్పాడు.
కావున దేహమందున్నను దేహమును విడిచినను, ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల అపేక్షించుచున్నాము. (2 కొరింథీ. 5:9)
ఈ వర్క్‌బుక్‌ని పూర్తి చేయడం ద్వారా మీరు దేవుడిని సంతోషపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెపుతూ ప్రార్థన వ్రాయండి.

# పాఠం 4

# వివాహం కోసం దేవుని ఉద్దేశం

వివాహం కోసం దేవుని రూపకల్పనలో, అయన చిత్తాన్ని నెరవేర్చుటకు మనం హత్తుకోవలసిన అవసరమైన ఉద్దేశాలను లేదా లక్షణాలను అయన మనకు ఇచ్చాడు. ఈ వర్క్‌బుక్‌లోని మిగిలిన వాటిని అన్వయింప చెయ్యడానికి, ఈ దిగువ బైబిలు సూత్రాలు ఈ కోర్సును తాయారు చేస్తాయి. ఇవి తరచుగా సూచించబడతాయి మరియు విజయవంతమైన వివాహానికి అవసరం.

## వివాహ పరిచర్య

పరిచారకుడు అనే పదం విన్నప్పుడు, మనం సాధారణంగా సంఘంలో పనిచేసే పాస్టర్ లేదా వ్యక్తి గురించి ఆలోచిస్తాము. అయితే, ఈ పదానికి మరొక అర్థం ఉంది.

ఇది మన క్రైస్తవ వివాహాలకు ఏ విధంగా వర్తిస్తుంది? మనము తండ్రియైన దేవునితో ఒక్కటైన యేసుక్రీస్తు సంరక్షణ మరియు అధికారంలో ఉన్నాము మరియు ఆయన నుండి మన సూచనలను అందుకుంటాము. దేవుడు మనకు మన జీవిత భాగస్వాములను ఇచ్చాడు మరియు వారి యెడల ఆయన ఉద్దేశాలను మనం అమలు చేయాలని ఆయన కోరుకుంటున్నాడు. మనము దేవుని క్రింద మన జీవిత భాగస్వాములకు పరిచారకులము. ఈ ఆలోచన మీ వైఖరిని మరియు వివాహ విధానాన్ని పూర్తిగా మారుస్తుంది.

**వాస్తవ అంశం**

**పరిచారకుడు** (నామవాచకం)——డియాకోనోస్ (గ్రీకు). సేవకుడు లేదా ఎదురు చూచువాడు, పర్యవేక్షించువాడు, పాలించే వాడు మరియు నెరవేర్చేవాడు.

పరిచర్య చెయ్యడం (క్రియ)-సర్దుబాటు చేయడం, క్రమ పరచడం మరియు క్రమంలో ఏర్పాటు చేయడం; సేవ చేయడం, మరొకరికి సేవ చేయడం; సేవకునిగా ప్రభువు కొరకు శ్రమించుట.

పరిచారకునిగా మీ పాత్రను నీరు చూశారా**?**

అవును / కాదు

ఒక మంత్రి అంటే మరొకరి ఆజ్ఞ ప్రకారం పని చేసేవాడు లేదా తన ఉద్దేశాలను అమలు చేయడానికి మరొకరికి లోబడేవాడు. క్రైస్తవులుగా మనం యేసుకు లోబడి ఉంటాము. మరియు ఆయన పిల్లలుగా మనం ఆయన చిత్తం చేయడానికి ఇక్కడ ఉన్నాము.

" వివాహంలో, పూర్తిగా ప్రభువైన యేసుక్రీస్తుపై ఆధారపడి ఉండడం అవసరం. మనము మన స్వంత ఇష్టాన్ని మరియు కోరికలను ప్రోత్సహించకూడదు, అయితే మన వివాహ సంబంధాలలో ప్రభువు యొక్క చిత్తాన్ని మరియు కోరికను అనుసరించడానికి మనము

బాధ్యత వహిస్తాము. మత్తయి 20:28 (KJV) "మనుష్యకుమారుడు పరిచర్య చేయించుకొనుటకు రాలేదు గాని పరిచర్య చేయుటకు వచ్చెను." అని చెపుతుంది. అదే వచనం , "మనుష్యకుమారుడు సేవ చేయించుకొనుటకు రాలేదు, సేవ చేయుటకు వచ్చినట్లు" (NKJV) అని కూడా చదువుతుంది. స్పష్టంగా, పరిచర్య చేయడం మరియు సేవ చేయడం రెండూ ఒకటే, మరియు యేసు మనకు ఆదర్శం. మీ జీవిత భాగస్వామికి సేవచేయడం, లౌకికంగా గారభమని తప్పు పట్టకండి. అయితే దేవుని సూచనల ప్రకారం వారిని ప్రేమించడం మరియు సంరక్షించడం ద్వారా సేవ చేయండి. మన వివాహాలను, దేవునికి సేవ చేయడం మరియు ఆయన ప్రయోజనాల కోసం మన జీవిత భాగస్వాములకు పరిచర్య చేయడం వంటివి చూడటం ప్రారంభించినప్పుడు, మనం సరైన దిశలో వెళ్లడం ప్రారంభిస్తాము.

**వాస్తవ అంశం**

ఉద్దేశం – ఉద్దేశ పూరితమైనది, లేదా కోరదగినది, ఫలితా, లేదా లక్ష్యం.

స్త్రీ పురుషులను మరియు వివాహాన్ని దేవుడు సృష్టించాడు కాబట్టి, ఆ పవిత్ర కలయికలో మనం ఆయన ఉద్దేశాలను అమలు చేయాలి. దేవుడు తన చిత్తాన్ని ఒకరికొకరు పరిచర్య చేసుకోవడానికి భార్యాభర్తలను చేసాడు. ఆ పాత్రలో మిమ్ములను మీరు చూసుకోవడం, దేవుని క్రింద పరిచారకునిగా, మీరు సేవ చేయాలనే ఆయన ప్రణాళిక ప్రకారం, చాలా ముఖ్యమైనది. If you have
మీరు ఒక పరిచారకునిగా దేవుని దృక్పథాన్ని కలిగి ఉంటే, అప్పుడు మీరు మీ స్వంత చిత్తాని ప్రకారం వాదించరు మరియు నొక్కిచెప్పరు, మీకు కావలసినదానిని పొందడానికి పోరాడరు. మీరిద్దరూ దేవుని చిత్తాన్ని నెరవేర్చాలనే కోరికను కలిగి ఉన్నప్పుడు, ఒకరికొకరు ఆయన సేవకులుగా, మీరు ఒకరికొకరు ఆశీర్వాదంగా మరియు ప్రోత్సాహకరంగా ఉంటారు.

మిమ్ములను మీరు ఆయన  పరిచారకునిగా మరియు మీ జీవిత భాగస్వామి మీ మొదటి పరిచర్యగా చూసేందుకు మీకు సహాయం చేయమని దేవుడిని కోరుతూ ఒక ప్రార్థన రాయండి.

**లోతుగా తవ్వండి**

పౌలు మరియు ఆయన  సహచరులు ప్రజలకు ఏ విధంగా పరిచర్య చేశారో వివరించండి. వారు ఎలాంటి వైఖరిని ప్రదర్శించారు?

అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీమధ్యను సాధువులమై యుంటిమి. మీరు మాకు బహు ప్రియులైయుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రము గాక మా ప్రాణములను కూడ మీకిచ్చుటకు సిద్ధపడియుంటిమి. (1 థెస్సలొనీకయులకు 2:7—8)

## సరైన నమూనా

దేవుని పరిచారకులుగా మనం ఆయన ఉద్దేశాలను, మనం ఏమి సాధించాలాని ఆయన కోరుకుంటున్నాడు, ఏ విధంగా ముందుకు సాగాలి మరియు ఆయన మనకు ఇచ్చిన వారికి ఏ విధంగా పరిచర్య చేయాలి అన్నవి తెలుసుకోవాలి. ఆయన ఉద్దేశాలను అర్థం చేసుకోవడం, దేవుని జ్ఞానం మరియు శక్తి కోసం మన అనుదిన అవసరాన్ని గుర్తించడంలో కూడా మనకు సహాయపడుతుంది.

క్రైస్తవ జంటలు సలహాలకు వచ్చినప్పుడు, వారు తమ జీవిత భాగస్వాములకు పరిచారకులుగా ఉండుట ఏ విధంగా భావిస్తారని అడిగినప్పుడు, వారు చాలా భిన్నమైన సమాధానాలు ఇస్తారు. ఈ రంగంలో భార్యాభర్తల మధ్య ఐక్యత లేకపోవడానికి ఇది నిదర్శనం. కొంత వరకు, ఇది ప్రధాన సమస్య: ఒకే ఉద్దేశాన్ని కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులు వేర్వేరు దిశలలో వెళుతున్నప్పుడు, గందరగోళం మరియు అనేక ఇతర ప్రతికూల అవకాశాలు ఏర్పడవచ్చు. ఇది దేవుని ప్రణాళిక కాదని బైబిలు మనకు చూపిస్తుంది.
ఆలాగే పరిశుద్ధుల సంఘములన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు.
(1 కొరింథీయులకు 14:33)

విచారకరంగా, క్రీస్తు శరీరం (సంఘాలు) వివాహంలో వ్యక్తులకు శిక్షణ ఇవ్వడానికి లేదా క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వలేదు. చాలా సంఘాలు వివాహ శిష్యరికాన్ని ప్రోత్సహించలేదు లేదా వివాహం కోసం దేవుని సూచనలపై తరగతులను నిర్వహించలేదు.
అయినప్పటికీ, సంఘాలు, వివాహ సలహాలు కోరే వారితో నిండిపోయాయి. మా యుక్తవయస్సులో, డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి మేము యాభై గంటలు లేదా అంతకంటే ఎక్కువ శిక్షణ పొందుతాము, అయితే పెళ్లి చేసుకోవడానికి ఎన్ని గంటల శిక్షణ అవసరం? ఏదీ లేదు. ఆ శిక్షణ లేకపోవడం వల్ల అనేక మంది జంటలు, క్రైస్తవ జంటలు కూడా ఒకరిపై ఒకరు చాలా ప్రతికూల ప్రభావం చూపుతారు.

భార్యాభర్తలు విభేదించినప్పుడు మరియు వారి దేవుడిచ్చిన ఉద్దేశాలలో స్పష్టత లేనప్పుడు, సమస్యలు తలెత్తుతాయి, దాని తరువాత ఉద్రిక్తత, కలహాలు మరియు విభజనలు జరుగుతాయి. వారి వివాహం మరియు కుటుంబంపై ఈ ఒత్తిడి నేడు క్రీస్తు శరీరంలో నివసించే వినాశకరమైన సమస్య.

మత్తయి సువార్తలో, యేసు ఒక స్పష్టమైన సత్యాన్ని వెల్లడించాడు:
ఆయన వారి తలంపుల నెరిగి వారితో ఇట్లనెనుతనకు తానే విరోధముగా వేరుపడిన ప్రతి రాజ్యము పాడై పోవును. తనకుతానే విరోధముగా వేరుపడిన యే పట్టణమైనను ఏ యిల్లయినను నిలువదు. (మత్తయి 12:25)

## స్వీయ పరీక్ష 1

భార్యాభర్తలుగా, మీ వివాహాన్ని తిరిగి ప్రారంభించే కృపను ఇవ్వమని దేవుడిని అడగండి. గత తప్పిదాలకు మరియు సామరస్యంగా ఉండనందుకు ఒకరినొకరు క్షమించుటకు ఆయనను దయను అడగండి మరియు ఒక బృందంగా కలిసి పనిచేయడానికి ఆయన సూచనలను స్వీకరించడానికి మీ హృదయాలను తెరవమని అడగండి. ఒక ప్రార్ధనను వ్రాయండి.

దేవుడు మన పట్ల కోరుకునే వైఖరుల గురించి ధ్యానించండి.

కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి. క్రీస్తు అను గ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలు చుండ నియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి; మరియు కృతజ్ఞులై యుండుడి. సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధిచెప్పుచు కృపా సహి తముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానముచేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి. (కొలొస్సయులకు 3:12–16)

కాగా, దేవుని చేత ఏర్పరచబడినవారును ప్రియులైనవారందరికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వీకమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి, ఎవడైనను తనకు హానిచెసేనని యొకడనుకొనినయెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించిన లాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైనా పరిపూర్ణతకు అను బంధమైన ప్రేమను ధరించుకొనుడి; క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలు చుండనియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి, మరియు కృతజ్ఞులై యుండుడి. సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి. (కొలొస్సయులు 3:12–16)

మనం చేసే ప్రతిదానికీ పునాది, దేవుడు మన కోసం కలిగి ఉన్న ఉద్దేశాలు మరియు ప్రణాళికలను అర్థం చేసుకోవడం. మనం దేవుని అధికారాన్ని స్వీకరించిన తరువాత, ఆచరణాత్మక మార్గాలలో అనుసరించడం చాలా అవసరం. దేవుడే వాస్తుశిల్పి, అయితే ఆయన బ్లూప్రింట్ ప్రకారం గృహాన్ని నిర్మించడం మన పని. దేవుడు మన ద్వారా మరియు మనలో ఏమి చేయాలని ప్రయత్నిస్తున్నాడో అర్థం చేసుకున్నప్పుడు, మనం ఆయన రూపకల్పనను అనుసరించినప్పుడు, మనం క్రీస్తుతో సరైన సంబంధాన్ని కలిగి ఉండటం ఎందుకు చాలా ముఖ్యమైనదో మనకు తెలుస్తుంది.

## లోతుగా తవ్వండి

ఒక జీవిత భాగస్వామిగా మరియు పరిచారకునిగా ఉండుటకు ఈ వచనం ఏ విధంగా సంబంధం కలిగిఉందో గుర్తించండి.
మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. (ఎఫెసీయులకు **2:10**)
భార్యాభర్తలుగా మరియు పరిచారకులుగా మనకు దేవుని ఉద్దేశ్యాన్ని నాలుగు విభాగాలుగా విభజించవచ్చు:

ఆయన మన సంబంధాల ద్వారా కీర్తించబడాలని కోరుకుంటాడు.
మనం క్రీస్తు స్వరూప్యములోనికి మారాలని ఆయన కోరుకుంటున్నాడు.
మనం పరస్పర సహచర్య అవసరాలను తీర్చాలని ఆయన కోరుకుంటున్నాడు.
ఆయన వాక్యం ప్రకారం మన పిల్లలను పెంచాలాని ఆయన కోరుకుంటున్నాడు.

**వాస్తవ అంశం**

**మహిమపరచడం-ప్రతిబింబించడం,** గౌరవించడం, స్తుతించడం, గౌరవనీయమైన స్థానంలో ఉంచడం ద్వారా హెచ్చించడం లేదా గౌరవం ఇవ్వడం

## మొదటి ఉద్దేశం: దేవుని మహిమపరచడం

" విశ్వాసులుగా మన ప్రాథమిక ఉద్దేశ్యం దేవుణ్ణి మహిమపరచడమే. మొదటి కొరింథీయులు **6:20** "మీరు విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతోను, మీ ఆత్మతోను దేవుని మహిమపరచుడి, అవి దేవునివి." అని చెపుతుంది. మహిమపరచుట అనే పదం "ప్రతిబింబించడం" అని అనువదిస్తుంది. దేవుని యొక్క పరిచారకులుగా మరియు విశ్వాసులుగా మన జీవిత భాగస్వాములకు ఆయన ప్రతిబింబంగా వ్యవహరించాలి.

"పరలోకంలోనున్న తండ్రిని మహిమపరచుటకు మీరు నన్ను ప్రతిబింబించాలి" అని యేసు చెప్పాడు. మీ వివాహంలో, మీ గుణం లేదా ప్రవర్తనలో దేవుని ప్రతిబింబాన్ని మీ భాస్వామి ఎంత తరచుగా చూస్తారు? మీరు ప్రతిరోజూ దాని గురించి శ్రద్ధ కలిగిఉన్నారా? "దేవా, నేను ప్రవర్తించే మరియు స్పందించే విధానంలో, నా జీవిత భాగస్వామి నిన్ను చూడాలని నేను కోరుకుంటున్నాను, ఎందుకంటే నా ద్వారా నీవు మహిమపచ్చబడాలని కోరుకుంటున్నావు.", అని ప్రతి ఉదయం మీరు ప్రార్థిస్తే, ఈ ఒక్క బైబిలు సూత్రం మీ సంబంధాన్ని ఏ విధంగా మార్చగలదో ఊహించండి.

**దేవుడు మనల్ని లోపలి నుండి మారుస్తున్నాడని జ్ఞాపకం ఉంచుకోండి , అది మన వైఖరులు మరియు ప్రవర్తనల ద్వారా స్పష్టమవుతుంది. మన చుట్టూ ఉన్నవారికి క్రీస్తు స్వభావాన్ని మనం ప్రదర్శించినప్పుడు మన పరివర్తన వాస్తవమవుతుంది.**

**మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి. మత్తయి 5:16**

### స్వీయ పరీక్ష 2

**మీ భాగస్వామికి మీరు ప్రదర్శిస్తున్న దేవుణ్ణి ప్రతిబింబించని మాటలు, వైఖరులు మరియు ప్రవర్తనలను గుర్తించండి.**

________________________________________

________________________________________

________________________________________

**భర్తలారా, ఎఫెసీయులకు 5:25 ఇలా చెపుతోంది, ‘‘పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను.’’ ఒక వ్యక్తి తన భార్య పట్ల అతని ఆలోచనలు, మాటలు మరియు పనులు సంఘం పట్ల యేసు చర్యల వలె కనిపిస్తాయని చెపుతుంది.**
**ఇది ఆయన మనపై ఉంచిన అతి పెద్ద బాధ్యత. మనం దీనిని మన స్వంత శక్తితో చేయలేము-పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మాత్రమే చేయగలము.**

________________________________________

________________________________________

________________________________________

**ఎఫెసీయులు 5:22 ‘‘స్త్రీలారా, ప్రభువునకు వలే మీ సొంత పురుషులకు లోబడియుండుడి. ’’ అని చేప్తుంది, ప్రభువుతో ఏ విధంగా ప్రవర్తిస్తారో అదే విధంగా భర్తతో ప్రవర్తించాలాని, భార్యతో చెపుతుంది.**

________________________________________

________________________________________

________________________________________

### కార్యాచరణ ప్రణాళిక

**గత వారంలో మీరు దేవుడిని తప్పుగా చిత్రీకరించిన ఏవైనా సంఘటనలను జాబితా చేయండి. మిమ్ములను క్షమించమని దేవుడిని అడగండి, ఆపై మీ జీవిత భాగస్వామి వద్దకు వెళ్లి అదే చేయండి. సాకులు చెప్పకండి.**

## రెండవ ఉద్దేశం : మన పరివర్తన

యేసుక్రీస్తు మిమ్ములను తన వద్దకు రమ్మని పిలిచి, "వెళ్లి శుభ్రం చేసుకో, నీ చెడు కార్యాలన్నీ మానివేసి అప్పుడు తిరిగి నా వద్దకు రా, అప్పుడు నేను నిన్ను అంగీకరిస్తానో లేదో చూస్తాను." అని చెప్పకపోవడం మంచిది కాదా?." దేవుడు మనలను తన వద్దకు రమ్మని పిలిచినప్పుడు, ఆయన మనల్ని మనం ఉన్నట్టుగానే తీసుకున్నాడు. దేవునికి స్తోత్రం.

దేవుడు నన్ను పట్టుకున్నప్పుడు, నేను మరొక దిశలో గంటకు వంద మైళ్లు పరిగెడుతున్నాను. "నేను నిన్ను ప్రేమిస్తున్నాను మరియు నాకు నువ్వు కావాలి" అనే పదాలతో ప్రభువు నా మనస్సును మరియు హృదయాన్ని తాకినప్పుడు, తిరిగి జన్మించిన ఆశ్చర్యం నేను అనుభవించాను. ఆయన నన్ను ఏ విధంగా కోరుకుంటాడు అని నేను ఆశ్చర్యపోయాను. నా పాపపు స్థితిలో, ఆయనను స్వీకరించడానికి మరియు నా ప్రభువుగా మరియు రక్షకునిగా ఉండమని ఆయన్ను కోరడానికి, ఆయన ప్రేమ నన్ను బలవంతం చేసింది. ఏదిఏమైనా, స్వార్థం మరియు పాపంతో కూడిన జీవితంలో నేను ఉండకూడదని అనుకున్నాడు. దేవుడు నా హృదయాన్ని ఆకర్షించాడు మరియు నా జీవితం పట్ల తన దృక్పథాన్ని నాకు చూపించాడు.

నీవు నాకు తెలియదు; అయితే నీవు చెడ్డవాడవాని నాకు తెలుసు. నీవు పాపివని నేను హామీ ఇస్తున్నాను (రోమా 3:23). మనం ఇంకా పాపం చేస్తూ క్రీస్తు దగ్గరకు వస్తాము (రోమా 5:8), "బలహీనులం" (వచనం 6), మరియు దేవునికి "శత్రువులం" (వచనం 10). అయితే మీరు మరియు నేను క్రీస్తును అంగీకరించిన క్షణం నుండి, పరివర్తన యొక్క ప్రయాణం లేదా బైబిలు ప్రకారం పరిశుద్ధత (1 కొరింథీ 1:30) ప్రారంభమవుతుందని దేవుడు చెప్పాడు. మీరు మరియు నేను వెనక్కి తిరిగి చూసుకుని, నిన్నటి కంటే ఈ రోజు మనం యేసులా కనిపిస్తున్నామని చెప్పగలగాలి. అయితే, అనేక మంది క్రైస్తవులకు వివాహంలో దేవుని యొక్క ప్రక్రియ మరియు పరిశుద్ధత ఏ విధంగా పనిచేస్తుందో తెలియదు. క్రీస్తు యొక్క ప్రతిరూపంగా రూపాంతరం చెందడం అనేది ప్రతి విశ్వాసికి దేవుని ప్రణాళిక మరియు ఉద్దేశ్యం.

అపొస్తలుడైన యోహాను మనకు ఒక ఉపదేశాన్ని ఇచ్చాడు, అది దేవుని వాక్యాన్ని పాటించడాన్ని పరిపూర్ణంగా లేదా పరిణతి చెందడంతో ముడిపడిఉంది.

ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచు కొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము. (1 యోహాను 2:5)

"ఆయన వాక్యాన్ని గైకొనడం" అంటే వాక్యాన్ని తెలుసుకోవడం, మరియు దానిని చెయ్యడం, అప్పుడు మనలో "దేవుని ప్రేమ పరిపూర్ణం అవుతుంది.".

నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచి యుందురు. (యోహాను 15:10)

"దేవుని వాక్యాన్ని నిబెట్టడం" అనే పదానికి అర్థం ఆయన వాక్యాన్ని తెలుసుకోవడం మరియు దానిని ఆచరించడం, ఆపై మనలో "దేవుని ప్రేమ పరిపూర్ణమౌతుంది".

మనము ఆయన వాక్యమును తెలిసికొని దానికి విధేయత చూపాలనుకున్నప్పుడు, మనము లోపలి నుండి పరివర్తనను ప్రారంభిస్తాము మరియు ఫలితం మన ప్రవర్తనలో చూపబడుతుంది. గృహ జీవితంలోని సవాళ్లతో సహా అనుదిన పరిస్థితులలో, మనం ఒకరి యెడల ఒకరు చూపే పాపపు వైఖరులు మరియు ప్రవర్తనలు వంటి మనలోని ఆయన అసహ్యించుకునే విషయాలను బహిర్గతం చేయుటకు సాధనాలుగా మన భాగస్వాములను వాడుకుంటాడు.

**వాస్తవ అంశం**

పరిపూర్ణంగా చెయ్యడం - టెలియో (గ్రీకు). పూర్తి చేయడానికి, ఒకటి ఒక ప్రక్రియలో ఉందని ఇది సూచిస్తుంది. "ముఖ్యంగా పూర్తి ముగింపులోకి తీసుకు రావడం, పూర్తి చేయడం, ఉద్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం, పని లేదా విధిని పూర్తి చేయడం అనే అర్థంతో చెప్పబడుతుంది."

మిమ్ములను క్రీస్తు స్వరూపంలోనికి మార్చడానికి మీ జీవిత భాగస్వామిని దేవుడు ఉపయోగిస్థాడని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మనం ఏదైనా భక్తిహీనమైన విషయం చెప్పినప్పుడు లేదా చేసినప్పుడు, "నన్ను ఈ విధంగా ప్రవర్తించేలా చేసావు" అని అంటాము. అయితే మనం దానిని దేవుని వాక్యంలో కనుగొనలేము. "హృదయము యొక్క సమృద్ధి నుండి నోరు మాట్లాడును " అని దేవుడు చెప్పాడు (మత్తయి 12:34). ఆ భక్తిహీనత లోపల ఉంది మరియు దానిని బయటకు తీసుకురావడానికి మరియు మార్పు చెందవలసిన వాటిని చూపించడానికి దేవుడు మీ జీవిత భాగస్వామిని ఉపయోగిస్తున్నాడు. మనము అమాయకులమని చెప్పుకున్నా లేదా వారిని నిందించినా సరే, మనము బాధ్యత వహించడంలో విఫలమవుతాము. మనలను ప్రక్షాళన చేయడానికి మరియు మనలను క్రీస్తు పోలికగా మార్చడానికి దేవుడు మన కుటుంబాల నడవడికను ఉపయోగిస్తున్నాడని, పరిచారకులుగా మనం అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

మన మందరమును ముసుకులేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలిక గానే మార్చబడుచున్నాము. (2 కొరింథీయులకు 3:18)

**వాస్తవ అంశం**

రూపాంతరం చెందింది-మెటామోర్ఫో (గ్రీకు). సీతాకోక చిలుకను గొంగళి పురుగు వలె పూర్తిగా భిన్నమైనదిగా మార్చడం. దీని నుండి మనం మన ఆంగ్ల పదం మెటామార్ఫోసిస్ అనే పదాన్ని పొందాము.

అదే విధంగా ఒక క్రైస్తవుడు క్రమంగా క్రీస్తు పోలికగా రూపాంతరం చెందుతాడు మరియు అన్ని విషయాలలో దేవుని చిత్తాన్ని కోరుకుంటాడు.

## స్వీయ పరీక్ష 3

**దేవుడు మిమ్మలను మార్చే పనిలో ఉన్నాడని ఈ వచనం హామీ ఇస్తుంది. మీరు ఆయనను విశ్వసించగలరా మరియు మీ అభివృద్ధికి ఇంకా అవసరమయ్యే సంగతులు వెల్లడించమని అడగగలరా? _ అవును / కాదు**

**మీరు క్రీస్తును పోలి ఉండకపోవడం యొక్క లోపాన్ని బయలుపరచే, ఆయన పరిపూర్ణ మార్గాన్ని అంగీకరించడానికి ప్రార్థనాపూర్వక సమర్పణను వ్రాయండి.**

______________________________________________

______________________________________________

______________________________________________

## లోతుగా తవ్వండి

**దేవుడు మీలో ఏమి చేస్తానని వాగ్దానం చేస్తున్నాడో గుర్తించండి**
**మొదటి దినమునుండి ఇదివరకు సువార్త విషయములో మీరు నాతో పాలివారై యుండుట చూచి, మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినమువరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను.(ఫిలిప్పీయులకు1:6)**

______________________________________________

______________________________________________

______________________________________________

**ఈ మంచి పని క్రీస్తుపోలికగా మారే ప్రక్రియ, ఈ సందర్భంలో ఆయనకు శిష్యుడిగా మరియు అయన కోరుకునే భాగస్వామిగా ఉండాలని అయన కోరుకుంటున్నాడు.**

**మీరు ఇంకా ఈ విషయాలలో ఎదగడానికి అవకాశం ఉందా? అవును / కాదు**

**భార్యాభర్తల మధ్య ఉన్న విభేదాలను దేవుడు తన చిత్తానికి విధేయతగా శిక్షణ ఇవ్వడానికి సాధనంగా ఉపయోగిస్తాడని మనం మన హృదయాలలో నిశ్చయించుకోవాలి. అనేక మంది క్రైస్తవులు తమ అజ్ఞానం కారణంగా ఈ సత్యాన్ని తిరస్కరించారు, ఇది పవిత్రీకరణ ప్రక్రియలో భాగమని గ్రహించలేదు. వివాహం అనేది దేవుని శిక్షణా శిబిరంలో ఒక భాగం.**

> **వాస్తవ అంశం**
> **పరిపూర్ణంగా చెయ్యడం - టెలియో (గ్రీకు). పూర్తి చేయడానికి,** ఒకటి ఒక ప్రక్రియలో ఉందని ఇది సూచిస్తుంది. "ముఖ్యంగా పూర్తి ముగింపులోకి తీసుకు రావడం, పూర్తి చేయడం, ఉద్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం, పని లేదా విధిని పూర్తి చేయడం అనే అర్థంతో చెప్పబడుతుంది."

మనం ఎదుర్కొనే అనేక శోధనలు ఆయన రూపకల్పన ద్వారానే జరుగుతాయి. దేవుడు మీ పాపాన్ని (క్రీస్తును పోలకపోవడం), తేటతెల్లము చేయుటకు పరిస్థితులను అనుమతిస్తాడు. మీలో ఉన్న విషయాలను మీకు తెలుపుటకు పరిస్థితులను ప్రణాళిక చేసాడని అర్థం చేసుకోవాలి, అంతే అయితే భాగస్వామిని నిందించుటకు కాదు. " మీరు నన్ను అంగీకరించినప్పుడు ఈ పాపం నాలోనే ఉంది మరియు మీరు నా పాపాన్ని బయలుపరచుటకు ఈ పరిస్థితిని ఉపయోగిస్తున్నారు కాబట్టి నేను పశ్చాత్తాపం చెందుతాను మరియు దానిని చేయడం మానేస్తాను.

మనలో ఏముందో తెలుసుకొనుటకు దేవుడు ఈ పరిస్థితులను అనుమతించలేదు. ఆయనకు ముందుగానే అన్నీ తెలుసు మరియు చూసాడు, అయినప్పటికీ మనల్ని ప్రేమిస్తున్నాడు. అయన అలా చేస్తున్నాడు కాబట్టి మనల్ని మనం పరిశీలించుకుని, మార్పు చెందుటకు అయన సహాయాన్ని కోరుకుంటాము.
వెండికి మూస తగినది, బంగారునకు కొలిమి తగినది హృదయ పరిశోధకుడు యెహోవాయే. (సామెతలు 17:3)

## స్వీయ పరీక్ష 4

ఈ శోధనలు వచ్చినప్పుడు, మీ జీవిత భాగస్వామి లేదా పిల్లల ద్వారా మీకు ఏవిధమైన కొన్ని భక్తిహీనమైన వైఖరులు మరియు చర్యలను బహిర్గతం చేస్తాయి?
ఈ వచనాల ద్వారా దేవుడు మీలో ఏమి చేస్తున్నాడో పరిశీలించండి. నేను నిన్ను పుటమువేసితిని వెండిని వేసినట్లు కాదు ఇబ్బంది కొలిమిలో నిన్ను పరీక్షించితిని. యెషయా 48:10

**మూడవ మరియు నాల్గవ ఉద్దేశాలు తదుపరి పాఠంలో వివరించబడ్డాయి.**
ఒకని ప్రవర్తనను బట్టి వాని క్రియల ఫలముచొప్పున ప్రతి కారము చేయుటకు యెహోవా అను నేను హృదయమును పరిశోధించువాడను, అంతరింద్రియములను పరీక్షించువాడను. యిర్మీయా 17:10

# పాఠం 5

# దేవుని క్రమశిక్షణతో సహకరించడం

మన ప్రవర్తనకు బాధ్యత (సొంతం) తీసుకున్నప్పుడు, మనల్ని క్షమించమని దేవుణ్ణి మరియు మన జీవిత భాగస్వాములను అడుగుతాము మరియు "దేవా, నా నుండి దీనిని తీసివేయండి" అని ప్రార్థిస్తాము. అప్పుడే పరివర్తన ప్రారంభమవుతుంది. మనము ఈ విధంగా పరిస్థితులకు స్పందించే వరకు, మనము ఎప్పటికీ ఎదుగుదలను అనుభవించలేము. తరచుగా క్రైస్తవ జంటలు ఐదు, పది, ఇరవై సంవత్సరాల విషపూరిత సంబంధాలతో సలహాల కోసం వచ్చినప్పుడు, వారు ఈ విషయంలో దేవుని చిత్తాన్ని అర్థం చేసుకోనందున, వారు నిరాశ చెందుతారు మరియు వదులుకోవాలని కోరుకుంటారు.

అయన అనుదిన కృపతో పాటు, దేవుడు మనలను మార్చడానికి, భార్యాభర్తలుగా మన సంబంధాన్ని ఉపయోగిస్తాడని తెలుసుకున్న తరువాత కూడా, ఈ విషయంలో మనం ఆయన ని అంగీకరించలేక పోతున్నాము మరియు సహకరించలేక పోతున్నాము . మనం రోజూ క్రీస్తులో ఉండనప్పుడు, మరియు పరీక్షకు గురైనప్పుడు, మన శరీరంలో కోపం, అహంకారం, నింద, స్వీయ జాలి మరియు మరిన్నింటితో ప్రతిస్పందించే అవకాశం వుంది. క్రైస్తవులు తమ పాపపు ప్రవర్తనలు బాహ్య కారణాల ఫలితమని విశ్వసించడం సర్వసాధారణంగా మారింది, కాబట్టి వారిని నిందించకూడదు. మనం రోజూ యేసులో నివసిస్తూ, ఆయన చిత్తాన్ని నెరవేర్చి, కృప కోసం ఆయన వైపు చూస్తున్నప్పుడు, మాత్రమే మనం ఈ అంతర్గత పరివర్తనను అనుభవించగలం.

మన విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు; అయన తన యెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు. (హెబ్రీయులు 12:2)

## స్వీయ పరీక్ష 1

మన ఆత్మల రక్షణ యొక్క ఆనందం కారణంగా, యేసు సిలువ బాధను "సహించాడు". పరివర్తన యొక్క బాధను విలువైనదిగా చేసే ఏ ఆనందానిని మీరు చూస్తున్నారు? మీ జీవితంలో దేవుడు మార్చాలనుకుంటున్న కనీసం రెండు విషయాలను చెప్పండి. (కోపం, అసహనం, ఆగ్రహం, క్షమించలేకపోవడం, కఠినత్వం, ద్వేషం , తప్పించుకోవడం మొదలైనవి).

"యేసు వైపు చూచుచు " అని కూడా వచనం చెపుతోంది. మీ ఇంట్లో ఒక సవాలుగా ఉన్న వైవాహిక సమస్య వచ్చినప్పుడు ఆయన వైపు చూడమని సమర్పణతో కూడిన ప్రార్థనను వ్రాయండి.

దేవుడు తన పనిని చేయుటకు, మనం అన్యాయమని భావించే వాటిని ఉపయోగిస్తాడు. యోసేపు కథను మీరు ఎప్పుడైనా చదివారా? ఇరవై ఐదు సంవత్సరాల మానసిక చికిత్సలో ఉండవలసిన ఒక యువకుడు ఆయన . ఈ రోజు భూమిపై ఉన్న ప్రతి మనోవ్యాధికి ఇచ్చే

మందుపై ఆయన  పేరు ఉం దేది. ఆయన  సోదరులు అసూయపడ్డారు. కాబట్టి వారు ఆయన ని కొట్టి, భూమిలో గొయ్యి తవ్వి, చనిపోయాడని అక్కడ పడేశారు. తరువాత వారు తమ ఆలోచనలను మార్చుకుని ఆయన ని బానిసగా అమ్మేసారు.(అదే మంచిదనుకున్నారు).

యోసేపు జీవితం గందరగోళంగా మారింది, అయితే ఆయన  మారలేదు, ఎందుకంటే ఆయన  ప్రభువుపై తన విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని ఉంచాడు. యోసేపు తరువాత తన సోదరులను కలుసుకున్నాడు, మరియు వారు ఆయన కి చేసిన దానికి అపరాధభావంతో వారు కృంగిపోయారు. అప్పుడు యేసేపు "మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిరి గాని నేటిదినమున జరుగుచున్నట్టు, అనగా బహు ప్రజలను బ్రదికించునట్టుగా అది మేలుకు దేవుడు ఉద్దేశించెను. అని స్పందించాడు. "(ఆదికాండము 50:20). యోసేపు తన జీవితంలో "దేవా, జీవితం దుర్భరంగా ఉంది, ఇది అన్యాయం, మరియు నేను కోరుకున్నదేదో చేయాలనుకుంటున్నాను " అని చెప్పే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఆయన  దేవుణ్ణి ఏ విధంగా విశ్వసించాడు అనే దాని గురించి ఆదికాండము 37-50లో ఆయన  కథను చదవండి. అయితే, నేడు క్రైస్తవులుగా, మన జీవిత భాగస్వామి మనల్ని నిరుత్సాహపరిచినా లేదా మన అంచనాలకు తగ్గట్టుగా లేకపోయినా, మనం కోపం తెచ్చుకుని పాపం చేయడాన్ని సమర్థిస్తాము. దేవుడు మన మంచి కోసం మనలను పరీక్షిస్తున్నాడని మనం గ్రహించడం కోసం దేవుడు ఎదురు చూస్తున్నాడు. దేవుడు పాపభరితమైన దుర్వినియోగాన్నిమన్నించడం లేక దానితో ఏమి సంబంధము లేనప్పటికీ, మన పాపాన్ని క్షమించి, మనం అవిధేయత స్థితిలో ఉండాలని ఆయన కోరుకోడు. " దేవుడు మనలను తన చేతి వ్రేళ్ళతో చుట్టి, అచ్చువేసి మరియు ఆకృతి చేయడం ప్రారంభించినప్పుడు అది మనకు అత్యంత కష్టతరమైన సమయం. ఇది బాధాకరంగాఅనిపించవచ్చు. "ఆయన కుమ్మరి" మరియు మనం మట్టి" అనిబైబిలుచెపుతోంది.

---

---

---

అయ్యో మీరెంత మూర్ఖులు? కుమ్మరికిని మంటికిని భేదము లేదని యెంచదగునా? చేయబడిన వస్తువు దాని చేసినవారిగూర్చి ఇతడు నన్ను చేయలేదనవచ్చునా? రూపింపబడిన వస్తువు రూపించినవాని గ్రుచ్చి ఇతనికి బుద్ధిలేదనవచునా? (యెషయా 29:16)

---

---

---

అయ్యో. చాలా సార్లు చిరాకుగా ఉన్న క్షణంలో, దేవుడు పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, "నా నుండి నీ చేయి తీసివేయి, ప్రభూ! నీ ద్వారా రూపుదిద్దుకోవడం నాకు ఇష్టం లేదు, అని మన కార్యాల ద్వారా ఆయనకు చెపుతాము. నీవు నా పాప స్వభావాన్ని బట్టబయలు చేయడం మరియు నాకు బోధించే మార్గాలు నాకు నచ్చలేదు!" అని మన సృష్టికర్తకు చెప్పడం ఎంత తెలివితక్కువ విషయం.

మీరు మీ భర్త లేదా భార్యను దేవుని చేతి వేళ్లుగా భావించి ఉండకపోవచ్చు, అయితే అది నిజమని ఆయన మీకు చెపుతున్నాడు. మనం సమర్పించుకునే వరకు లేదా దిక్కుతోచని స్థితికి వచ్చే వరకు ఆయన  మనపై ఒత్తిడి తెస్తూనే ఉంటాడు. అనేక మంది వివాహితులు చాలా అసంతృప్తిగా ఉన్నారు, దేవుడు కోరుకునే వాటిని అనుభవించడం లేదు, ఎందుకంటే వారికి తమ వివాహం కోసం ఆయన ఉద్దేశం యొక్క అవగాహన లేదు.

నాలో నాకు మరియు దేవునికి నచ్చని విషయాలను బయటపెట్టడానికి ప్రభువు నా భార్యను ఉపయోగించాడు. నాలోని అసహ్యాన్ని బయటపెట్టడానికి ఆయన  నా పెద్ద కొడుకు నిక్ ని అన్నింటికంటే లేక అందరికంటే ఎక్కువగా ఉపయోగించాడు. నాకు కొడుకు పుట్టేంతవరకు నేనెంత కోపంగా ఉన్నానో నాకే తెలీదు. వాడికి మూడు సంవత్సరాలు వచ్చేటప్పటికి, అందరికంటే ఎక్కువ కోపం నాకు తెప్పించేవాడు. అయితే, దేవుడు నాకు బయలుపరచాడు, "ఇది నిక్ కాదు, ఇది నేనే. నేను నీలో ఉన్న నేను ద్వేషించే విషయాలను బయటపెట్టడానికి ఈ దృఢ సంకల్పం గల బిడ్డను నీ జీవితంలో ఉంచాను. " నేను వాటిని బయటపెడితే, నన్ను మార్చమని నీవు అడుగుతావు, అయితే, , నీవు బాధ్యత తీసుకుని పశ్చాత్తాపపడితే తప్ప నీవు ఎప్పటికీ మారవు. మరియు మీ కొడుకుతో కూడా నీకు సంబంధం ఉండదు. ఇక నీ ఇష్టం, క్రైయిగ్. సమర్పించుకో లేదా బాధపడు.

మనము సవాళ్లను లేదా శ్రమలను ఇష్టపడము. ",ప్రభువా ఒక్క నిమిషం ఆగండి, నేను సంతోషంగా ఉండాలి." అని చాలామంది క్రైస్తవులు అనుకుంటారు. సరే, కాదనను అయితే మనం అనుకున్న మార్గంలో కాదు, ఎందుకంటే మనం స్వార్థపరులం. "సరే, నాకు ఏమి అవసరమో నాకు తెలుసు. ఇదిగో నా జాబితా." అని మీరు గాని నేను గాని దేవునితో చెప్పకూడదు. మనం దుర్మార్గులమని దేవునికి తెలుసు. మన హృదయాలను మనం విశ్వసించలేము. మనం దేవుని వాక్యం వైపు చూడాలి. యోహాను 6:38 లో, "నా యిష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకు పరలోకమునుండి దిగివచ్చితిని అని యేసు చెప్పాడు.

## మూడవ ఉద్దేశం: ఒకరి కొకరు సాహచర్య అవసరాలను తీర్చుకోవడం(ఆదికాండము 2:24).

మళ్ళీ, ఇది మన స్వంత మార్గంలో లేదా మన బలం ద్వారా సాధించబడదు, అయితే ఆయన  వాక్యం మరియు ఆయన  కృప ద్వారా.మాత్రమే సాధించబడుతుంది. దేవుడు ఆదామును సృష్టించిన తరువాత ఆయన కి " సాటియైన సహాయకారిగా" హవ్వను సృష్టించాడని మనం అర్థం చేసుకోవాలి మరియు విశ్వసించాలి.

పోల్చదగినది-ప్రత్యర్థి, మరొక వైపు, వ్యతిరేక భాగం, సహచరుడు, సహచరుడు, కానీ ఒకేలా కాదు

మరియు దేవుడైన యెహోవా—నరుడు ఒంటరిగా నుండుట
మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును
వానికోసం చేయుదుననుకొనెను. (ఆదికాండము 2:18)

| వాస్తవ అంశం |
|---|
| సహాయకుడు-అజార్ (హీబ్రూ). సహాయం చేయడానికి, మద్దతు ఇవ్వడానికి, ప్రోత్సాహాన్ని అందించడానికి, చుట్టుముట్టే వాడు, రక్షించువాడు, మరొకరికి సహాయం చెయ్యడం. |

---

---

---

నేను స్త్రీలా ఉండకూడదు , నా భార్య పురుషుడిలా ఉండకూడదు , అని కాకుండా, దేవుడు పురుషుడు మరియు స్త్రీ యొక్క వివాహాన్ని "ఏకమవ్వడం" అని పిలుస్తాడు, అంటే ఒకేలా కాకుండా , ఒక పరిపూర్ణమైన సంపూర్ణతను కలిగియుండు, రెండు సగభాగాలను ఒకటిగా చేయడం. ఒకరికొకరి ప్రత్యేకతలకు అనుగుణంగా మారాలని, పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ఒకరికొకరు సాంగత్య అవసరాలను నిజంగా తీర్చే జతగా మారాలని దేవుడు చెపుతున్నాడు. మనం మన జీవిత భాగస్వాములకు పరిచర్య చేయాలని, వారి సాంగత్య అవసరాలను తీర్చాలని మరియు లోతైన మరియు సాన్నిహిత్యంతో సంబంధాన్ని ఏర్పరచుకోవాలని ఆయన కోరుకుంటున్నాడు.

ఆదికాండములోని ఈ వృత్తాంతం ప్రకారం, మనష్యుడు ఒంటరిగా ఉండటం మంచిది కాదని చూసి, దేవుడు ఆయన కి సాటియైన సహాయాన్ని ఇచ్చాడు. ఆయన  ఇక్కడ ఉపయోగించిన పదం సహాయకారి , అంతే అయితే నాయకుడు లేదా శిక్షకుడు కాదు. దేవుడు భూమి యొక్క మట్టి నుండి మనిషిని సృష్టించాడు (ఆదికాండము 2:7), అయితే ఆయన , పురుషుని ప్రక్కటెముక నుండి స్త్రీని కూడా సృష్టించాడు-అక్షరాలా నిర్మించాడు (ఆదికాండము 2:21-22). భార్యాభర్తలు ఒకరి జీవితంలో మరొకరి పాత్రను దేవుడు ప్రదర్శించాడు. వారు ఒకరిపై ఒకరు పరస్పరం ఆధారపడి ఉంటారు. మనిషికి సాంగత్యం అవసరం. మనిషికి సహాయం కావాలి. స్త్రీ ద్వారా దేవుడు ఆ సహాయాన్ని అందించాడు. ఒక స్త్రీ పురుషునిలో లేని వాటిని భర్తీ చేస్తుంది మరియు పురుషుడు కూడా అలానే చేస్తాడు. స్త్రీ యొక్క జీవితం పురుషుని నుండి వచ్చింది మరియు పురుషుని జీవితం స్త్రీ నుండి ముందుకు సాగుతుంది.

# స్వీయ పరీక్ష 2

భార్యలారా, మీరు మీ భర్తకు ఒక సహాయకారిగా/సహాయకురాలిగా ఉండాలనుకుంటున్నారా? అవును కాదు (ఇప్పుడే చెప్పండి.)
భర్తలారా, మీకు మరియు మీ భార్యకు, మీకు ఆమె అవసరమని ఒప్పుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? అవును కాదు (ఆమెకు ఇప్పుడే చెప్పండి.)

భార్యాభర్తలు ఆధ్యాత్మికంగా, మానసికంగా మరియు లైంగికంగా "ఒకరు" అని అయన పిలిచే ఒక ప్రత్యేక సంబంధాన్ని కలిగిఉండాలని, తద్వారా ఒకరి సాహచర్య అవసరాలను మరొకరు తీర్చుకోవాలని కూడా దేవుడు కోరుతున్నాడు. దేవుడు మొదటి నుండి ఈ మాట చెప్పాడు.

కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి, తన భార్యను హత్తుకొనును; వారు ఏకశరీమై యుండురు. (ఆదికాండము 2:24)

**వాస్తవ అంశం**

కలుపబడ్డారు-శాశ్వతమైన లేదా విడదీయరాని కలయిక భావాన్ని కలిగి ఉంటుంది, కాబట్టి విడాకులు పరిగణించబడలేదు.[7]

ఒకే శరీరం——ఒక సంపూర్నమైనదిగా చెయ్యబడడంలో భాగాల పూర్తి ఐక్యత. ఒక గుత్తి, అనేక ద్రాక్షపండ్లు (సంఖ్యాకాండము 13:23) లేదా ముగ్గురు వ్యక్తులలో ఒక దేవుడు (ద్వితీయోపదేశకాండము 6:4); కాబట్టి ఈ వైవాహిక బంధం ఇద్దరు వ్యక్తులతో సంపూర్ణంగా మరియు సంపూర్ణంగా ఉంది

మత్తయి 19:5-6లో, యేసు ఇలా అన్నాడు, ఇందునిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి, తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా ఉందురు. " కాబట్టి, వారికను ఇద్దరు కాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచ కూడదు."

మీరు మీ జీవిత భాగస్వామితో ఒకటి కావాలని దేవుడు కోరుకుంటున్నాడు. మీ భర్త లేదా భార్యతో సాన్నిహిత్యం పెరగడం చాలా అందంగా ఉంటుంది కాబట్టి, ఒకరి ఆలోచనలు ఒకరు తెలుసుకోవచ్చు. మీరు దానిని అనుభవించారా? దేవుడు కోరుకునేది అదే.

నేను నా భార్య నుండి అభ్యర్ధనలు చేయనవసరం లేదు, ఎందుకంటే నాకు ఏమి అవసరమో ఆమెకు ఇప్పటికే తెలుసు, మరియు ఆమె కూడా అంతే. ఒకరికొకరికి ప్రాధాన్యత ఇవ్వడం మరియు ఒకరి అవసరాల గురించి మరొకరు తెలుసుకోవడం మరియు అడగకుండానే అవసరాలను తీర్చాలని కోరుకుంటాము. దేవుడు కోరుకునేది అదే. ఇదే ఆయన చెపుతున్న గొప్ప రహస్యం. మీరు వివాహం చేసుకున్న తరువాత దేవుడు మిమ్ములను చూసినప్పుడు, ఆయన  ఇద్దరిని ఒక్కరుగా చూస్తాడు. ఒకరినొకరు స్వతంత్రంగా కాకుండా, ఒకరిగా దేవుడు మనల్ని చూసే విధంగా ఒకరినొకరు ఏ విధంగా గుర్తించాలో మరియు ఏ విధంగా వ్యవహరించాలో నేర్చుకోవడమే జీవిత ప్రయాణం. చాలామందికి ఈ సత్యాలలో శిక్షణ లేదు, మరియు ఇప్పటికీ చాలా స్వతంత్రంగా ఆలోచిస్తారు, ఇది దేవునితో మరియు మన జీవిత భాగస్వాములతో మన సంబంధాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

ఈ అధ్యయనం ద్వారా మీరు భార్యాభర్తల విభిన్న సాంగత్య అవసరాల గురించి తెలుసుకుంటారు. అయితే, ఒక అవసరం స్త్రీ పురుషులిద్దరికీ సమానం-ప్రేమ. మన గొప్ప సహవాసం అవసరం ప్రేమ, మరియు నిజమైన ప్రేమ అంటే ఏమిటో దేవుని వాక్యం నిర్వచిస్తుంది.

**దేవుడు భర్తలను హెచ్చరిస్తున్నాడు:**

పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికోసం తన్ను తాను అప్పగించుకొనెను. (ఎఫెసీయులకు 5:25)

______________________________________________

______________________________________________

______________________________________________

**దేవుడు భార్యలను హెచ్చరిస్తున్నాడు:**

జడలు అల్లుకొనుటయు, బంగారు నగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించుకొనుటయునను వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక, సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంత రంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను; అది దేవునిదృష్టికి మిగుల విలువగలది. (1 పేతురు3:3—4)

______________________________________________

______________________________________________

______________________________________________

ప్రేమ గురించి కొన్ని కష్టతరమైన ప్రమాణాలను దేవుడు పెట్టాడు. అయితే అసాధ్యమైనదానిని చేయమని దేవుడు మనల్ని అడుగుతాడా? దేవుడు న్యాయమైన మరియు నీతిగలవాడా? అనేక మంది దేవుడు అన్యాయస్థుడని చెప్పరు, అయితే దేవుడు కోరుకున్న విధంగా తమ జీవిత భాగస్వాములను ప్రేమించలేమని వారి హృదయాలు చెపుతున్నాయి. నిజం ఏమిటంటే, ''నేను చేయలేను'' అనే వైఖరి కాదు, ''నేను చేయను'' అన్నది ఎక్కువ. అంటే 100 శాతం తిరుగుబాటు. మన భాగస్వాములను ప్రేమించడంతో సహా అయన చిత్తాన్ని నెరవేర్చుటకు కావలసిన కృపను దయచేస్తానని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. ఆమెన్.

క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తున్నట్లుగా నేను నా భార్యను ప్రేమించాలాని దేవుడు చెప్పాడు, మరియు నా భార్య ప్రభువుకు వలే, చెరగని ప్రేమతో నన్ను ప్రేమించాల్సివుంది. అవును, అది సాధ్యమే. దేవుడు అబద్ధమాడడు. ఆయన చెబితే, ఈ ప్రేమ పరిచర్యను నెరవేర్చడానికి మన ద్వారా పనిచేయకుండా ఆయనను ఏది ఆపుతుంది? మన మొండి స్వార్థం లేదా విశ్వాసం లేకపోవడంతో పాటు మనం మాత్రమే దానిని ఆపగలం. ఇది నెరవేరకుండా ఆపగలిగేది మన తిరుగుబాటు మాత్రమే.

మీ జీవితంలో మరియు మీ జీవితం ద్వారా ఆయన చేయాలనుకుంటున్నది ఇదే అని దేవుని వాక్యం చెప్పేదానిని మీరు విశ్వసించినప్పుడు, మీ ద్వారా ఆయన ప్రేమను కురిపించడానికి మీరు ఆయన  పాత్రగా అవుతారు. మీరు మీ జీవిత భాగస్వామిపై ఉంచే విలువను దేవుని వాక్యం నిర్ణయిస్తుంది, స్వార్థపూరిత అంచనాలను కాదు. మీ భాగస్వామి దేవుని చిత్తానికి విధేయత చూపడంలో విఫలమైనప్పుడు, మీరు వివాహంలో మీ పట్ల దేవుని కోరికకు నమ్మకంగా ఉండాలి. క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తున్నట్లుగా తన భార్యను ప్రేమించమని దేవుడు ఒక వ్యక్తికి చెప్పినప్పుడు, ఆయన  ఎప్పుడంటే అప్పుడు కోరుకునేది ఆమెను చేయమని కాదు. దేవుని వాక్యానికి విధేయుడైతేనే, నీ భర్తను ప్రభువుకు వలె చెరగని ప్రేమతో ప్రేమించి, గౌరవించాలి అని దేవుని వాక్యం భార్యకు చెప్పటం లేదు.

అనేక మంది క్రైస్తవులు తమ కోపాన్ని మరియు ప్రేమలేని ప్రవర్తనను తమ జీవిత భాగస్వామి యొక్క వైఫల్యాలపై నిందవేస్తారు. వివాహమైన పదిహేను లేదా ఇరవై సంవత్సరాలు దేవుని వాక్యప్రకారం వ్యవహరించక పోతే, ఆ తరువాత, పాపపు అలవాట్లను పెంచుకోవడం మరియు సంబంధాలను వదులుకోవాలనుకోవడం చాలా సులభం. దేవుని చిత్తాన్ని తెలుసుకోవడానికి నిబద్ధత మరియు దేవుని వాక్యానికి విరుద్ధంగా వారు ఏమి చేసినా దానికి బాధ్యత వహించాలాని నేను వారిని ప్రోత్సహిస్తున్నాను. జరిగేది ఒక అద్భుతం.

నేను ఇచ్చిన సలహా మంచి ఫలితాన్ని ఇచ్చింది, అయితే నేను ఎదో మంచి వాడిని అని కాదు. సత్యం మరియు శక్తి దేవుని వాక్యంలో ఉన్నాయి, నాలో కాదు. వ్యక్తులు తమను మార్చమని దేవుణ్ణి కోరినప్పుడు, ఆయన చేస్తాడు. దంపతులు దేవుని మాటలను అంగీకరించి, ఇరువురు కలిసి ఆయన చిత్తం చేయాలని కోరుకున్నప్పుడు, వారు ఉన్న చోటే ఆయన వారిని కలుసుకుని వారిని ఆశీర్వదిస్తాడు.

మీరు దేవుణ్ణి విశ్వసించకపోతే, మీరు ఆయనను అబద్ధాలకోరుగా చిత్రీకరిస్తున్నారు, మరియు నేను ఎవరిని పెళ్లి చేసుకున్నానో నీకు తెలియదు దేవుడా, అన్నటువంటి ఆలోచనలు మనం కలిగి ఉన్నప్పుడు తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. ఆ వ్యక్తిని దేవుడు సృష్టించాడని మనం గుర్తించము. నీ పరిస్థితి కష్టంగా ఉందని దేవునికి తెలుసు, అయితే అజ్ఞానం, మొండితనం, పాపం మరియు ఆయన  రూపకల్పనను అనుసరించడంలో వైఫల్యం ప్రతికూల పరిణామాలను తెస్తాయని కూడా ఆయనకు తెలుసు.

మీ వైఖరులు మరియు చర్యలు ఏ విధంగా ఉండాలో గుర్తించండి. మనిషి భయం చిక్కులను తెస్తుంది.

---

---

---

## లోతుగా తవ్వండి

### మీ వైఖరులు మరియు మీ చర్యలు ఏవిధంగా ఉండాలో గుర్తించండి

విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా. (హెబ్రీయులకు **11:6**)

భయపడుటవలన మనుష్యులకు ఉరి వచ్చును యెహోవాయందు నమ్మిక యుంచువాడు సురక్షితముగా నుండును. (సామెతలు **29:25**)

వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము. (**2 Corinthians 5:6**)
వారికి ప్రకటింపబడినట్లు మనకును సువార్త ప్రకటింపబడెను, గాని వారు వినిన వారితో విశ్వాసముగలవారై కలిసియుండలేదు గనుక విన్న వాక్యము వారికి నిష్ప్రయోజనమైనదాయెను. (హెబ్రీయులకు **4:2**)

## నాల్గవ ఉద్దేశం: విస్తరించుట - దైవభక్తిగల పిల్లలను గర్భం ధరించడం మరియు పెంచడం.

**వివాహం కోసం దేవుడు నియమించిన మరొక ఉద్దేశం , విస్తరించడం లేదా పిల్లలను పెంచడం.**

దీని అర్థం, వివాహిత జంటలు అందరు కేవలం పిల్లలను కలిగి ఉండాలని కాదు. అలా అయితే, అందరికీ ఆ సామర్థ్యం ఉంటుంది. కేవలం మన మార్గాలలో కాకుండా దేవుని మార్గాలలో పిల్లలను పెంచడం మరియు శిక్షణ ఇవ్వడం, వివాహం యొక్క ఒక ముఖ్య ఉద్దేశం.
దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా—మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి (ఆది **1:27—28**)

కొందరు వ్యక్తులు పిల్లలను కలిగి ఉండకుండా ఉంటారు ఎందుకంటే వారు భయంకరమైన తల్లిదండ్రులను భరించారు, గాయపడ్డారు లేదా వారి హృదయాలలో వేళ్ళూనుకున్న క్షమించరానితనం లేదా భయాన్ని సృష్టించిన గాయాన్ని అనుభవించారు. ఇది మీ కారణం అయితే, ఆ సమస్యలతో ఉన్న మీకు సహాయం చేయడానికి మరియు మిమ్ములను నయం చేయడానికి ప్రభువును వెతకండి. ఇతరుల పాపం, మీ జీవితానికి సంబంధించిన దేవుని చిత్తాన్ని దోచుకోనివ్వవద్దు.

మనం పిల్లలను, మన ప్రణాళికలు, ఆశయాలు మరియు లక్ష్యాలకు అడ్డంకిగా లేదా ఆటంకంగా చూస్తున్నందువల్ల, పిల్లలను కనక పోవడానికి మరొక సాధారణ కారణం. అది మన మన స్వార్థం. కొంతమంది జంటలకు తమ కొత్త వివాహ జీవితంలో స్థిరపడేందుకు, వారికి స్థిరమైన ఆదాయాన్ని కలిగి ఉండేలా చూసుకోవడం, చదువును ముగించడం మరియు అనేక ఇతర కారణాల వల్ల తరువాత కాలంలో పిల్లలను కనాలని ప్లాన్ చేసుకోవడం తెలివైన పని అయితే, కార్యాచరణ పదం ప్రణాళిక . అనేక మంది కొత్తగా పెళ్లయిన జంటలకు వెంటనే పిల్లలు పుట్టారని మరియు వారిని పెంచడం ద్వారా ఆశీర్వదించబడతారని కూడా గమనించండి. ప్రతి జంట ప్రార్థనలో ప్రభువు ముందు

తీసుకురావాల్సిన విషయం ఇది. మీరు ఆగి దాని గురించి ఆలోచించినప్పుడు, మీ తల్లిదండ్రులు స్వార్థపరులుగా ఉండి, పిల్లలను అడ్డంకిగా భావించినట్లయితే, మీరు ఇక్కడ ఉండరు.

మీరు పిల్లలను పెంచడానికి సిద్ధంగా లేరని మీరు భావిస్తే, FDM. worldలో మా వెబ్‌సైట్‌లో ఉన్న తల్లి దండ్రులుగా పిల్లలను పెంచడం ఒక పరిచర్య ( పిల్లల పెంపకం ఒక పరిచర్య ) అనే విశేషణాన్ని చదవమని నేను మిమ్ములను ప్రోత్సహిస్తాను. బైబిలు సంబంధమైన వివాహాన్ని ఏ విధంగా చేసుకోవాలో చాలామందికి శిక్షణ ఇవ్వబడలేదు గనుక, పిల్లల పెంపకంలో కూడా అదే జరుగుతుంది. మీకు పిల్లలు ఉన్నట్లయితే లేదా భవిష్యత్తు కోసం ప్రణాళిక వేసుకుంటున్నట్లయితే, దానిని అందరికీ ఆశీర్వాదంగా మార్చడానికి ఏకైక మార్గం దేవుని వాక్యం ప్రకారం వారిని పెంచడం. అలా చేయడం ద్వారా, మీరు దేవుణ్ణి మహిమపరుస్తారు మరియు ఈ అద్భుతమైన పనిని నెరవేర్చడానికి ఆయన తన కృపను మరియు శక్తిని అందిస్తాడని నిశ్చయించుకోవచ్చు.

నా భార్య మరియు నేను మా మొదటి ఐదేళ్లను మా మార్గంలోనే పిల్లలను పెంచాము. ఇది నిరాశకు దారితీసింది. ఒకసారి మనం మన పిల్లలను పెంచడంలో దేవుని జ్ఞానాన్ని అన్వయిస్తే, అది ఆనందంగా మరియు చాలా ఫలవంతంగా మారింది. ఇప్పుడు నా పిల్లలు పెద్దలయ్యారు, దేవుని మార్గంలో పనులు చేయడంలోని అద్భుతమైన ఫలాన్ని నేను చూస్తున్నాను. అంతేకాకుండా, మనుమలను కలిగి ఉండటం మరియు మా పిల్లలు వారి పిల్లలను ఏ విధంగా పెంచుతున్నారో చూడటం వంటి అద్భుతమైన జీవితాన్ని మేము అనుభవిస్తున్నాము.

## హాస్యం కాదు, దేవుడు

ఒక జీవిత భాగస్వామిగా దేవుని ఉద్దేశాలను నెరవేర్చడం, మీ కార్యాలన్నిటిలో దేవుణ్ణి మహిమపరచడం, ఆయన స్వరూపంలోనికి మారడానికి మీ సమర్పణ, మీ జీవిత భాగస్వామి యొక్క సాంగత్య అవసరాలను తీర్చడం మరియు పిల్లలను పెంచడం సులభం అని మీరు భావిస్తున్నారా? ఇది సులభం కాదు. ఇది పూర్తిగా శ్రమతో కూడినది.

వివాహం కోసం దేవుని ఉద్దేశాలను నెరవేర్చడం సవాలుగా ఉంటుంది మరియు కొన్నిసార్లు గందరగోళంగా ఉంటుంది. మనల్ని భయాందోళనలకు గురిచేయడం మరియు మన శక్తితో దీనిని చేయాలి అని భావించడం దేవుని ఉద్దేశ్యం కాదు. నిజానికి, ఆయన లేకుండా మనం దానిని చేయలేము. చాలా వివాహాలు విఫలమవుతాయి, ఎందుకంటే, ఒకరికి ఉండవలసిన అతి ముఖ్యమైన క్రీస్తుతో సంబంధాన్ని మనం పొందటంలేదు మరియు నిర్వహించడం లేదు. ఇది లేకుండా, దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి మనకు జ్ఞానం మరియు శక్తి ఉండవు.

# పాఠం 6

# బలమైన పునాది

మన వివాహాన్ని ఆశీర్వదించడం మరియు మనం నెరవేర్పును అనుభవించడం, దేవుని సంకల్పం, అయితే ఈ ప్రయాణంలో మనం సవాళ్లు మరియు తుఫానులను ఎదుర్కొంటాము. యేసుక్రీస్తుపై నిర్మించబడిన బలమైన పునాదిని కలిగి ఉండటం అనేది, సరియైన మార్గంలో సాగుటకు మరియు విజయం సాధించడానికి చాలా అవసరం. మీ జీవితానికి మరియు వివాహానికి బలమైన ఆత్మీయ పునాది ఏ విధంగా ఉండాలో అర్థం చేసుకోవడానికి ఈ పాఠం మీకు సహాయపడుతుంది.

దేవుడు వివాహాన్ని సృష్టించాడు మరియు వివాహాన్ని ఏ విధంగా నిర్వహించాలో భార్యాభర్తలిద్దరికీ స్పష్టమైన సూచనలను అందించాడు. ఆ సూచనలు దేవుని వాక్యంలో స్పష్టంగా కనిపిస్తాయి మరియు ఆయన వాక్యాన్ని అధ్యయనం చేయడం మరియు పాటించడం ద్వారా మాత్రమే మనం మన వివాహాలలో ఐక్యత, శాంతి, ప్రేమ మరియు ఆత్మ యొక్క ఫలాలను తీసుకురాగలము. ఈ బైబిలు భావనలను అర్థం చేసుకోవడం మరియు వర్తింపజేయడం అనేది వివాహం మరియు కుటుంబంలో మీరు అనుభవించాలాని దేవుడు కోరుకునే అన్ని ఆశీర్వాదాలను పొందేందుకు ఏకైక మార్గం.

బలమైన పునాదిని కలిగి ఉండటం మీ మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. ఇది మొదటి నుండి, పాత నిబంధనలో దేవుని ప్రణాళిక మాత్రమే కాదు, కొత్త నిబంధనలో యేసు యొక్క ఉపదేశం కూడా అని మీరు చూస్తారు.

## ఒక ఎంపిక

దేవుడు తన సూచనలు స్పష్టంగా ఉండాలని కోరుకుంటున్నాడు, కాబట్టి లేఖనాలు తరచుగా ఉదాహరణలు మరియు ప్రజలు సులభంగా అర్థం చేసుకోగలిగే సాదృశ్యాలను కలిగి ఉంటుంది. మత్తయి 7:24-27లో, యేసు ఇద్దరు ఇళ్ల నిర్మాణకుల ఉపమానాన్ని చెప్పాడు: ఒక వ్యక్తి తన ఇంటిని రాతిపై నిర్మించాడు మరియు మరొకడు ఇసుకపై నిర్మించాడు. "తుదకు, వాన కురిసెను, వరదలు వచ్చెను , గాలులు విసిరి ఆ యింటిమీద కొట్టెను గాని దాని పునాది బాండ మీద వేయబడెను గనుక అది పడలేదు." (25వ వచనం). అనుకున్నట్టుగానే, రాతిపై నిర్మించిన ఇల్లు అలాగే సురక్షింతంగా నిలబడింది. " యేసు కాలక్రమేణా తన అనుచరులకు చాలా సంగతులు బోధిస్తూ ఉన్నాడు మరియు 24వ వచనం ఆయన  ఉద్దేశ్యాన్ని వెల్లడిస్తుంది: "కాబట్టి ఈ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద హన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. "

---

---

---

జ్ఞానం యొక్క మార్గాన్ని లేదా అవివేకపు మార్గాన్ని అనుసరించడానికి మనకు ఎల్లప్పుడూ ఒక ఎంపిక ఉంటుంది. మూడో ప్రత్యామ్నాయం లేదు. ఒక మార్గం విజయానికి, మరొకటి వైఫల్యానికి దారి తీస్తుంది.

## వాస్తుశిల్పి యొక్క ప్రణాళిక

చాలా సంవత్సరాల క్రితం, నేను పారిశ్రామిక పార్కులు, షాపింగ్ కేంద్రాలు మరియు గిడ్డంగి సౌకర్యాలను నిర్మించిన ల్యాండ్ డెవలపర్‌ని. లాభదాయకంగా కనిపించిన వ్యయ విశ్లేషణ ఆధారంగా నేను కార్యాలయ భవనం నిర్మాణం కోసం భూమి కొనుగోలులో పాల్గొన్నాను. అయితే, వాస్తుశిల్పి ప్రణాళికలను పూర్తి చేసినప్పుడు, పునాది ఊహించిన దాని కంటే నాలుగు రెట్లు పెద్దది కావడం వలన , అదనపు ఖర్చులు జోడించబడ్డాయి.

వాస్తుశిల్పిని ప్రశ్నించినప్పుడు, ఈ భూమి యొక్క సుమారు ముప్పై అడుగుల క్రింద ఒక మెత్తటి మట్టి పోర ఏర్పడిందని వాస్తుశిల్పి వివరించాడు. ఆయన  నైపుణ్య అభిప్రాయం ప్రకారం, సురక్షితంగా నిర్మించడానికి ఏకైక మార్గం భవనానికి మద్దతుగా భారీ పునాది అవసరం. నా వృత్తిలో ఈ సమయానికి, నేను పది లక్షల చదరపు అడుగుల కంటే ఎక్కువ నిర్మాణాన్ని సూచించే వివిధ ప్రాజెక్ట్‌లను పూర్తి చేసాను మరియు వాస్తుశిల్పి సలహా కంటే నా స్వంత అనుభవాన్ని అనుసరించాలాని నేను ఎంచుకోవచ్చు. అయితే, నేను ఆ ప్రణాళికలను తీసుకొని నా గత అనుభవం ప్రకారం నిర్మించాలాని నిర్ణయించుకుంటే ఏమి జరుగిఉండేదో ఊహించండి.

నేను సరిపోతుంది అని ఉహించినదానికి, పునాదిని కుదించాలాని ఎంచుకుంటే, సమస్యలు విధ్వంసకరంగా ఉండేవి. తుఫానులు మరియు భూకంపాలు సంభవించినప్పుడు, పునాది పగిలిపోయి ఉండేది.

నాణ్యత లోపంవల్ల చివరికి స్లాబ్ విరిగిపోయేది, కిటికీలలో పగుళ్లు ఏర్పడేవి, తలుపులు మూసివేయబడని స్థితికి ద్వారబంధాలు చేరుకునేవి, మెట్ల పగుళ్లు మొదలవుతాయి మరియు లిఫ్ట్ యొక్క స్థంభం వంకరపోయి ఉండేది. చివరికి, బలహీనమైన పునాది మరియు దెబ్బతిన్న కారణంగా భవనం సురక్షితం కాదని నిషేదించబడుతుంది.

దురాశ, గర్వం లేదా నా స్వంత అనుభవంపై నమ్మకం ఉంచడం వల్ల ఏ కారణం చేతనైనా వాస్తుశిల్పిని నిర్లక్ష్యం చేసివుంటే, నేను మూర్ఖుడిని అయిఉండేవాణ్ణి. బలమైన పునాది విషయంలో వాస్తుశిల్పి యొక్క ప్రణాళిక తప్ప ఇంకేదైనా అనుసరించివుంటే, గొప్ప విపత్తుకు దారితీసేది. దేవుని సూచనల గురించి మనకు అవగాహన లేకపోయినా లేదా వాటిని నిర్లక్ష్యం చేసినా , విశ్వాసులుగా మనకు అదే నిజంగా జరుగుతుంది. మనం "వినువారిగా" ఉంటే సరిపోదు, మన జీవితాలకు బలమైన పునాదిని నిర్మించుకోవాలంటే మనం "ప్రవర్తించువారిగా" ఉండాలి (యాకోబు 1:22). మన విశ్వాసం యొక్క రూపశిల్పి అయిన యేసుక్రీస్తును ప్రశ్నించడం లేదా నిర్లక్ష్యం చేయడం ఎల్లప్పుడూ మూర్ఖత్వమే.

మనం అధ్యయనం చేసి అనుసరించాల్సిన బలమైన పునాది కోసం దేవుని రూపకల్పన గురించిన సమాచారాన్ని లేఖనం వెల్లడిస్తుంది, ఎందుకంటే పునాది మంచిగా, దృఢంగా ఉంటే, ఆ భవనం సురక్షితంగా ఉంటుంది. ఈ సత్యాన్ని నిర్లక్ష్యం చేస్తే, మీ జీవితం కొంత కాలం బాగుండవచ్చు, అయితే తుఫానులు వస్తాయి. కష్టాల తుఫానులు చివరికి మీ పునాది యొక్క నిజమైన స్వభావాన్ని బయటపెడితాయి.

## ఉండవలసిన ప్రాధాన్యతలు

"కాబట్టి మీరు అయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును" అని యేసు మనకు చెప్పాడు. (మత్తయి 6:33). ‘‘అవన్నియు ’’ అన్న పదానిని అర్ధంచేసుకొనుటకు, మత్తయి 5:1 నుండి ప్రారంభమయ్యే ప్రసంగాన్ని తీసుకోవాలి. దీనిని కొండపై ప్రసంగం అని పిలుస్తారు. తక్షణ సందర్భం (వచనం 31) ఆహారం, పానీయం మరియు దుస్తులు గురించి మాట్లాడుతుంది. మనము మొదట ఆయనను వెదకినప్పుడు, క్రీస్తు ఆ అవసరాలను తీర్చినట్లయితే, మన వివాహాల కోసం ఆయన మనకు ఇంకెంత ఎక్కువగా అవన్నీ ఇస్తాడు.

---

---

> **వాస్తవ అంశం**
> మొదట వెదకండి - చేయవలసిన ఆజ్ఞ మరియు ఎప్పుడూ ఆప వద్దు, వాగ్దానం, మీరు చేసినప్పుడు, "ఇవన్నీ మీకు కలుపబడతాయి."

దేవుణ్ణి మరియు ఆయన రాజ్యాన్ని వెతకడం అనేది విశ్వాసులుగా మనకు అత్యంత ప్రధానమైనది , మరియు అది జీవితానికి పునాది వంటిది. భార్యాభర్తలుగా, మీరు కూడా మీ జీవిత భాగస్వాములకు దేవుని పరిచారకులుగా ఉంటారు మరియు మీ కుటుంబానికి సంబంధించిన అన్ని విషయాలలో ఆయన చిత్తాన్ని నెరవేర్చే అదనపు సవాలును ఎదుర్కొంటారు. జీవితంలోని సమస్యలను దృక్పథంలో ఉంచడం, మరియు ముఖ్యమైనది అని దేవుడు చెప్పిన దాని ప్రకారం మన ఎంపికలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మనము దీనిని సాధిస్తాము. దేవుని ఉద్దేశాలను నిజంగా నెరవేర్చడానికి మరియు సాధించడానికి, శక్తి కోసం మనం ప్రతిరోజూ ఆయన వైపు చూడాలి.

ఒక పాస్టర్‌కు ప్రభువుతో బలమైన, సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండటం చాలా అవసరమని మనలో చాలామంది అంగీకరిస్తారు. ఆయన ప్రతిరోజూ లేచి, తన కుటుంబాన్ని మరియు సంఘాన్ని నడిపించడానికి దేవుని నుండి జ్ఞానం మరియు మార్గదర్శకత్వం కోసం వెతుకుతూ, చదువుతూ మరియు ప్రార్థిస్తూ సమయాన్ని వెచ్చించాలాని మనము ఆశిస్తాము. ఆయన అలా చేయకపోతే, ఆయన బాధ్యతలను నెరవేర్చడానికి, ఆయన కి దేవుని శక్తి మరియు మార్గదర్శకం యొక్క ఆవశ్యకతను మనము గుర్తించినప్పుడు, మనం ఆయన అంకితభావాన్ని ప్రశ్నిస్తాము.

మీరు త్వరగా ఆ అంచనాలను మీ పాస్టర్‌పై ఉంచవచ్చు, అయితే మీ గురించి ఆలోచించండి. సంఘంతో పాస్టర్ యొక్క సంబంధానికి దేవుడు ఎంత ప్రాముఖ్యతనిస్తాడో అదే ప్రాముఖ్యతతో మీ జీవిత భాగస్వామి మరియు పిల్లకు పరిచర్య చేయడం చూస్తాడు కాబట్టి, మీరు ప్రతిరోజూ దేవుణ్ణి వెతకడం అంతే అత్యవసరం కాదా? మీరు మీ కుటుంబంలో దేవుణ్ణి మహిమపరచడానికి అవసరమైన శక్తిని మరియు జ్ఞానాన్ని పొందే బలమైన పునాదిని, క్రీస్తుతో ఆ సంబంధాన్ని నిర్మించడం మీకు అవసరం కాదా? మనం ప్రతిరోజు వాక్యాన్ని చదివి ప్రార్థించకపోతే, పాత పాప స్వభావం కనిపించడం ప్రారంభిస్తుంది, మన జీవితాలలో గందరగోళం మరియు నాశనం తెస్తుందని అనుభవం మరియు లేఖనాలు చెపుతున్నాయి.

## బలహీనమైన పునాది-కుటుంబ సమస్యలు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కుటుంబాలను చూసినప్పుడు, వారు ఇబ్బందులలో ఉన్నారని మనం చూస్తాము. సంఘంలో విడాకుల రేటు పెరుగుతోంది, పిల్లలు ఒకరినొకరు చంపుకుంటున్నారు, డ్రగ్స్ దుర్వినియోగం చేస్తున్నారు మరియు లైంగిక ప్రయోగాలు చేస్తున్నారు. అనేక మంది విశ్వాసానికి దూరమవుతున్నారు. అమెరికాలోని పిల్లల గురించి ఒక పుస్తకం ఇలా చెపుతోంది:

అమెరికాలో ఎనభై నుంచి తొంబై శాతం మంది పిల్లలు యుక్తవయస్సు వచ్చిన తరువాత తమ తల్లిదండ్రుల విశ్వాసాన్ని విడిచిపెడుతున్నారు. ఆ విషాదకర పరిస్థితిలో, నేడు సంఘంలో పెరుగుతున్న యాభై లక్షల మంది పిల్లలు కేవలం పది తరాల కాలంలో ఏడు వేల కంటే తక్కువ మంది మాత్రమే మిగిలిపోతారు. పాపం అమెరికాలోని ప్రస్తుత క్రైస్తవ కుటుంబాలు సమూలమైన మార్పు లేకుండా పోతున్నాయి.

వివాహిత జంటలు మరియు ప్రాముఖ్యమైన పరీక్షలను ఎదుర్కొంటున్న కుటుంబాలకు పరిచర్య చేస్తున్న క్రైస్తవ సలహాదారులు, బలమైన మరియు శాశ్వతమైన విశ్వాసానికి పునాది నిర్లక్ష్యం చేయబడిందని తరచుగా కనుగొంటారు. అనేక సందర్భాలలో, ఇది అజ్ఞానం కారణంగా ఉంది, ఇక్కడ వ్యక్తులు బైబిలు సత్యం కంటే అనుభవం మరియు ప్రాపంచిక సలహాల నుండి వ్యవహరిస్తున్నారు. వివాహిత జంటలు మరియు తల్లిదండ్రులు తమ జీవితాలలో ఈ బలమైన పునాదిని ఏ విధంగా నిర్మించుకోవాలో బోధించబడనందున, వారు తమ జీవిత భాగస్వాములు మరియు పిల్లలపై ఉండవలసిన క్రీస్తులాంటి ప్రభావం జరగడం లేదు. మీ స్వంత మార్గంలో మరియు బలంతో కుటుంబాన్ని చూసుకోవడం వాస్తవానికి మీ జీవిత భాగస్వామి మరియు పిల్లలను దేవుని నుండి దూరం చేస్తుంది.

## దేవునితో సాన్నిహిత్యం

ద్వితీయోపదేశకాండము 6లో, వాగ్దానం చేయబడిన దేశంలోనికి ఇశ్రాయేలీయులు ప్రవేశించినప్పుడు వారి నుండి ఏమి ఆశించబడుతుందో వారికి బోధించడం ద్వారా మోషే దేవుని చిత్తాన్ని నెరవేర్చాడు. ఈ సూచనలలో, దేవుడు మనతో కలిగి ఉండాలనుకుంటున్న సన్నిహిత సంబంధాన్ని గురించి తన హృదయాన్ని వెల్లడి చేస్తాడు. దేవునితో ఈ సన్నిహిత సంబంధమే పునాది, మన విశ్వాసానికి బలం, దానిపై మనం మన జీవితాలను మరియు కుటుంబాలను నిర్మించుకుంటాము.

"నీవును నీ కుమారుడును నీ కుమారుని కుమారుడును, నీ దేవుడైన యెహోవాకు భయపడి, నేను నీ కాజ్ఞాపించు అయన కట్టడలన్నియు ఆజ్ఞలన్నియు నీ జీవిత దినములన్నిటను గైకొనుచు నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు మీరు స్వాధీన పరచుకొనుటకు ఏరు దాటి వెళ్లుచున్న దేశమందు మీరు జరుపుకొనుటకు మీకు బోధింపవలెనని మీ దేవుడైన యెహోవా ఆజ్ఞాపించిన ధర్మమంతయు అనగా కట్టడలు విధులు ఇవే. కాబట్టి ఇశ్రాయేలూ, నీ పితరుల దేవుడైన యెహోవా నీతో చెప్పిన ప్రకారము పాలు తేనెలు ప్రవహించు దేశములో మేలు కలిగి బహుగా అభివృద్ధి నొందునట్లు నీవు వాటిని విని అనుసరించి నడుచుకొనవలెను. ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణ ఆత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు మాటలు నీ హృదయములో ఉండవలెను. (ద్వితీయో 6:1—6)

దేవుని స్వరాన్ని వినడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పడానికి 3 మరియు 4 వచనాలు "ఇశ్రాయేలూ వినుము "తో ప్రారంభమవుతాయి. ఆ పదబంధం కనిపించినప్పుడల్లా, "వినండి!" దేవుడు నిజంగా మన పక్షాన ఉన్నాడు. మనం విజయం సాధించాలాని ఆయన కోరుకుంటున్నాడు అని అర్థం. ఈ వచనలలో ఉన్న సమాచారం, ఇజ్రాయేలు ఒక దేశంగా మనుగడ సాగించడానికి చాలా అవసరం. ద్వితీయో 6లో దేవుడు చెప్పినది నేటి మనకు సంబంధించినది. మనం విశ్వాసంలో విజయం సాధించుటకు, మన పిల్లలకు పరిచర్య చేసే ప్రధానమైన సత్యాలను, ఈ వచనాలు వెల్లడిస్తాయి. .

"నీ పూర్ణహృదయముతోను, , నీ పూర్ణ ఆత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" అని 5వ వచనం చెప్పినప్పుడు, మీరు ఆయనతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండడాన్ని ఎంచుకోవడం ద్వారా దేవునిపట్ల మీకున్న ప్రేమను చూపిస్తారని అర్థం. క్రీస్తుతో సమయం గడపడం అనేది రోజువారీ ఎంపిక. "మీ పూర్ణహృదయముతో, పూర్ణ ఆత్మతో మరియు పూర్ణ శక్తితో" ఆయనలో సన్నిహితంగా ఉండడం మరియు స్థిరంగా ఉండడం అనేది మీ మొత్తం శరీరం, మనస్సు మరియు , ఆత్మ యొక్క ప్రమేయాన్ని సూచిస్తుంది. మీ జీవిత భాగస్వామి మరియు పిల్లలకు మీ నుండి ప్రేమ అవసరమని మీరు గుర్తిస్తారు మరియు దానిని ఏ విధంగా చేయాలనే ఆలోచన మీకు ఏర్పడుతుంది. అయితే మీరు ఆయన తో ప్రేమపూర్వక సంబంధాన్ని ఏర్పరచుకునేటప్పుడు దేవుడు వ్యక్తిగత శ్రద్ధ మరియు సమయాన్ని కూడా అడుగుతాడు. మీరు ఆయనకు మొదటి స్థానం ఇస్తే, ఇతర సంబంధాలు మెరుగుపడతాయని దేవుడు వాగ్దానం చేస్తాడు.

______________________________

______________________________

______________________________

______________________________

**వాస్తవ అంశం**

**హృదయం-లెబాబ్ (హీబ్రూ).** హృదయం, మనస్సు, అంతర్గత వ్యక్తి. ఈ పదం యొక్క ప్రాథమిక ఉపయోగం అంతర్గత వ్యక్తి యొక్క మొత్తం స్వభావాన్ని వివరిస్తుంది.

**గుండె - కార్డియా (గ్రీకు).** కోరికలు, భావాలు, ఆప్యాయతలు, అభిరుచులు, ప్రేరణల స్థానం; హృదయం లేదా మనస్సు.

6వ వచనం ప్రకారం దేవుని మాటలు మన హృదయాలలో ఉండాలి, అంటే క్రమంగా లేఖనాలను చదవడం మరియు దానిని పాటించడం. క్రీస్తును ఉదాహరించడానికి మరియు ఇతరులకు బోధించడానికి, మనకు దేవుని చిత్తాన్ని గూర్చిన సన్నిహిత జ్ఞానం ఉండాలి. అది మరియు క్రీస్తు జ్ఞానం మరియు బలంపై ఆధారపడటం అనేది మన జీవిత భాగస్వాములకు పరిచర్య చేయడం మరియు మన పిల్లలను దైవిక పరిపక్వతకు నడిపించడం వంటి సవాలుతో కూడిన బాధ్యతలను నెరవేర్చడానికి అవసరమైన పునాది. మన అనుదిన ధ్యానం మరియు దేవునితో సంభాషించే సాధకం నేరుగా విజయానికి సంబంధించినది. మనం దేవుని వాక్యానికి కట్టుబడి ఉన్నామని వివరించండి.

## లోతుగా తవ్వండి

దేవుని వాక్యంతో మనం ఏమి చెయ్యాలో వివరంచండి.

నా పూర్ణహృదయముతో నిన్ను వెదకియున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము.
నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని
యున్నాను. (కీర్తనలు 119:10–11)

______________________________

______________________________

______________________________

ఈ సూత్రాలు మీరు మంచి జీవిత భాగస్వామిగా ఉండాలో మీకు ఏవిధంగా సహాయపడతాయో

వివరించండి. ప్రతి పద్యం కోసం రెండు మార్గాలను జాబితా చేయండి.

నీవు దాని ననుసరించుటకు ఆ మాట నీకు బహు సమీపముగా నున్నది; నీ హృదయమున నీ నోట నున్నది. (ద్వితీయోపదేశకాండము **30:14**)

వారి దేవుని ధర్మశాస్త్రము వారి హృదయములో నున్నది వారి అడుగులు జారవు. (కీర్తనలు **37:31**)

నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము నీ ధర్మశాస్త్రము నా అంతర్యములోనున్నది. (కీర్తనలు **40:8**)

బాధాకరమైన విషయం, క్రీస్తు శరీరంలోని అనేక మంది ప్రజలు దేవునితో (తండ్రి, ప్రభువైన యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ) సాన్నిహిత్యానికి, వారు ఆయనను వెతకుట్రకు చేసిన కృషి, సమానమైన పరిమాణంలో ఉంటుందనే సత్యం విషయంలో, వారికి ఎన్నడూ శిష్యత్వం చేయబడలేదు, ఆయన  వాక్యంతో , ప్రార్థన, మరియు ఇతర విశ్వాసులతో సహవాసం ద్వారా ఆయనతో సాన్నిహిత్యం ఏర్పడుతుంది.
శిష్యత్వం చేయబడడం అనే పదం, ఒక క్రైస్తవుడు (లేదా చాలా మంది), బహుశా విశ్వాసంలో మరింత పరిణతి చెందినవారు, మరొకరికి ప్రభువుతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడంలో సహాయపడడాన్ని సూచిస్తుంది. మార్గదర్శకుడు లేకుండా, మార్గం అనుసరించడం కష్టం కావచ్చు.

ఒక అదృశ్య దేవునితో సంబంధాన్ని పెంచుకోవడం సాధ్యమని మీరు నమ్మవచ్చు, అయినా కూడా అది ఏ విధంగా సాధ్యం అని ఆశ్చర్యపోవచ్చు. ఆదివారం సంఘానికి వెళ్లడం, రక్షణకు సంబంధించిన ప్రార్థనలు చేయడం మరియు కొన్ని చెడు అలవాట్లను మానుకోవడం కంటే మరేదైనా ఉందా అని మీరు దేవుని తో మీ సంబంధాన్ని అంచనావేయవచ్చు మరియు ఆశ్చర్యపోవచ్చు. అవును, ఇంకా చాలా ఉంది, మరియు మీరు దేవునితో మీ సంబంధంలో మరింత లోతుగా వెళ్లవచ్చు.

# పాఠం 7

# మూడు ముఖ్యమైన అంశాలు

మూడు ముఖ్యమైన అంశాలలో బలమైన పునాదిని కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను యేసు వివరించాడు.

అయితే మీరు నన్ను "నేను చెప్పు మటల ప్రకారము మీరు చేయక ప్రభువా ప్రభువా, నన్ను పిలుచుట ఎందుకు? నా యొద్దకు వచ్చి, నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును ఎవని పోలియుండునో మీకు తెలియ జేతును. వాడు ఇల్లు కట్టవలెనని యుండి లోతుగా త్రవ్వి, బండమీద పునాది వేసినవాని పోలియుండుని. వరదవచ్చి ఆ యింటిమీద వడిగా కొట్టినను, అది బహుగా కట్టబడినందున దాని కదిలించకలేకపోయెను, అయితే నా మాటలు వినియు చేయనివాడు పునాది వేయక నేలమీద ఇల్లు కట్టిన వానిని పోలియుండును. ప్రవాహము దానిమీద వడిగా కొట్టగానే అది కూలి పడెను; ఆ యింటిపాటు గొప్పదని చెప్పెను (లూకా **6:46—49**).

## యేసు క్రీస్తును స్వీకరించడం

మొదటిగా, "నా యొద్దకు వచ్చి" అని చెప్పాడు, ఇది మనం ఎక్కడ కట్టుకోవాలి సూచిస్తుంది. యేసు మన పునాది అని బైబిలు స్పష్టంగా చెపుతుంది. .

వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసుక్రీస్తే. (**1** కొరింథీయులకు **3:11**)

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

__________

మీరు మీ పాపాలకు క్షమాపణ, మరియు యేసుక్రీస్తును ప్రభువుగా మరియు రక్షకునిగా మీ జీవితంలోనికి రమ్మని కోరిన సమయం జీవితంలో తప్పనిసరిగా ఉండి ఉండాలి. కేవలం అమెరికాలో పుట్టి సంఘానికి వెళ్లడం వల్ల క్రైస్తవులుగా మారరు. అందుకు పాపం నుండి పశ్చాత్తాపపడాలని, మరియు యేసుక్రీస్తు ద్వారా మీ జీవిత నియంత్రణను దేవునికి అప్పగించాలాని నిర్ణయించుకోవడం అవసరం.

తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. (యోహాను **1:12**)

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

__________

## క్రీస్తుతో అనుదిన సంబంధం

రెండవదిగా , లూకాలోని వాక్యభాగము, ''ఎవరైతే . . .నా మాటలు విని'' అంటే, మనం కట్టుకోవడానికి ఉపయోగించే ఉపకరణాలను సూచిస్తుంది, అవి దేవుని వాక్యం మరియు ప్రార్థన. మీరు క్రమం తప్పకుండా దేవుని వాక్యాన్ని చదవడం మరియు ధ్యానించడం, దేవుడు చెప్పేది నిజంగా వింటూ సమయాన్ని వెచ్చించాలాని నిర్ణయించుకోవాలి. దేవుని వాక్యం మరియు ప్రార్థన ద్వారా, మనం ఆయనను తెలుసుకుంటాము మరియు ఆయన ప్రేమను మరియు ఏ విధంగా సరిగ్గా జీవించాలో అర్థం చేసుకుంటాము.

నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను: ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కోసం తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసమువలన జీవించుచున్నాను. (గలతీయులు 2:20)

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

## దేవుని వాక్యాన్ని పాటించడం

మూడవదిగా, మనం బయట జీవించాలి లేదా దేవుని వాక్యానికి లోబడాలి. ''ఎవరైతే . . . నా మాటలు విని వాటి చొప్పున చేయువాడు '' అంటే, ఆయన దేవుని చిత్తం నెరవేర్చే వ్యక్తి గురించి వివరిస్తున్నాడు. వినడం మరియు చేయడం అనే ఈ ప్రక్రియ అంటే ఆయన వాక్యాన్ని పాటించడం లేదా జీవితానికి అన్వయించడం అని అర్థం.

మీరు క్షయ బీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయ బీజమునుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి. .... అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును. (1పేతురు 1:22–23)

మూడు అంశాలను మీ స్వంత మాటలలో వ్రాయండి.

1.____________________________________________________________________

______________________________________________________________________

2______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

3.______________________________________________________________________________

______________________________________________________________________________

మన ఉద్దేశాలను మరియు కార్యాలను నిరంతరం పరీక్షించుకోవడం చాలా ముఖ్యం అని లేఖనం చెపుతోంది.

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

మన మార్గములను పరిశోధించి తెలిసికొని మనము యెహోవాతట్టు తిరుగుదము. (విలాప. 3:40)

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

### స్వీయ పరీక్ష

ప్రార్థన మరియు ఆయన వాక్యాన్ని చదవడం మరియు దానిని అన్వయించడం వంటి రంగాలలో, మీరు దేవునితో మీ అనుదిన సంబంధాన్ని ఏ విధంగా నిర్వహిస్తారో వివరించండి. మీ ఆత్మీయ పునాది యొక్క నాణ్యతను మీరు ఏ విధంగా వివరిస్తారు?

### కార్యాచరణ ప్రణాళిక 1

ఈ సూత్రాలను నేర్చుకున్న తరువాత, ఒప్పుకోలు మరియు క్షమాపణ అడగడం అవసరమా? ఆయన తో ప్రతి రోజు ప్రారంభించేందుకు మీ ప్రార్థన మరియు సమర్పణను వ్రాయండి.

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

## యేసు ఒక బలమైన పునాది

లూకా 6:46-49లో యేసు ఉద్ఘాటించిన మూడు అంశాలను పరిశీలిద్దాం.

---

---

---

మీరు పాపి అని మరియు ఆ పాపాలకు చెల్లింపుగా క్రీస్తు సిలువపై మరణించాడని, ఆయన సమాధి చేయబడి, మూడవ రోజున తిరిగి లేచాడన్న సువార్త విషయంలో దేవునితో ఏకీభవించారా? (1 కొరింథీయులు 15:3-4)? _ అవును / కాదు

మీ పాపాలను క్షమించమని మీరు దేవుడిని అడిగారా మరియు మీ జీవితానికి ప్రభువుగా మరియు రక్షకుడిగా ఉండటానికి యేసును మీ హృదయంలోనికి ఆహ్వానించారా? అవును / కాదు

బలమైన పునాదిని కట్టుకొనుటకు ఇది మొదటి ముఖ్యమైన మెట్టు. మీరు దీనిని దాటవేయలేరు, ఎందుకంటే క్రీస్తు మన విశ్వాసానికి పునాది. మీకు ఇంకా నమ్మకం లేకపోతే, మీ జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుటకు, మరింత వివరణ కోసం, అనుబంధం B:ని పునఃసమీక్షించండి. అదేమనగా—యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును. (రోమా 10:9—10)

---

---

---

ఇటువంటి సాధారణ ప్రార్థనతో ఆయనను మీ హృదయంలోనికి ఆహ్వానించుటకు మీరు ఇప్పుడు ప్రార్థించవచ్చు:

ప్రభువైన యేసు, నేను పాపిని అని అంగీకరిస్తున్నాను మరియు క్షమాపణ పొందటానికి నేను నీ వద్దకు వస్తున్నాను. నా పాపానికి మూల్యం చెల్లించారనికి నీవు మరణించావని, మరియు సమాధి చేయబడి మూడవ రోజున మృతులలో నుండి తిరిగి లేచావని నేను నమ్ముతున్నాను. నీ త్యాగానికి ధన్యవాదములు. దయచేసి నా హృదయంలోనికి రమ్ము, నీ పరిశుద్ధాత్మతో నన్నునింపు మరియు నీ శిష్యుడిగా ఉండటానికి నాకు సహాయం చేయ్యి. నన్ను క్షమించి నా జీవితంలోనికి వచ్చినందుకు ధన్యవాదములు. నేను ఇప్పుడు దేవుని బిడ్డను మరియు నేను పరలోకానికి వెళ్తున్నందుకు ధన్యవాదములు. ఆమెన్.

# ప్రార్థన యొక్క ప్రాముఖ్యత

యేసుక్రీస్తుపై విశ్వాసం మీద మీ జీవితాన్ని నిర్మించుకోవాలని ఎంచుకున్న తరువాత, తదుపరి రెండు అంశాలు, ప్రాధాన్యతలను స్థాపించుట ద్వారా, క్రీస్తును అనుసరించడాన్ని సూచిస్తాయి. ప్రార్థన యొక్క ఆచరణను పరిశీలిద్దాం. ప్రార్థన అనేది, సాధారణంగా పరిస్థితులను మార్చడానికి దేవుని యొక్క శక్తిని చేర్చుకునే ప్రయత్నంగా విశ్వసించబడుతుంది, అయితే దేవుడు మనతో స్థిరమైన మానసిక సంబంధాన్ని కలిగి ఉండటానికి ఎక్కువ ఆసక్తిని కలిగి ఉంటాడు. ప్రార్థన అనేది ఆలోచన యొక్క ఒక ధర్మము, అయితే అంతకంటే ఎక్కువగా, ఇది మాట్లాడటం మరియు వినడం వంటి రెండింటినీ కలిగి ఉన్న దేవునితో సంభాషించే ఒక బహిరంగ మార్గం. అన్ని సమయాలలో అన్నింటి కోసం అందుబాటులో ఉంటాడని మీరు తెలుసుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడు.

దేనినిగూర్చియు చింతింపకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన మరియు విజ్ఞాపనల చేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియజేయుడి. (ఫిలిప్పీ 4:6)

___

___

___

దేవుడు తన ఉనికిని మరియు నిరంతర సంభాషణను స్థిరమైన అవగాహనను కలిగియుండాలని కోరుకుంటాడు మరియు మీరు ప్రతిరోజు ఆయన తో నిశ్శబ్దంగా, ఏకాంత సమయాన్ని గడపాలని కూడా ఆయన కోరుకుంటాడు. కీర్తన 5:3లో, " యెహోవా, ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును; ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్దముచేసి కాచియుందును" అని దావీదు చెప్పాడు.

ప్రార్థన మరియు బైబిలు అధ్యయనం క్రైస్తవ జీవితంలో ఎదుగుదలకు అవసరమైన అంశాలు. ఈ అధ్యయనం మరియు సంభాషణా సమయాన్ని తరచుగా ధ్యానం అని సూచిస్తారు. వ్రాయబడిన వాక్యానికి మించి నిజంగా నిమగ్నమై ఉండటానికి, విశ్వాసం అని పిలువబడే ఊహాగానం యొక్క ఒక అంశం అవసరం, అంటే మనం చూడలేనప్పటికీ నమ్మడం. యోహాను 20:29లో, యేసు ఇలా అన్నాడు, "మీరు నన్ను చూచి నమ్మితిరి, చూడక నమ్మినవారు ధన్యులు." అని యేసు చెప్పాడు.

## మత్తయి 6:9–13లో, ప్రభువు ప్రార్థన అని పిలువబడే ప్రార్థన, యేసు స్వయంగా ఎలా ప్రార్థించాడో మరియు ప్రార్థనలో పరిగణించవలసిన కొన్ని ప్రాథమిక అంశాలను వెల్లడించాడు.

ప్రభువు ప్రార్థనలోని అంశాలచే ప్రేరేపించబడిన హృదయపూర్వక సంభాషణ యొక్క సరళతను అర్థం చేసుకోవడంలో మీకు సహాయపడటానికి క్రింది ప్రార్థన ఒక ఉదాహరణ మరియు మీ ధ్యానం సమయాన్ని ప్రారంభించడానికి ఉపయోగించవచ్చు.

ప్రభువైన యేసు, నీవు నాకు దగ్గరగా ఉండాలని కోరుకున్నందుకు, నాతో సమయం గడపాలని కోరుకున్నందుకు నేను నీకు ధన్యవాదములు మరియు నిన్ను స్తుతిస్తున్నాను. నీ ప్రేమ మరియు విశ్వసనీయతకు నేను మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను మరియు సృష్టికర్త, మరియు అన్నింటిని కాపాడే దేవుడవైన నిన్ను నేను స్తుతిస్తున్నాను. ఈరోజు విధేయతతో నడుచుకోవడానికి, నా జీవిత భాగస్వామిని మరియు పిల్లలను ప్రేమించటానికి మరియు నీ వాక్యానుసారం వారిని సంరక్షించడానికి, నేను కృపను దయచేయమని అడుగుతున్నాను. ఈరోజు నన్ను బాధపెట్టిన ఎవరినైనా క్షమించడానికి నాకు సహాయం చెయ్యి మరియు నేను నీకు ప్రాతినిధ్యం వహించడంలో విఫలమైనప్పుడు క్షమాపణ అడగే కృపను నాకు ఇవ్వు. మరియు, యేసు, ఈ ఉదయం నీ వాక్యాన్ని గ్రహించుటకు దయచేసి నా హృదయాన్ని తెరువుము. నేను నిన్ను అర్థం చేసుకొనుటకు , నిన్ను మరింత తెలుసుకొనుటకు మరియు నీ యెడల విధేయతతో ఉందులాగున నాకు కృపను ఇమ్మని అడుగుతున్నాను. ఆమెన్.

మీ ధ్యానం సమయాన్ని బహుశా ఇటివంటి ప్రార్థనతో ప్రారంభించడం చాలా ముఖ్యం. వ్రాసుకుని సిద్ధపడిన ప్రార్థనలను ఉపయోగించడానికి మీరు శోదించబడవచ్చు, అయితే దేవుని గొప్ప కోరిక మీతో మాట్లాడటమే. మెట్టుకు, మీ హృదయంలో ఏమి ఉందో

ఆయనకు ముందుగానే తెలుసు మరియు మీరు ఏమి చేసినప్పటికీ మిమ్మలను ప్రేమిస్తాడు. రోమా 5:8, "దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కోసం చెనిపోయెను " అని చెపుతుంది. మీరు ప్రతిరోజూ దేవునితో సమయం గడుపుతున్నప్పుడు, మీరు ఆయన ప్రేమలో సుఖంగా ఉండడం ప్రారంభిస్తారు మరియు ప్రార్థించడం ప్రతిదాని గురించి "ఆయనతో మాట్లాడటం" అవుతుంది.

## కార్యాచరణ ప్రణాళిక 2

'' దేవునితో సన్నిహితమైన, బహిరంగ ప్రార్థన జీవితాన్ని అభివృద్ధి చేయడంలో సహాయం కోసం అడుగుతూ, ఒక ప్రార్థనను వ్రాయండి. క్రీస్తుపై విశ్వాసం ద్వారా మాత్రమే మనకు తండ్రి వద్దకు ప్రవేశం లభిస్తుందని జ్ఞాపకం ఉంచుకోండి. యోహాను 14:6లో, ''నేనే మార్గమును, సత్యమును, జీవమును. నా ద్వారా తప్ప ఎవరూ తండ్రి వద్దకు రాలేరు.'' అని యేసు చెప్పాడు.

ఎఫెసీయుల కోసం పౌలు చేసిన ఈ ప్రార్థనను చదవండి. సర్వనామాలు, మీకు వ్యక్తిగతంగా ఉండేలా మార్చబడ్డాయి. ఖాళీ లైన్ కనిపించే చోట మీ పేరును వ్రాయుట ద్వారా దానిని మరింత వ్యక్తిగతంగా చేయండి.

ఈ హేతువు చేతపరలోకమందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఈ తండ్రినిబట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి ఎదుట [ ] అను నేను, మోకాళ్లూని, [ నా ] అంతరంగ పురుషునియందు శక్తికలిగి అయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు [ నా హృదయములో ] విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యముచొప్పున [ నాకు ] దయచేయవలెననియు, [నేను] దేవుని సంపూర్ణతయందు పూర్ణుడగునట్లుగా, ప్రేమయందు వేరు సారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవాడను కావలెనని ప్రార్థించుచున్నాను. [ నాలో ] కార్యసాధకమైన తన శక్తి చొప్పున [ నేను ] అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తి గల దేవునికి, క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక. ఆమెన్. (ఎఫెసీయులు 3:14-21)

పౌలు, తన ప్రార్థనలో చేర్చిన ప్రత్యేక అభ్యర్థనలు లేదా ప్రశంసలను జాబితా చేయండి.

ఈ ప్రార్థనను వ్యక్తిగతీకరించడంతో పాటు, మీ జీవిత భాగస్వామి మరియు పిల్లలు మరియు ఇతర ప్రియమైన వారి పేర్లను చేర్చడం ద్వారా వారి జీవితాలలోకి ఈ విషయాలను ప్రార్థించడానికి మీరు దీనిని క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు.

దేవుడు ఒక సంబంధాన్ని కోరుకుంటున్నాడు, దానికి మీరు సువార్తను విశ్వసించాలాని మరియు ప్రభువు మరియు రక్షకునిగా మీ జీవితాన్ని యేసుకు అప్పగించాలాని మరియు ప్రార్థన మరియు ఆయన వాక్యాన్ని చదవడానికి సమయాన్ని కేటాయించాలాని ఎంచుకోవాలి. క్రైస్తవ జీవితాన్ని గడపడం, కొన్నిసార్లు "క్రీస్తులో స్థిరంగా ఉండటం" అని పిలుస్తారు, దేవుని వాక్యాన్ని చదవడం మరియు ధ్యానించడం ద్వారా దేవుడు చెప్పింది వినడం. మత్తయి 4:4లో "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని, దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాటవలనను బ్రతుకును" అని యేసు చెప్పాడు. మీ పాస్టర్ ఒక అసాధారణమైన ఉపన్యాసకుడు కావచ్చు, అయితే ఆదివారం సందేశంతో మాత్రమే వారం రోజులు జీవించడం ఆత్మీయ బలహీనతకు దారి తీస్తుంది.

అనేక మంది క్రైస్తవులు ఆత్మీయ శక్తిని త్వరగా పొందడానికి బాత్రూంలో లేదా మంచం పక్కన డైలీ బ్రెడ్ వంటి రోజువారీ ధ్యానించే బూక్లెట్స్ ను ఉంచుతారు. వారు దానిని తీసి, కొద్దిగా చదివి, వారు ఆ రోజుకు తమ పని ముగించామని అనుకుంటారు. అయితే, ఇలాంటి త్వరిత భోజనం వెంటనే ఆరిగిపోతుంది అలాగే మనం చదివిన జ్ఞాపకశక్తి కూడా మాయమౌతుంది. మన సంస్కృతిలో మనకు బహుగా ధ్యానించుటకు సహాయం చేయడానికి చాలా సాధనాలు ఉన్నాయి, తరచుగా దేవునితో మన అనుదిన సమయంలలో భాగమవుతాయి. ఏకాగ్రతతో కూడిన అధ్యయనం, ధ్యానం మరియు ప్రార్థనలతో సహా మనం దేవునితో ఒంటరిగా రోజువారీ సమయాన్ని చురుకుగా కొనసాగించకపోతే, అప్పుడు మనం త్వరిత భోజనం కోవలోనికి రావడానికి ఆస్కారం వుంది, ఇది తప్పనిసరిగా ఆత్మీయ ఆనారోగ్యానికి దారి తీస్తుంది.

## లోతుగా తవ్వు

ఈ క్రింది వచనాలను అధ్యయనం చేసి, వాక్యాన్ని చదివేటప్పుడు మరియు దేవుని నుండి జ్ఞానాన్ని కోరుకునేటప్పుడు మనం కలిగి ఉండవలసిన వైఖరి గురించి అవి ఏమి చెపుతున్నాయో వ్రాయండి.

జ్ఞానుల చెవి తెలివిని వెదకును
వివేకముగల మనస్సు తెలివిని సంపాదించును. (సామెతలు 18:15)
సత్యమును అమ్మివేయక దాని కొని యుంచుకొనుము
జ్ఞానమును ఉపదేశమును వివేకమును కొని యుంచుకొనుము. (సామెతలు 23:23)

మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకమునుగలవారును, ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై, ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టునట్లు, ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెననియు, (కొలస్సయులకు **1:10**)

---

---

---

త్వరిత అధ్యయనాన్ని నివారించడానికి, దేవుని వాక్యాన్ని ధ్యానించే అలవాటును పెంపొందించుకోండి. ధ్యానం అనే పదానిని విన్నప్పుడు అనేక మంది హిందూ ప్రార్థనల గురించి ఆలోచిస్తారు, అయితే ఇది బైబిలు యొక్క దేవుడు ఉపయోగించే పదం. ధ్యానం అనేది పదాలు లేకుండా దేవునితో సంభాషించే ఒక పద్ధతి. . మనం చదువుతున్నదానిని ధ్యానించడం ఆపివేసినప్పుడు, దేవుడు చెప్పే దాని గురించి మన ఆలోచనలలో ప్స్పందించే విధంగా వినడం అనే నైపుణ్యాన్ని మనం పెంపొందించుకుంటాము. దేవుని ముందు “నిశ్చలంగా ఉండు” అని బైబిలు చెపుతుంది, తద్వారా ఆయన మనతో సంభాషిస్తాడు.

నీ ఆజ్ఞలను నేను ధ్యానించెదను నీ త్రోవలను మన్నించెదను. (కీర్తనలు **119:15**)

**లోతుగా తవ్వండి**

ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు. (యెహోషువ **1:8**)

**వాస్తవ అంశం**

ధ్యానం చేయండి-బైబిలు ప్రపంచంలో, ధ్యానం నిశ్శబ్ద అభ్యాసం కాదు. సగం బిగ్గరగా చదవడం లేదా ఒకరితో ఒకరు సంభాషించడం, వచనంతో సంభాషించడం వంటి నెమ్మదైన శబ్దాలను మూలుగులు, ఉచ్చరించడం లేదా కేకలు వేయడం దీని అర్థం. నీటిలో నానబెట్టిన టీ సంచి ద్రవంలోకి చొచ్చుకొని పోవునట్లుగా, లేఖనాలను ధ్యానించడం మన మనస్సులలోనికి చొచ్చుకొని వెళ్తుంది.

---

---

---

దేవుడు యెహోషువకు ఏమి చేయమని చెప్పాడో మరియు అది దేవునికి మరియు యెహోషువా విజయానికి ఎందుకు చాలా ముఖ్యమైనదో గుర్తించండి,మీరుమీవివాహంలో"మంచివిజయం"పొందాలనుకుంటున్నారా?అవును/కాదు

ఈ వచన భాగం మీకేమి అర్థమయిందో వివరించండి. దీనిని హృదయపూర్వకంగా తీసుకొని, ఈ విధంగా జీవించడం మీ వివాహాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

---

---

---

దుష్టుల ఆలోచనచొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును అతడు చేయునదంతయు సఫలమగును. (కీర్తనలు **1:1—3**)

# పాఠం 8

# దేవుడు మీ ఆప్యాయతను కోరుకుంటున్నాడు

పిల్లలు యవ్వన దశలో ఉన్నప్పుడు, తల్లి మరియు తండ్రిపై ఆధారపడటం, లేక మరొకరి సంరక్షణలో వదిలివేయబడినప్పుడు వారికి అసౌకర్యంగా లేదా భయపడేలా చేయవచ్చు. అమ్మ లేదా నాన్న తిరిగి వచ్చినప్పుడు, గొప్ప ఆప్యాయత మరియు సంతోషం ఉంటుంది. కాలక్రమేణా, ఆరోగ్యకరమైన తల్లిదండ్రుల-పిల్లల సంబంధం లోతైన మరియు పరస్పరం సంతోషకరమైన ప్రేమను ఉత్పత్తి చేస్తుంది. పిల్లలు పరిపక్వం చెందుతున్నప్పుడు, వారు మరింత స్వతంత్రంగా మారతారు మరియు ఈ కలయికల పట్ల ఉత్సాహం తగ్గుతూ వస్తుంది. బహుశా "హాయ్ అమ్మా" లేదా "హాయ్ నాన్న" వంటి సాధారణ గ్రీటింగ్ చేయడం అతిశయోక్తి కాకపోవచ్చు. ఈ కలయికలలో, తల్లిదండ్రుల ఉనికిని సాదరంగా ఆహ్వానిస్తారు లేదా అస్సలు అంగీకరించరు.

మనం ప్రభువుతో కూడా అదే పని చేయవచ్చు. మనము మొదట క్రీస్తునొద్దకు వచ్చినప్పుడు, ప్రార్థించుటకు మరియు వాక్యములోనికి ప్రవేశించుటకు వేచియుండలేము. మనం దానిని చదివినప్పుడు, దేవుడు మన హృదయాలతో సరిగ్గా మాట్లాడుతున్నట్లు మనకు అనిపిస్తుంది. తరచుగా మనము అద్భుతమైన భావోద్వేగాలను అనుభవిస్తాము మరియు స్నేహితులు మరియు ప్రియమైనవారితో మన శుభవార్తలను కూడా పంచుకుంటాము. ఇతర ఆసక్తుల కంటే దేవుని వాక్యానికి రెండవ స్థానం ఇచ్చినట్టి , దేవునితో మన సమయం కంటే జీవిత వ్యాపారం చాలా ముఖ్యమైనట్టి మానసిక స్థితిలో పడకుండా జాగ్రత్త వహించండి.

మనం జాగరూకతతో లేకుంటే, మన వైఖరులు "అవును, అవును, మత్తయి సువార్తను మరల చదువుతున్నాను. చదివాను, అద యిపోయింది." అన్నటుగా మారె అవకాశం వుంది. మరియు "నాన్న వచ్చాడు!" అనే సంతోషకరమైన వైఖరిని కోల్పోతాము. ఇటువంటి మానసిక స్థితిలో మనం ఉండలేము. రోమా 8:15లో "అబ్బా, తండ్రీ" అని పిలిచినట్టుగా, మనం "నాన్న" అని పిలవాలని కోరుకునే దేవునితో అతి పరిశుద్ధ స్థలము లోనికి ప్రవేశించే విశేషాధికారం మనకు ఉంది. ఆయన అద్భుతమైన సత్యాలను మరియు ఆయనకు మనము ఎంత అద్భుతమైన మరియు ముఖ్యమైన వారమో అయన మనకు మృదువుగా చెవిలో చెప్తాడు. .

## స్వీయ పరీక్ష 1

సజీవుడైన దేవున మీతో మాట్లాడాలనే ఉత్సాహంతో ఎప్పుడు నిశ్శబ్దంగా కూర్చున్నారు?

యేసు సిలువపై తన ఆత్మను విడిచిపెట్టిన తరువాత, బైబిలలో నమోదు చేయబడిన మొదటి సంఘటన ఏమిటంటే, అతి పరిశుద్ధస్థలము అని పిలవబడే ఆలయ గది ప్రవేశ ద్వారాన్ని కప్పి ఉన్న తెర పైనుండి క్రిందివరకు చినిగిపోవడం (మత్తయి 27:51) . lఅనగా, క్రీస్తు యొక్క సిలువ బలిదానం, దేవుని నుండి మన ఎడబాటును సమాప్తం చేసిందని దీని అర్థం. అంతకు ముందు, ప్రధాన యాజకుడు మాత్రమే సంవత్సరాని కొక్కసారి, బలిపశువు రక్తంతో అతి పరిశుద్ధస్థలము లోనికి ప్రవేశించేవాడు. . మన విమోచన కోసం క్రీస్తు తన సవంత

రక్తాన్ని అర్పించినప్పుడు గొప్ప మూల్యం చెల్లించబడింది. హెబ్రీయులు 10:19 లో, ''కాబట్టి సహోదరులారా, అయన రక్తము వలన పరిశుద్ధ స్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది.'' అని చెపుతుంది. యేసు మరణము పాపపు శక్తిని ఓడించడానికే కాదు గాని, తండ్రికి మనతో సన్నిహిత సహవాసం కోసం ఒక మార్గాన్నికొనుగోలు చేయడానికే అని మనకు హామీ ఇస్తుంది. మనము "అంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేయకూడదు. " (హెబ్రీయులు 2:3).

---

---

---

మీకు పెరిగిన పిల్లలు ఉంటే, వారు మీతో సమయం గడపాలనుకున్నప్పుడు మీరు ఎంత ధన్యులు? దేవుడు వేరుగా ఉన్నాడని మీరు అనుకుంటున్నారా? మనము, "నాన్న, ఇది మీ సమయం, నాది మరియు మీది, ఇప్పుడే, నేను ఇంక దేనినీ మన మధ్యలోనికి రానివ్వను, దేవా, నేను దీనిని పదిలపరుస్తాను" అని చెప్పినప్పుడు అయన ఎంతో సంతోషిస్తాడు.

దేవుని కోసం సమయాన్ని కేటాయించడానికి మనం ఈ సమర్పణను చేసినప్పుడు, ఆటంకాలు తొలగిపోతాయి అనిపిస్తుంది. ఆలా చేయకపోతే, కుటుంబం మరియు ఫోన్‌ల నుండి అంతరాయాలు, పనిలో సమస్య, బిల్లులు, మీ జీవిత భాగస్వామి, మీ పిల్లలు మొదలైన ఆలోచనలతో మనస్సు పరిపరి విధాల ఆలోచనలతో సతమవుతుంది. అనేక సార్లు సాతాను ఇటటువంటి పరధ్యానాలను పంపిస్తుంది, ఎందుకంటే, మన స్థిరమైన పునాది, మన విశ్వాసం యొక్క బలం, మనలోంచిగాని, లేక తండ్రి, తల్లి లేక భాగస్వామి యెడల మంచి చేయుట ద్వారా రావు, అయితే కేవలం క్రీస్తుతో మన యొక్క సంబంధము ద్వారానే వస్తాయి, అని సాతానుకు తెలుసు. సమస్త మంచితనము ఈ సంబంధము ద్వారానే వస్తుంది.

## లోతుగా తవ్వండి

మనం చేస్తున్న యుద్ధం గురించి మరియు మనం ఏమి చేయాలో ఈ వచనాలు ఏమి చెపుతున్నాయో వివరించండి.

**మేము శరీరధారులమై నడుచు కొనుచున్నను శరీరప్రకారము యుద్ధముచేయము. మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి. మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపెట్టి (2 కొరింథీయులకు 10:3–5)**

---

---

యేసు తన శిష్యులకు విత్తువాని యొక్క ఉపమానాన్ని వివరించినప్పుడు (మార్కు 4:13-20), సాతాను వ్యూహం గురించి వారు తెలుసుకోవాలని ఆయన కోరుకున్నాడు. ఈ లేఖన భాగం, మీ సమయాన్ని వాక్యంతో ఏ విధంగా సంబంధం కలిగి ఉంది? యుద్ధం అంటే ఏమిటి?

**త్రోవప్రక్క నుండువారెవరనగా, వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్య మెత్తికొనిపోవును. (మార్కు4:15)**

పౌలు 2 కొరింథీయులు 11:3 ను వ్రాసినప్పుడు, ఆయన  ఆదికాండము 3 ను ప్రస్తావించాడు, ఇది హవ్వ సాతాను అబద్ధాలను విని‌నందువలన పాపం ప్రపంచంలోనికి ఏ విధంగా ప్రవేశించిందో వివరిస్తుంది. అదే విధంగా కొత్త విశ్వాసుల మనస్సులను, క్రీస్తుతో వారి సంబంధాన్ని కలిగి ఉన్న సరళత (స్వచ్ఛత, చిత్తశుద్ధి లేదా ''హృదయం యొక్క ఏకాగ్రత'') నుండి సాతాను ఎక్కడ చెడగొడతాడో అంటే (పాడుచేయడం, అణిచివేయడం లేదా నాశనం చేయడం) అని పౌలు భయపడ్డాడు.
**సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను.** (**2 కొరింథీయులకు** 11:3)

హవ్వ సాతాను కుటిలత్వం (మోసపూరిత చాకచక్యం) ద్వారా మోసగించబడింది (తప్పిదములోనికి దారితీసింది) తద్వారా ఆమె ఒక అబద్ధాన్ని నిజం అని నమ్మింది. సాతాను యొక్క ప్రణాళిక ఎప్పుడూ ఒకేలా ఉంటుంది.

## స్వీయ పరీక్ష 2

మీతో సన్నిహిత సంబంధంలో ఉండాలనే దేవుని కోరిక గురించి మీరు ఏ అబద్ధాలను విశ్వసించారు?

మీ ధ్యానాలను ఆరంభించేముందు లేదా చేస్తున్నప్పుడు వచ్చే కొన్ని సాధారణ ఆలోచనలను జాబితా చేయండి మరియు వాటిని ఎదుర్కోవడానికి దేవుని సహాయం కోసం అడగండి.

సాతానును ప్రతిదానికీ నిందించలేము. కొన్నిసార్లు మనలో తప్పు ఉంటుంది. యేసు తోటలో ప్రార్థిస్తున్నప్పుడు, ఆయన  సిలువకు వేదనతో సిద్ధమౌతుండగా, ఆయన  శిష్యులు ఆయనతో ప్రార్థించాల్సిన సమయంలో నిద్రపోయారు. శరీర బలహీనత గురించి యేసు వారిని హెచ్చరించాడు.

**మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థనచేయుడి; ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనము** (**మత్తయి** 26:41)

మన కివ్వబడిన ''మేల్కొని ప్రార్థించండి'' అన్న యేసు యొక్క ఆజ్ఞ, - మనం శోధనకు మరియు మన సోమరితనానికి గురికాకుండా ఉండుటకు - అన్నది మన మంచి కోసమే. నాకు ఆలా అనిపించుటలేదు, నేను అలసి పోయాను, నేను పట్టించుకోను లేదా సమయం లేదు,

వంటి ఆలోచనలకు వ్యతిరేకంగా పోరాడటానికి ప్రార్థన అనేది ఒక అవసరమైన క్రమశిక్షణ. నిర్వివాదమైన ప్రాధాన్యతలతో ప్రభువుని అన్వేషిస్తే, అవి ఆత్మ సంతృప్తిని భర్తీ చేస్తాయి.

## లోతుగా తవ్వండి

ఈ వాక్యాలు మీకు ఏమి సూచిస్తున్నాయో వివరించండి.
నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అప వాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. (1 పేతురు 5:8)

______________________________________________

______________________________________________

మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. (ఎఫెసీయులకు 6:11)

______________________________________________

______________________________________________

______________________________________________

భర్త లేదా భార్యగా పరిచర్య చేసే శక్తితో సహా మీ విజయమంతా క్రీస్తుతో నిరంతర సంబంధం నుండి వస్తుంది. మార్కు 4:34 ఇలా చెపుతోంది, "వారు ఒంటరిగా ఉన్నప్పుడు, ఆయన తన శిష్యులకు అన్ని సంగతులు వివరించాడు. " అనుదిన ధ్యానాలు మరియు ప్రార్థనలలో యేసుతో సమయం గడపడం వల్ల మనకు పవిత్ర గ్రంథం నుండి గొప్ప అంతర్దృష్టి మరియు అవగాహన, అలాగే మన వివాహాలకు అవసరమైన శక్తి మరియు జ్ఞానం లభిస్తుంది.

దేవుడు మనలో ప్రతి ఒక్కరినీ ఒకేలా ప్రేమిస్తాడు మరియు మనతో సంభాషించాలాని ఆయన కోరుకుంటాడు. మీరు ఎదుర్కొనే ప్రతి పరిస్థితిని వివరించే వివాహ పుస్తకం ఏదీ వ్రాయబడలేదు. మన గొప్ప అవసరం మన సమస్యలకు పరిష్కారాలు మాత్రమే కాదు, మన హృదయం యొక్క అంతర్గత పరివర్తనను దేవుడు మాత్రమే మన కోసం సాధించగలడు. అందుకే మనం ప్రతిరోజూ అయన వాక్యాన్ని అర్థం చేసికొనుటకు మరియు మార్గదర్శకాని కోసం మనము అయనపై ఆధారపడాలి అని అయన కోరుకుంటున్నాడు.
శిష్యులు యేసు బోధను అర్థం చేసుకోలేనప్పుడు వారి వైఖరిని గమనించండి. వాళ్ళు ఏం చేశారు?

______________________________________________

______________________________________________

______________________________________________

## లోతుగా తవ్వండి

## శిష్యులు యేసు బోధను అర్థం చేసుకోలేనప్పుడు వారి వైఖరిని గమనించండి. వాళ్లు ఏం చేశారు?

అప్పుడు యేసు జనసమూహములను పంపివేసి, యింటిలోనికి వెళ్లగా, ఆయన శిష్యులు ఆయన వద్దకు వచ్చి, ''పొలము లోని గురుగులను గూర్చిన ఉపమానాన్ని మాకు తెలియజెప్పుము'' అని అన్నారు. (మత్తయి 13.36)

---

---

---

మనము తన వద్దకు రావాలని దేవుడు ఎల్లప్పుడూ ఎదురుచూస్తూ ఉంటాడు, మనం జీవితాన్ని ఎదుర్కోవటానికి అవసరమైన జ్ఞానాన్ని వెతకాలని కోరుకుంటాడు. ఇది తెలిసి, సజీవుడైన దేవునితో సమయం గడపలేనంత బిజీగా ఏ విధంగా ఉండగలం? స్వతంత్రంగా తయారవ్వడం లేదా దేవుని మంచితనాన్ని తేలికగా తీసుకునే మన ధోరణులకు వ్యతిరేకంగా కాపాడుకోవడాన్ని నిరంతరం మన మనస్సులో ఉంచుకోవాలి.

దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము. (2 తిమోతి 2:15 )

---

---

---

దేవుడు తన వాక్యంలో సమయాన్ని గడపడానికి శ్రద్ధగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్తున్నాడు , కాబట్టి మనం "సూటిగా గ్రహించవచ్చు" లేదా సరైన వివరణకు రావచ్చు.

మీ అనుదిన ఆరాధనా సమయానికి మీరు మీకు ఏ స్థాయి ఇస్తారు?

ఇక్కడ సిగ్గుపడడం అనే పదానికి దేవుని అర్థం ఏమిటని మీరు అనుకుంటున్నారు?

### కార్యాచరణ ప్రణాళిక 1

తిమోతి పత్రిక నుండి ఈ వాక్యాన్ని ధ్యానించండి. ఆయన సూచనలను అనుసరించడానికి నిర్దిష్ట సహాయాన్ని కోరుతూ, ప్రభువుకు ప్రార్థన రాయండి. ఈ వాక్యంలోని ఉపదేశాన్ని గుర్తించండి.

అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. (2 పేతురు 1:10)

**వాస్తవ అంశం**

అధ్యయనం (తప్పనిసరి క్రియ)-చేయవలసిన మరియు కొనసాగించవలసిన ఆజ్ఞ. ఒక అత్యుత్సాహమైన పట్టుదల, శ్రద్ధగా ఉండటం, ఒకరి ఉత్తమమైన పనిని చేయడానికి ప్రతి ప్రయత్నం చేయడం, లక్ష్యాన్ని సాధించడంలో ఆసక్తిగా మరియు ఉత్సాహంగా ఉండటం.

సరిగ్గా విభజించడం-వడ్రంగి లేదా తాపీపనిలో లేదా ఒకదానితో ఒకటి కుట్టడానికి గుడ్డ ముక్కను కత్తిరించే విధంగా నేరుగా కత్తిరించే ఆలోచన.

**విధేయత అంటే కార్యాచరణ.**

జీవితానికి బలమైన పునాదిని నిర్మించడానికి అవసరమైన మూడవ అంశం విధేయత, లేదా దేవుని సత్యం మరియు బయలు పరచబడిన చిత్తానికి అనుగుణంగా వ్యవహరించాలానే నిర్ణయం.

నా యొద్దకు వచ్చి, నా మాటలు విని వాటిచొప్పునచేయు ప్రతివాడును ఎవని పోలియుండునో మీకు తెలియ జేతును. వాడు ఇల్లు కట్టవలెనని యుండి లోతుగా త్రవ్వి, బండమీద పునాది వేసినవాని పోలియుండును. వరదవచ్చి ప్రవాహము ఆ యింటిమీద వడిగా కొట్టినను, అది బాగుగా కట్టబడినందున దాని కదలింపలేకపోయెను. (లూకా6:47—48)

మనం బైబిల్‌ను దేవుని వాక్యముగా పరిగణించాలి. పాత నిబంధన కాలంలో, యూదులు దేవుని పేరును ఉచ్చరించుటకు ధైర్యము చేయలేనంతగా, చాలా పవిత్రంగా భావించారు. యేసు సిలువ త్యాగం ద్వారా చూపబడిన దేవుని కృప, మనల్ని నిర్దోషులుగా ప్రకటించి, పరలోకంలో ఉన్న తండ్రికి మరియు బోధకుడిగా మరియు మార్గదర్శిగా పరిశుద్ధాత్మ యొక్క అంతర్లీన ఉనికిని మనకు అందించట ద్వారా, మనం ఎంత అపురూపంగా ఆశీర్వదించబడ్డామో మనం గ్రహించాలి. ఆయన చిత్తాన్ని చేయాలనే కోరిక మరియు కృతజ్ఞత మరియు విధేయతతో స్పందించడం మీ వంతు. మీరు దేవుని వాక్యాన్ని ఏవో సలహాలుగా తీసుకున్నట్టయితే, మీరు మీకు నచ్చిందేదో పట్టుకొని ఎంచుకుంటారు. అది మీ జీవితానికి బలహీనమైన పునాది అవుతుంది. .

## వాస్తవ అంశం

**త్యజించు - తిరస్కరించుట. ప్రతిరోజూ మన ప్రాధాన్యతలను దేవుని వాక్యానికి సమలేఖనం చేయడానికి, అది మనపై ఆయన చిత్తాన్ని ఉంచుతుంది**

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

______________________

మీలో తనకు కలిగిన దంతయు విడిచి పెట్టనివాడు నా శిష్యుడు కానేరడు. (లూకా 14:33)

చాలామంది యేసు బోధను అనుసరించడం చాలా కష్టంగా భావించారు, కాబట్టి వారు దేవుని నుండి దూరంగా వెళ్ళిపోయారు. ఈ పాఠాలలోని సూచనలు, మీరు ప్రస్తుతము చేసే కార్యాలకు విరుద్ధముగా ఉందవచు.
కొన్ని కష్టంగా అనిపించవచ్చు, అయితే దేవుని కృప, ఆయన చిత్తాన్నిజరిగించడానికి మీకు సహకరిస్తుంది. జ్ఞానం మరియు బలం కోసం మనం దేవునిపై ఆధారపడతామనే సత్యాన్ని మన శరీరం ఇష్టపడదు.

**అప్పటినుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుకతీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు. కాబట్టి యేసు—మీరు కూడ వెళ్లిపోవలెనని యున్నారా? అని పండ్రెండుమందిని అడుగగా** (**యోహాను 6:66—67**)

## కార్యాచరణ ప్రణాళిక 1

కృప మరియు శక్తి కోసం ఆయనపై ఆధారపడాలన్న కోరిక మరియు భర్త లేదా భార్యగా ఆయన సూచనలను అనుసరిస్తామని, దేవునికి ఒక సమర్పణను వ్రాయండి.

---

---

---

దేవుని తరువాత, మీ ఆలోచనలలో, ఆప్యాయతాలలో, కార్యాలలో మీ కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలి, అని దేవుడు మన ప్రాధాన్యతల గురించి తన హృదయాన్ని పంచుకున్నాడు. సముచితంగా పరిచర్య చేయడానికి ఇది అవసరం. చాలా గృహాలు సరియైన పద్ధతిలో లేవు. ప్రజలు విశ్రాంతి, పని లేదా సంఘంలో కూడా సేవ గురించి ఎక్కువ శ్రద్ధ చూపుతారు. ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది. అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషు డును, మితానుభవుడును, స్వస్థబుద్ధిగలవాడును, మర్యా దస్థుడును, అతిథిప్రియుడును, బోధింపతగినవాడునైయుండి, మద్యపానియు కొట్టువాడునుకాక, సాత్వి కుడును, జగడమాడనివాడును, ధనాపేక్షలేనివాడునై, సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను. ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును? అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటివారిచేత మంచి సాక్ష్యము పొందిన వాడైయుండవలెను. ఆలాగుననే పరిచారకులు మాన్యులై యుండి, ద్విమనస్కులును, మిగుల మద్యపానాసక్తులును, దుర్లాభము న పేక్షించువారునైయుండక విశ్వాసమర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను. మరియు వారు మొదట పరీక్షింపబడవలెను; తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును. అటువలె పరిచర్యచేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పనివారును, మితాను భవముగలవారును, అన్ని విషయములలో నమ్మకమైనవారునై యుండవలెను. పరిచారకులు ఏకపత్నీ పురుషులును, తమ పిల్లలను తమ యింటివారిని బాగుగా ఏలువారునై యుండవలెను. పరిచారకులై యుండి ఆ పనిని బాగుగా నెరవేర్చినవారు మంచి పదవిని సంపాదించుకొని క్రీస్తుయేసునందలి విశ్వాసమందు బహు ధైర్యముగలవారగుదురు. (**1 తిమోతి 3:1—13**)

ఈ భాగానికి సంబంధించి ఒక రచయిత ఇలా అన్నాడు, "నాయకుడు ఇంటిలో పొందిన అనుభవం సంఘంలో ఆయన పాత్ర పట్ల సున్నితమైన కరుణను పెంపొందిస్తుందని పౌలు సూచించాడు." నిర్వహించండి అనే క్రియాత్మక పదం 4లో కనిపించింది. ఇంటిలో సరైన నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, సంఘంలో వాటిని ఉపయోగించడానికి ఒక అవసరం.

# స్వీయ పరీక్ష 3

దేవుని దృష్టిలో అర్హత సాధించే ముందు పాస్టర్ తన కుటుంబాన్ని క్రమబద్ధీకరించాలి, తద్వారా ఆయన సంఘానికి అద్భుతమైన ఉదాహరణగా ఉండగలడు. మీరు స్పష్టమైన వివాహం మరియు కుటుంబ సమస్యలతో ఉన్న పాస్టర్‌ను ఎదుర్కొన్నట్లయితే మరియు ఆయన తన భార్య లేదా పిల్లలను సరిగ్గా పట్టించుకోలేదని గమనించినట్లయితే, మీరు ఆయన ని మరియు ఆయన నాయకత్వాన్ని గౌరవిస్తారా? ఎందుకు?

**ఎట్లనగా యెహోవా అబ్రాహామునుగూర్చి చెప్పినది ఆయన కి కలుగ జేయునట్లు తన తరువాత తన పిల్లలును తన యింటివారును నీతి న్యాయములు జరిగించుచు, యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారికాజ్ఞాపించినట్లు నేనతని నెరిగియున్నానని.** (**ఆదికాండము 18:19**)

---

---

---

కుటుంబం పట్ల దేవుని యొక్క దృక్పథానికి అదొక అద్భుతమైన ఉదాహరణ. భర్త మరియు తండ్రి అయినటువంటి అబ్రాహామును, తన కుటుంబానికి ప్రభువు అయొక్క మార్గాలలో సూచనలు ఇచ్చే ఒక ఉద్దేశం కోసం, నీవు నాకు తెలుసు అని దేవుడు చెప్పాడు, "డబ్బులు సంపాదించడానికి మీరు అన్ని వేళలా పని చేయాలి" అని దేవుడు చెప్పలేదని గమనించండి, అయినప్పటికీ మనము మన కుటుంబాన్ని సంరక్షించకపోతే , మనము విశ్వాసాన్ని కోల్పోతామని తెలుసు. (**1 తిమోతి 5:8**). ''మరింత పరిచర్య చేయి'' లేదా ''నువ్వు ఆ ఒంటెను ఎక్కి విశ్రాంతి తీసుకోవడానికి ఈజిప్టుకు ఎందుకు వెళ్లకూడదు'' అని ఆయన చెప్పలేదు. పని, పరిచర్య మరియు విశ్రాంతి సమయం ముఖ్యమైనవి మరియు బైబిల్ పరమనవైనప్పటికీ, ఏదీ మొదటి ప్రాధాన్యత కాదు. సంతులనం తప్పక చేరుకోవాలి, అయితే మీ ప్రాధాన్యత ముందుగా దేవునితో మరియు తరువాత కుటుంబంతో ఉంటుంది.

## స్వీయ పరీక్ష 4

దేవుడు, జీవిత భాగస్వామి, పిల్లలు, పని, సంఘం, విశ్రాంతి మరియు సహవాసానికి సంబంధించి మీ ప్రాధాన్యతలను పరిగణించండి. దేవుడు మొదట, తరువాత కుటుంబమా? మీ అంచనాతో మీ జీవిత భాగస్వామి ఏకీభవిస్తే వారిని అడగండి. మీకు పిల్లలు ఉన్నట్లయితే, వారిని సున్నితంగా, బోధించదగిన రీతిలో అడగండి మరియు వారు మీకు సూటిగా సమాధానం ఇస్తారు. మీ ప్రాధాన్యతలు సమతుల్యతలో లేనట్లయితే, మార్చడానికి సమర్పణతో కూడిన ప్రార్థనను వ్రాయండి. స్పష్టంగా ఉండండి.

## లోతుగా తవ్వండి

ఎంచుకోవడం, సేవ చేయడం మరియు కుటుంబానికి సంబంధించిన బైబిలు భావనల గురించి ఈ లేఖనం ఏమి చెపుతుందో వివరించండి.

యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచినయెడల మీరు ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అనెను. (యెహోషువ **24:15**)

ఏలీయా జనులందరి దగ్గరకు వచ్చి –యెన్నాళ్ల మట్టుకు మీరు రెండు తలంపులమధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వానిననుసరించుడని ప్రకటన చేయగా, జనులు ఆయన కి ప్రత్యుత్తరముగా ఒక మాటైనను పలుకక పోయిరి. (**1 రాజులు 18:21**)

ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగానుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు. (**మత్తయి 6:24**)
పరిశుద్ధాత్మ యొక్క ఫలాలైనట్టి "ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము , దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము మరియు ఆస నిగ్రహము" అన్న దైవిక సూత్రాలను మీరు మీ ఇంట్లో పాటిస్తున్నారా?(గలతీ **5:22-23** ). మీలోను మరియు మీ ఇంటి వాతావరణంలోఈ లక్షణాలు పెరిగి ఎదుగుతున్నాయని మీ జీవిత భాగస్వామి మరియు పిల్లలు గమనిస్తున్నారా?

మిమ్ములను మీరు ఏ విధంగా అంచనా వేసుకుంటారు? _గొప్ప హిట్ మరియు మిస్ _ ఎదగటానికి ఇంకా సమయం కావాలా?

క్రీస్తుతో మీ సంబంధం కంటే మరేదైనా ముఖ్యమైనది అయితే, మీరు బాధపడతారు, అలాగే మీ కుటుంబం కూడా బాధపడుతుంది. దేవుడు విధేయతను ఆశీర్వదిస్తాడు. అవిధేయత దేవుని ఆశీర్వాదానికి అంతరాయం కలిగిస్తుంది ఎందుకంటే మనం శరీరంలో, తిరుగుబాటులో పని చేస్తున్నాము మరియు దేవుని చిత్తానికి వెలుపల ఉన్నాము.

మీరు మెరుగు పరచవలసిన రంగాలను చూస్తున్నారా? దేవుడు మనకు సూచనలను ఇస్తాడు, వాటిని అర్థం చేసుకునేంత స్పష్టంగా చేస్తాడు మరియు విధేయత కోసం అడుగుతాడు. మనలో వాక్యాన్ని సజీవంగా ఉంచడానికి, మనకు బోధించడానికి, మనల్ని నడిపించడానికి మరియు మనం దేవుని చిత్తానికి దూరంగా ఉన్నప్పుడు మనల్ని నేరారోపణ చేయుటకు మనకు పరిశుద్ధాత్మ ఉంది. మనందరికీ ప్రతిరోజూ దేవుని శక్తి మరియు కృప అవసరం. అయితే దేవుడు మనలను విధేయతతో చేయమని పిలిచిన వాటిని అద్భుతాల ద్వారా చేయడని మనం ఎన్నటికీ మరచిపోకూడదు.
మరోసారి, బలమైన పునాది కోసం మూడు మూలాకాల జాబితా చేయండి.

**1**. ____________________

**2**. ____________________

**3**. ____________________

# పాఠం 9

# ముఖ్యమైన మూలరాయి

బలమైన పునాదిపై నిర్మించడంలో అత్యంత ముఖ్యమైన అంశం సరైన మూలకు తలరాయిని ఎంచుకోవడం. క్రీస్తుకు సంబంధించి మరియు ఆయనతో మనకున్న సంబంధాన్ని గురించి గ్రంథం ఏమి చెపుతుందో చూద్దాం.

**కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు.। 20క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. (ఎఫెసీయులకు 2:19—20)**

---

---

---

**ఏలయనగా—ఇదిగో నేను ముఖ్యమును ఏర్పరచబడినదియు అమూల్యమునగు మూలరాతిని సీయోనులో సాప్థిచుచున్నాను; ఆయనయందు విశ్వాసముంచు**

**వాడు ఏమాత్రమును సిగ్గుపడడు అను మాట లేఖనమందు వ్రాయబడియున్నది. విశ్వ సించుచున్న మీకు, ఆయన అమూల్యమైనవాడు; విశ్వ సింపనివారికైతే —ఇల్లు కట్టువారు ఏ రాతిని నిషేధించిరో అదేమూలకు తలరాయి ఆయెను. మరియు అది అడ్డురాయియు అడ్డుబండయు ఆయెను. కట్టువారు వాక్యమునకవిధేయులై తొట్రిల్లుచున్నారు, దానికే వారు నియమింపబడిరి. (1 పేతురు 2:6—8)**

### ఈ వచనాలలో ఆత్మీయ వృద్ధి క్రమం చెప్పబడింది

1. యేసు క్రీస్తును అంగీకరించు,

2. ఆయనలో నిలిచి ఉండు, మరియు

3. విధేయత చూపు.

అనేక మంది క్రైస్తవులు మూడవ మెట్టు వద్ద, ఓహ్, నేను దీనిని చేయడం మానేయాలి. నేను ఇంకా బాగా చేయాలి. నా జీవితం ఎప్పటికీ దేవునికి నచ్చదు అన్న సందిగ్ధంలో పడతారు. అదృష్టవశాత్తూ, మొదటి రెండు దశలను పూర్తి చేయడం, మూడవ దశకు విజయాన్ని తెస్తుంది - మనం శక్తి,, కృప మరియు విధేయులైన విశ్వాసులుగా ఉండాలనే కోరికతో మనల్ని మనం కనుగొంటాము.

పాపపు ప్రవర్తనలు లేదా వ్యసనాలతో పోరాడుతున్న వ్యక్తులు సలహాల కోసం వచ్చినప్పుడు, మొదటి ప్రశ్న ఏమిటంటే, ''క్రీస్తుతో మీ స్థిరమైన సంబంధం ఏ విధంగా ఉంది?'' '' దాని అర్థం ఏమిటి'' అత్యంత సాధారణ జవాబు ఏమిటంటే, క్రీస్తుతో మనకున్న సంబంధమే మనకు

కట్టుబడి ఉండే శక్తిని ఇస్తుంది. దేవునితో మనకున్న సాన్నిహిత్యం, పాపంపై విజయం సాధించడానికి ఆ రోజుకి కృపను ఇస్తుంది. ఆయన మనకు ఏ రోజుకారోజు మాత్రమే కృపను ఇస్తాడు. ఆయన మనకు వారం రోజులు సరిపడా కృపను ఒక్కసారే ఇవ్వడు. మనం ఈ పరిస్థితిని చూసి ఈ ఆత్మీయ సూత్రాన్ని అర్థం చేసుకోవాలి. మనం ఆయనతో రోజువారీ సహవాసం మరియు సాన్నిహిత్యాన్ని కొనసాగించాలానే ఉద్దేశంతో, దేవుడు ఈ విధంగా రూపొందించాడు.

**నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనేగాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనేకాని మీరును ఫలిం పరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.** (యోహాను **15:4–5**)

---

---

---

కట్టుబడి ఉండాలనే ఉద్దేశంపై యేసు కేంద్రీకృతమై ఈ పదానిని నాలుగు సార్లు ఉపయోగిస్తాడు. ఆయన తన శిష్యులకు ఈ ఉపదేశాన్ని ఇచ్చినప్పుడు, ఆయన సిలువకు వెళ్లి, ఆపై పరలోకంలో తండ్రితో ఉండడానికి కొద్ది సమయం మాత్రమే ఉంది. ఆయన భౌతికంగా అక్కడ లేని సమయంలో కూడా, తనతో వారి సంబంధం కొనసాగుతుందని తన శిష్యులకు తెలుసునని నిర్ధారించుకోవాలనుకున్నాడు.

**వాస్తవ అంశం**

నిలిచి యుండడం - నిలబడి యున్నడానికి, ఉండడానికి, ఒక ప్రదేశంలో కొనసాగడానికి, లొంగకుండా భరించడానికి.

## లోతుగా తవ్వండి

మనం ఎక్కడ నిలిచి ఉండాలో మరియు దాని ఫలితం ఏమిటో వివరించండి.

---

---

---

**మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును.** (యోహాను **8:31–32**)

---

---

**నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును.** (యోహాను **15:7**)

ఈ లేఖనాలు ఆయనపై ఆధారపడి మనం క్రీస్తులో నివసించడం మరియు దాని ఫలితానికి ఏవిధంగా సంబంధం కలిగి ఉన్నాయో గమనించండి.

మావలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమని కాదు; మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది. (2 కొరింథీయులకు 3:5)

కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్యపురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు. (2 కొరింథీయులకు 4:16)

క్రీస్తులో మనం నిలిచివున్నప్పుడు మరియు అయనపై ఆధారపడినప్పుడు, ఫలితం ఏ విధంగా ఉంటుందో గమనించండి.

మన భక్తి జీవితం ఇంటి పునాదిని పోలి ఉంటుంది. మీరు దానిని చూడలేరు, అయితే తుఫానులు మరియు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు దాని బలం తెలుస్తుంది. ఇల్లు అందంగా కనిపించేలా చేయడానికి మన సమయాన్ని మరియు డబ్బును ఎక్కువగా ఖర్చు చేయడంలో మనం ఎక్కువ శ్రద్ధ చూపుతాము, అయితే బలహీనమైన పునాది, ఆ సమయాన్ని మరియు డబ్బును విలువలేనివిగా చేస్తుంది. మన సమయాన్ని మనం నీతిలో ఎదగకుండా, కేవలం విజయం యొక్క చిత్రంపై గడిపినట్లయితే, మన ఇల్లు ఇసుకపై నిర్మించబడుతుంది మరియు పడిపోతుంది, మత్తయి 7లో యేసు ప్రవచించినట్లుగా. ఒక ఇంటిని నిలబెట్టేది బలమైన పునాది, అంతే అయితే, ఆడంబరము మరియు ఆకర్షణీయమైన రంగులు కాదు.

క్రింది పాఠాలలో, మీరు దైవిక వివాహాన్ని కలిగి ఉండటానికి బైబిలు పరమైన ఉపకరణాలను కనుగొంటారు. అయితే, మీరు ఈ ఆత్మీయ సూత్రాన్ని దాటవేసి, మీ పునాదిని నిర్లక్ష్యం చేస్తే, మీరు మీ పాత అలవాట్లకు తిరిగి వెళ్తారు. క్రీస్తులో దేవునితో మీ సంబంధం యొక్క పట్టుదల మరియు అభ్యాసం మాత్రమే మీరు విజయవంతంగా నిర్మించగల ఏకైక పునాది.

## తిరుగుబాటు మరియు ఎంపికలు

తిరుగుబాటు అనే పదం వినగానే మీకు ఏది గుర్తుకు వస్తుంది? యవ్వనస్థులా? తిరుగుబాటు తరచుగా యుక్తవయస్కులకు సంబంధించినది. ఏదిఏమైనా,, తిరుగుబాటు అంటే అధికారాన్నీ ప్రతిఘటించడం అని అర్థం.14 మీరు దేవుని సూచనలకు బదులుగా మీ కోరికల ప్రకారం ప్రాధాన్యతలను ఏర్పరచుకోవడంతో సహా మీ మార్గంలో పనులు చేయాలని ఎంచుకున్నప్పుడు, అది తిరుగుబాటు అవుతుంది. ప్రభువుతో సన్నిహిత సంబంధానికి సమయాన్ని కేటాయించకూడదని ఎంచుకోవడం తిరుగుబాటు.

క్రీస్తులో సాన్నిహిత్యాన్నీ మరియు నిలిచియుండటాన్నీ పెంచుకోవడం అన్నవి ఎంపికలు, మరియు ఈ రెండింటినీ చేయాలని దేవుడు మనకు లేఖనంలో స్పష్టంగా చెప్పాడు. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశానికి వెళ్లేముందు, వారిని పూర్ణ హృదయంతోను, పూర్ణ ఆత్మతోను మరియు పూర్ణ శక్తితోను దేవుణ్ణి ప్రేమించాలాని ఆయన ద్వితీయో. 6 లో వారికి చెప్పాడు.

మనం ప్రేమించే వ్యక్తులతో మనం సమయం గడుపుతాము, మరియు దేవునిని బాగా తెలుసుకోవడం ద్వారా, ఆత్మీయ సత్యం కోసం బైబిల్‌ను శోధించడం ద్వారా, ఆ తరువాత, ప్రార్థన మరియు విధేయత ద్వారా మన జీవితాలలోకి దానిని నిర్మించుకోవడం ద్వారా దేవునిని ప్రేమించుటకు, మనం ప్రతిరోజును ఎంచుకోవాలి.

మన ఆత్మీయ పునాది క్షీణించడం, దేవునితో మన అనుబంధం, మన భక్తి జీవితాన్ని నిర్లక్ష్యం చేయడంతో ప్రారంభమవుతుంది మరియు సాధారణంగా ఈ క్రింది వాటికి దారి తీస్తుంది:

1. మనల్ని మనం సమర్పించుకోవడం మానివేసి, "నా గురించి, నా భావాలు మరియు నా అవసరాలు ఏమిటి?" అని అడగడం ప్రారంభిస్తాము.
2. మనము స్వీయ-జాలిలో మునిగిపోతాము మరియు షరతులు లేని ప్రేమ కంటే షరతులతో కూడిన ప్రేమను ప్రదర్శిస్తాము.
3. మనము పరిశుద్ధత ఆకలిగొనడం (కోరుకోవడం) మానేస్తాము.
4. మన జీవిత భాగస్వామి మరియు ఇతరుల పట్ల మన పాపపు వైఖరులు, ప్రవర్తన మరియు స్వార్థాన్ని సమర్థించడం ప్రారంభిస్తాము.
5. మన దుస్థితి, పాపపు వైఖరులు మరియు ప్రవర్తనలకు, ఇతరులను నిందించడం ప్రారంభిస్తాము.

**వాస్తవ అంశం**

**క్రమశిక్షణ-హుపోపియాజో (గ్రీకు)**. బాక్సర్లు నల్లగా మరియు నీలం రంగులో ఉండే వరకు ఓడిపోజేసే దెబ్బలు కొట్టడం, కళ్ల కింద ముఖం యొక్క భాగానికి ముష్టిఘాతాలు ఇవ్వడం గురించి వివరించడానికి ఉపయోగిస్తారు. సంబంధిత భాగాలు: 1 తిమోతి 4:7—8; జూడ్ 3; 2 పేతురు 1:5—6.

# స్వీయ పరీక్ష

" మీరు ఈ రకమైన ఆలోచనలు లేదా ప్రవర్తనలలో దేనినైనా ప్రదర్శిస్తున్నారా? వాటిని జాబితా చేయండి. ప్రభువును ఒప్పుకొని ఆయన క్షమాపణ అడగండి. " మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక అయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" అని మొదటి యోహాను 1:9 చెపుతుంది.

" మనం, నిశ్చింతకు మరియు పాపానికి దారితీసే నిర్లక్ష్యం పట్ల మన సహజ ధోరణిని ఏ విధంగా ఎదుర్కోవచ్చు? అందుకు శిక్షణ పొందాలి. 1 కొరింథీయులు 9:27లో, "నేను నా శరీరమును నాలుగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను." అని అపొస్తలుడైన పౌలు వ్రాస్తున్నాడు. " తాను పని చేయాల్సిన అవసరం ఉందని, తన శరీరం సాధారణంగా చేయకూడదని అనుకున్నవిషయాలను చేయడానికి దానికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన  అర్థం చేసుకున్నాడు. పౌలు తన అభిప్రాయాన్ని చెప్పడానికి తరచుగా క్రీడాకారుల రూపకాలను ఉపయోగించాడు. క్రమశిక్షణ అనేది ఒక బాక్సింగ్ పదం.

ఉదయం మీ మొదటి ఆలోచనలు ఏమైఉంటాయి? మీరు మంచం మీద నుండి లేచినప్పుడు, మీ మొదటి ఆలోచన ఏమిటి? ఉదయాన్నే, మీ మనస్సును క్రీస్తుపై కేంద్రీకరించండి మరియు మీ సహజమైన పాపపు కోరికలతో పోరాడటానికి మీకు ఎంత శక్తి అవసరమో మీకు మరియు దేవునికి గుర్తుచేయండి. ఈ విధంగా మీరు సాధకం చేయండి. '' గొప్ప విషయం ఏమిటంటే, మీ కష్టాలు దేవునికి ముందే తెలుసు. నీవు ఇంకనూ పాపివై యుండగానే, క్రీస్తు నీ కోసం చనిపోయెను

(రోమా 5:8). ఇప్పుడు, ''నేను ఇక్కడ ఉన్నాను. నేను నిన్ను ఆశీర్వదించాలానుకుంటున్నాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను'' అని క్రీస్తు ద్వారా దేవుడు చెప్పగలడు.

---

---

## లోతుగా తవ్వండి

ఉదయాన్నే కీర్తనకారుని ఆలోచనల గురించి ఈ లేఖనాలు మనకు ఏమి బోధిస్తాయి? ఆయన ఏమి చేస్తున్నాడు? మీరు మంచం మీద నుండి లేవడానికి ముందు దేవుని గురించి ఆలోచించమని మిమ్ములను మీరు ఏ విధంగా గుర్తు చేసుకోగలరు?

**యెహోవా, ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును**

**ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్ధముచేసి కాచియుందును. (కీర్తనలు 5:3)**

**తెల్లవారకమునుపే మొఱ్ఱపెట్టితిని నీ మాటలమీద నేను ఆశపెట్టుకొని యున్నాను. (కీర్తనలు 119:147)**

దేవునికి అంతా తెలుసు. మనం ఎంత బలహీనంగా మరియు మూర్ఖంగా ఉంటామో మరియు ఆయన మనల్ని తన పిల్లలుగా స్వీకరించినప్పుడు మనలో ఉన్న ''చెడు'' ఆయన కి తెలుసు. తెలిసికూడా నిబంధనలు లేకుండా మమ్మల్ని ఎన్నుకున్నాడు. మనలను ఖండించడానికి ఆయన ఇక్కడ లేడు, అయితే ఆయన మనలను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాడు. ఈ దిశలో మన మనస్సుకు మనం శిక్షణ ఇవ్వాలి. మీరు మేల్కొన్నప్పుడు, ''దేవుడా ఇదిగో నేను. నేను నీలో ఒకడిని అయినందుకు ధన్యవాదాలు! నా జీవితంలో చాలా సంగతులు మెరుగుపడాలని నాకు తెలుసు. దేవా, నాకు నీ బలం కావాలి." అన్న విధంగా మీ మొదటి ఆలోచనలను ఉండనివ్వండి. ప్రతిరోజూ మీరు చెప్పేది వినాలని ప్రభువు తహతహలాడుతున్నాడు.

ఉదయం మొదటి క్షణాలలో; మీ బిల్లులు, మీ జీవిత భాగస్వామి, మీ పిల్లలు లేదా మీ ఉద్యోగంపై కాకుండా, ఆ సంగతులు ఎంత ఒత్తిడిగ అనిపించినా, యేసుపై దృష్టి పెట్టడానికి శిక్షణ పొందండి. మీరు రోజులో ఏదైనా కార్యకలాపాలను ప్రారంభించే ముందు, మీ కుటుంబాన్ని ప్రేమించటానికి మరియు ఆయన చిత్తానుసారంగా నడవడానికి ఆయన కృప కోసం ఆయనను ప్రార్థించండి.

> మోస పోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. (గలతీయులకు 6:7)

---

---

---

మనం దేవునికి మొదటి స్థానం ఇస్తే, అన్నిటికంటే ముందు, ఆయనలో మన కోసం ఎదురుచూస్తున్న వాగ్దానాలన్నింటినీ మనం పొందుతాము. మీ మనస్సును దేవునిపై ఉంచండి, ఆపై మీ భక్తి సమయాన్ని గడపండి, అయితే పగటిపూట కూడా మీ ఆలోచనలో ఆయన వైపుకు తిరిగి రావాలి. మన వివాహాలలో సమస్యలతో సహా కష్టాలు ఎదురైనప్పుడు మనం దేవునిపై ఆధారపడాలి మరియు కట్టుబడి ఉండాలి.

దేవుడు మన ఆలోచనలను ఏ విధంగా సమలేఖనం చేయమని చెపుతున్నాడో గమనించండి.

______________________________________________

______________________________________________

______________________________________________

మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే నున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి. ( కొలస్సీయులకు 3:1—2)

______________________________________________

______________________________________________

______________________________________________

వెదకండి, మీ మనస్సును స్థిరపరచండి - ఈ అత్యవసర చర్యల క్రియ ఇది నిరంతర ప్రక్రియ అని సూచిస్తున్నాయి.

.

| |
|---|
| వెదకడం - వెదకడం మరియు కనుగొనడానికి ప్రయత్నించడం. మీ మనస్సును స్థిర పరచడం - సంకల్పం, ఆప్యాయతలు మరియు మనస్సాక్షి |

మీరు మీ వైవాహిక జీవితంలో సమస్యను ఎదుర్కొన్నప్పుడు ఈ అభ్యాసం ఏ విధంగా సహాయపడుతుంది?

## కార్యాచరణ ప్రణాళిక

ప్రార్థన వ్రాయండి. మీ మనస్సును వేగవంతం చేయమని , ఆయనను ఏ విధంగా వెతకాలో నేర్పమని మరియు పై విషయాలపై మీ ఆలోచనలను నిమగ్నం చేయుటకు దేవునిని అడగండి.

## మన సార్వభౌమ దేవుడు

దేవుని బిడ్డలుగా మరియు ఆయన పరిచారకులుగా, దేవుడు నియంత్రణలో ఉన్నాడని మరియు మనం ఎదుర్కొనే శోధనలలో ఆయనకు ఒక ఉద్దేశ్యం ఉందని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. కీర్తనలు 139:1-18 మన దినములు ముందుగానే నిర్ణయింపబడినవనియు, దినములలో ప్రతి ఒక్కటైనా కాకమునుపే మన దినములన్నియు అయన గ్రంధములో లిఖితములాయెను అని చెపుతుంది.

“ మరియు వాటి యందు మనము నడచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టించబడినవారమై అయన చేసిన పనియై యున్నాము ” అని బైబిలు చెపుతుంది. (ఎఫెసీ 2:10). ప్రతి పరిస్థితిలో, దేవుడు ఇప్పటికే ఉన్నాడని తెలుసుకోవడం ద్వారా మనం ఓదార్పు పొందవచ్చు. ఆయన కి అన్ని సంగతులు తెలుసు.

ఆయన  ఎప్పుడూ ఆశ్చర్యపోడు. మీరు శనివారం ఉదయం లేచినప్పుడు, మీ జీవిత భాగస్వామి మీకు చికాకు కలిగించే పనిని చేయడం లేదా మీ మూడేళ్ల చిన్నారి నారింజ రసం మరియు తృణధాన్యాలను నేలపై జల్లినట్లు మీరు చూసినప్పుడు మరియు కొద్దిగా గోల చేస్తుంటే, మీరు ప్రశాంతంగా ఆలోచించవచ్చు, సరే, దేవా, మీరు ఇప్పటికే ఇక్కడ ఉన్నారు. ఇది దేని గురించి? మీ జీవిత భాగస్వామి మీకు బాధ కలిగించే విషయం చెప్పినప్పుడు లేదా వారు చేయవలసిన పనిని చేయడం మరచిపోయినప్పుడు, సరే, దేవా, మీరు ఇప్పటికే ఇక్కడ ఉన్నారు అని ప్రార్థించండి. ఇది నాకు జరుగుతుందని మీకు తెలుసు. మీరు అన్ని పరిస్థితులలో నన్ను మంచి పనుల కోసం సిద్ధం చేశారని చెప్పారు.

మన పరిస్థితులన్నిటిలో క్రీస్తును మహిమపరచడం నేర్చుకోవచ్చు. ఈ ఆకర్షణీయమైన నినాదానిని వ్రాయండి లేదా జ్ఞాపకం ఉంచుకోండి మరియు మంచి వైఖరిని పెంపొందించడానికి మార్గదర్శకంగా ఉపయోగించండి:

నేను ఇతరులపై దృష్టి పెడితే, నేను ఒత్తిడికి గురవుతాను.
నా మీద నా కళ్ళు పెడితే, నేను నిస్పృహకు లోనవుతాను. నేను యేసుపై నా దృష్టిని ఉంచినట్లయితే, నేను ఆశీర్వదించబడతాను.

---

---

యేసు అక్కడే ఉన్నారని మీకు గుర్తు చేయుటకు ఆ నినాదానిని మీ రెఫ్రిజరేటర్ లేదా అద్దానికి అతికించండి.

**లోతుగా తవ్వండి**

ఈ వాక్యం ప్రకారం, దేవుడు తెరవెనుక ఏమి చేస్తున్నాడు? మనం ఎవరిని నమ్మాలి?
మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తికలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయనయందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. (ఎఫెసీయులకు 1:11)
దేవుని స్వభావాన్ని గురించి ఈ లేఖనాలు ఏమి వెల్లడిస్తున్నాయో వివరించండి.

---

---

---

సైన్యములకధిపతియగు యెహోవా ప్రమాణ పూర్వకముగా ఈలాగు సెలవిచ్చుచున్నాడు —నేను ఉద్దేశించినట్లు నిశ్చయముగా జరుగును నేను యోచించినట్లు స్థిరపడును. (యెషయా 14:24)
యెహోవా, నీవే నా దేవుడవు నేను నిన్ను హెచ్చించెదను నీ నామమును స్తుతించెదను నీవు అద్భుతములు చేసితివి, సత్యస్వభావము ననుసరించి నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి. (యెషయా 25:1)
నరుని హృదయములో ఆలోచనలు అనేకములుగా పుట్టును
యెహోవాయొక్క తీర్మానమే స్థిరము. (సామెతలు 19:21) మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమునుబట్టియు, అనాదికాలముననే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడి నదియునైన తన కృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. (2 తిమోతి 1:9)

# పాఠం 10

# అద్భుతమైన పరివర్తన

విశ్వాసులుగా మరియు జీవిత భాగస్వాములుగా మన ప్రాథమిక లక్ష్యం ఏమిటంటే, క్రీస్తు యొక్క ప్రతిరూపంగా రూపాంతరం చెందడం, ఆయన చిత్తాన్ని నెరవేర్చడం , ఆలోచన మరియు క్రియలలో ఆయనలా మరింత ఎక్కువగా మారడం. మనం ఎదుర్కొనే పరీక్షలలో దేవుడు ఒక ప్రణాళిక మరియు ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడు, మనం రూపాంతరం చెందవలసిన రంగాలను బయలుపరచడానికి వాటిని ఉపయోగిస్తాడు.

## లోతుగా తవ్వండి

**ఈ లేఖనాల నుండి సానుకూల పరిణామాలను జాబితా చేయండి.**

**నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి.l 4మీరు సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి. (యాకోబు 1:2—4)**

**ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచు కొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము. (1 యోహాను 2:5)**

ఈ పరివర్తన ప్రక్రియ యొక్క దృష్టాంతాన్ని మత్తయి 14లో చూడవచ్చు. యేసు ప్రజలకు పరిచర్య చేస్తున్నాడు. ఆయన వేలాది మందికి ఆహారం ఇచ్చాడు, స్వస్థపరిచాడు మరియు బోధించాడు మరియు రోజు చివరిలో అలసిపోయాడు. ఆయన గలిలయ సముద్రం వద్దకు నడిచి, అపొస్తలులును పడవ ఎక్కి అవతలివైపు వెళ్లమని, అక్కడ వారిని కలుసుకుంటానని చెప్పాడు. అపొస్తలులు పడవ ఎక్కి అవతలి ఒడ్డుకు ప్రయాణించడం ప్రారంభించారు, అయితే యేసు అక్కడనే ఉండిపోయి ప్రార్థన చేస్తూవున్నాడు.

**వెంటనే ఆ జనసమూహములను తాను పంపివేయు నంతలో తన శిష్యులు దోనె యెక్కి తనకంటె ముందుగా అద్దరికి వెళ్లవలెనని ఆయన వారిని బలవంతము చేసెను. ఆయన ఆ జనసమూహములను పంపివేసి, ప్రార్థనచేయుటకు ఏకాంతముగా కొండయెక్కి పోయి, సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను. అప్పటికాదోనె దరికి దూరముగనుండగా గాలి యెదురైనందున అలలవలన కొట్టబడుచుండెను. రాత్రి నాలుగవ జామున ఆయన సముద్రముమీద నడుచుచు వారియొద్దకు వచ్చెను ఆయన సముద్రముమీద నడుచుట శిష్యులు చూచి తొందరపడి, భూతమని చెప్పుకొని భయముచేత కేకలువేసిరి. వెంటనే యేసు ధైర్యము తెచ్చుకొనుడి; నేనే, భయపడకుడని వారితో చెప్పగా పేతురు—ప్రభువా, నీవే అయితే నీళ్లమీద నడిచి నీయొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని ఆయనతో అనెను. ఆయన రమ్మనగానే పేతురు దోనెదిగి యేసునొద్దకు వెళ్లుటకు**

నీళ్లమీద నడచెను గాని గాలిని చూచి భయపడి మునిగిపోసాగి – ప్రభువా, నన్ను రక్షించుమని కేకలువేసెను. వెంటనే యేసు చెయ్యిచాపి ఆయన పట్టుకొని అల్పవిశ్వాసీ, యెందుకు సందేహపడితివని ఆయన తో చెప్పెను. (మత్తయి14:22–31)

---

---

వాళ్లు సముద్రం సగం ప్రయాణించేసరికి తుఫాను మొదలయింది. అయితే, అది వస్తుందని యేసు ముందుగానే తెలుసుకుని తన శిష్యులను ఆ తుఫానులోనికి పంపాడు. ఆయన తరచుగా మనకు చేసే విధంగానే ఆయన ఉద్దేశపూర్వకంగా వారిని అక్కడ ఉంచాడు. యేసు నీళ్లపై నడవడం చూసి పేతురు "ప్రభూ, అది నీవే అయితే నీళ్ల మీద నీ దగ్గరికి రమ్మని నన్ను ఆజ్ఞాపించు." అని వీరోచితంగా అన్నాడు. రమ్మని యేసు ఇచ్చిన ఆహ్వానం మేరకు పేతురు నీటి మీద నడవడం ప్రారంభించాడు. ఆయన యేసు నుండి తన కళ్ళు తీసివేసి తుఫాను మీద ఉంచినప్పుడు, ఆయన మునిగిపోవడం ప్రారంభించాడు. "ప్రభూ, నన్ను రక్షించు" అని పేతురు కేకలు వేయగా, యేసు "వెంటనే" చేయి చాచి ఆయన ని పట్టుకున్నాడని వాక్యం చెపుతోంది.

యేసు పేతురును పడవ నుండి నీళ్లమీదకి రమ్మని అడిగినప్పుడు, పరిస్థితి క్రీస్తు అదుపులో ఉందని మరియు తనంతట తనకుగా సాధ్యం కాని పనిని చేయగలనని పేతురు విశ్వసించి, తన దృష్టిని క్రీస్తుపై ఉంచే అవకాశం ఉండింది. ఆయన విశ్వాసం క్షీణించినప్పుడు మరియు ఆయన మునిగిపోవడం ప్రారంభించినప్పుడు, పేతురు ప్రభువు యొక్క విశ్వసనీయత మరియు ఆయన పై తన దృష్టిని ఉంచడం యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నాడు. దాదాపు ముప్పై సంవత్సరాల తరువాత, పేతురు ఈ క్రింది పదాలను వ్రాసినప్పుడు, మీరు ఆయన దృష్టికోణంలో పరివర్తనను చూడవచ్చు.

ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమును బట్టి నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున్న కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును. (1 పేతురు 1:6–7)

**వాస్తవ అంశం**

యదార్థత-డోకిమియోన్ (గ్రీకు). పరీక్షించి ఆమోదించబడినది. అన్ని మలినాలను తొలగించే ప్రక్రియ ద్వారా జరిగిన లోహాలను వివరించడానికి ఉపయోగిస్తారు.

---

---

---

నిష్కపటమైన, స్వచ్ఛమైన విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి శోధనలు అవసరమని పేతురు సంఘానికి హామీ ఇస్తున్నాడు మరియు ప్రోత్సహిస్తున్నాడు. మీరు శోధనలను ఈ విధంగా చూసి, దేవునికి సహకరిస్తే, మీరు సంతోషించగలరు.

## లోతుగా తవ్వండి

శోధనలు, పరీక్షలు మరియు వాటి మధ్య దేవుడు ఏ విధంగా పనిచేస్తాడో ఈ లేఖనాలు ఏమి చెపుతున్నాయో గుర్తించండి.
రాత్రివేళ నీవు నన్ను దర్శించి నా హృదయమును పరిశీలించితివి
నన్ను పరిశోధించితివి, నీకు ఏ దురాలోచనయు కానరాలేదు నోటిమాటచేత నేను అతిక్రమింపను. (కీర్తనలు 17:3)

---

---

---

దేవా, నీవు మమ్మును పరిశీలించియున్నావు. వెండిని నిర్మలము చేయురీతిగా మమ్మును నిర్మలులను చేసియున్నావు. (కీర్తనలు 66:10)
వెండికి మూస తగినది, బంగారునకు కొలిమి తగినది హృదయ పరిశోధకుడు యెహోవాయే. (సామెతలు 17:3)
నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి. (యాకోబు 1:3–4)

---

---

---

సంక్షోభంలో ఉన్న భర్తలు లేదా భార్యలుగా, మనం తరచుగా క్రీస్తు మరియు ఆయన వాగ్దానాల నుండి మన దృష్టిని తీసివేస్తాము, వాటిని పరిస్థితులపై తోస్తాము మరియు మునిగిపోతాము.. కాబట్టి తరచుగా, యేసు వైపు తిరగడం మన చివరి అవకాశం. దేవుడు మన పరిస్థితుల కంటే తనను తాను నమ్మకమైనవానిగా మరియు శక్తివంతూనీగా నిరూపించుకోవడానికి వేచి ఉన్నాడని మనం గుర్తుంచుకోవాలి. మనము ఆయనపై మన నిరీక్షణను కేంద్రీకరించాలి (హెబ్రీయులు 12:2) మరియు ఆయన ఒక ప్రణాళికను కలిగి ఉన్నందున ఆయన మనలను తుఫానులలోనికి పంపుతున్నాడని గుర్తుంచుకోవాలి (ఎఫెసీయులకు 1:11).

---

---

---

క్రీస్తు ఏ విధంగాగైతే, నీటిపై నడిచి, సృష్టిపై తనకున్న అధికారాన్ని చూపించి, ఒక వ్యక్తిని స్వస్థపరిచి, భయంకరమైన మరణం నుండి లేపినట్టే, మీరు మీ జీవిత భాగస్వామిని ప్రేమించి మరియు సంరక్షిస్తున్నప్పుడు, దేవుడు మీ కోసం ఇట్టి అద్భుతాలు చేయాలనుకుంటున్నాడు.

తుఫానులు మరియు కష్టాల మధ్య, మన కన్నులు ఆయనపైనే ఉంచి, దేవుణ్ణి మాత్రమే సంతోషపెట్టాలని కోరుతూ మనం ప్రతిరోజూ జీవించాలి. విచారకరంగా, మనం క్రీస్తుతో సాన్నిహిత్యాన్ని పెంచుకోనందున, శాంతి అదృశ్యమవుతుంది. మనం ఆందోళన చెందుతాము, కోపానికి గురవుతాము మరియు ప్రయాణం కష్టంగా ఉన్నప్పుడు మన సంతోషాన్ని మరియు శక్తిని కోల్పోతాము.

పేతురు ఇలా వ్రాశాడు, "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధపడిన యెడల, అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను" (1 పేతురు 4:16). బాధలను ఎవరూ ఆనందించరు. అయితే భార్యాభర్తల సంబంధంలో అది ఒక భాగం. దేవా, నాకే ఎందుకు ఇలా జరుగుతోంది అని ఆలోచించే బదులు, దేవా, ఈ పరిస్థితి ద్వారా మీరు నాకు ఏమి చెప్పాలనుకుంటున్నారు? అని మీ ఆలోచనలను దేవుని వైపుకు త్రిప్పాలి.

## స్వీయ పరీక్ష 1

తదుపరి ఏడు రోజుల పాటు, మీ వివాహంలో శోధనలని అనిపించే అన్ని అంశాలను వ్రాయండి. ఇది మీలో దేవుడు రూపాంతరం చెందాలని కోరుకునే రంగాలను గుర్తిస్తుంది. మీలో కోపం, అసహనం మొదలైన దేవుని స్వభావానికి విరుద్ధమైనవని మీరు విశ్వసించే వైఖరులను ఏమైనా మీకు బయలుపరిస్తే, వాటిని వివరించండి.

**రోజు 1:**

______________________________

______________________________

**రోజు 2:**

______________________________

______________________________

**రోజు 3:**

______________________________

______________________________

**రోజు 4:**

______________________________

______________________________

**రోజు 5:**

______________________________

______________________________

**రోజు 6:**

______________________________

______________________________

**రోజు7:**

శోధనలను దేవుని దృక్పథంతో చూడకపోవడం వల్ల అనేక వివాహ సమస్యలు ఉత్పన్నమవుతాయి. దేవుని మరియు మీ జీవిత భాగస్వామి నుండి క్షమాపణ అడగడం ద్వారా ఈ వైఫల్యాలకు బాధ్యత వహించడం ప్రారంభించండి.
శ్రమ అనుభవించడం అనేది దేవుని ప్రణాళికలో భాగం మరియు అంతర్గత పరివర్తనకు మరియు ఆయన మహిమకు దారితీయవచ్చు. మన పోరాటాలు మూడు మూలాల నుండి వస్తాయి; లోకం, శరీరం మరియు సాతాను. అవును, 1—2 అధ్యాయాలలో యోబుకు చేసినట్లుగా, కొన్నిసార్లు మనల్ని ఇబ్బంది పెట్టే స్వేచ్ఛను దేవుడు, సాతానుకు కూడా అనుమతిస్తాడు. మీరు ప్రతిరోజూ దేవుని శక్తిపై ఆధారపడకపోతే, (కీర్తన 88:9) మరియు ప్రతి పరిస్థితిలో ఆయన జ్ఞానాన్ని వెదకకపోతే, (యాకోబు 1:5) , మిమ్మలను మీరు నమ్మడమే ఒక శోధన అవుతుంది. దేవుని నుండి దూరమవడం మన పాప స్వభావానికి బలాన్నిస్తుంది (గలతీయులకు 5:16). శారీరక ప్రతిచర్యలు మరియు వైఖరులు దేవుని స్వభావం యొక్క ప్రతిబింబాలు కావు (గలతీయులు 5:19-26), మరియు మనం సహవాసం నుండి బయటపడినప్పుడు (హెబ్రీయులు 10:24-25) లేదా దేవుడు మనల్ని ఆధ్యాత్మికంగా మార్చడానికి దేవుడు మన జీవిత భాగస్వామిని ఉపయోగిస్తున్నాడన్న వాస్తవాన్ని మనం తిరస్కరించనప్పుడు, ఇవి మనల్ని అతి తరచుగా ఇబ్బంది పెడతాయి.

## లోతుగా తవ్వండి

మహిమరహితమైన మరియు పాపస్వభావం గల ప్రవర్తన పట్ల మీ వైఖరిని, ఈ వాక్యం ఏ విధంగా మార్చాలో వివరించండి.

సాధారణముగా మనుష్యులకు కలుగు శోధనతప్ప [దాని మూలంతో సంబంధం లేకుండా] మరేదియు మీకు సంభవింపలేదు; దేవుడు నమ్మదగినవాడు, [అయన మాటతప్పనివాడు, జాలిగలవాడు మరియు నమ్మదగినవాడు] ; మీరు సహింప [ప్రతిఘటించ] గలిగినంతకంటే ఎక్కువగా మిమ్మును శోధింపబడనియ్యడు, అంతేకాదు, [లొంగిపోకుండా శోధనను సంతోషంగా జయించుటకు], సహింపగలుగుటకు సోధనలో కూడా [ గతంలో, ఇప్పుడు మరియు ఎల్లప్పుడూ] తప్పించుకొను మార్గమును కలుగజేయును (1 కొరింథీయులు 10:13 )

గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసు క్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన

చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగునుగాక. ఆమేన్. (హెబ్రీయులకు 13:20—21)

క్రీస్తులో ఏ శోధన కూడా మన సామర్థ్యానికి మించినది కాదు, అయితే మనం పరిపూర్ణంగా ఉండాలని దేవుడు చెప్పడం లేదు. మనమందరం ఒక్కోసారి విఫలమవుతాము. అయినప్పటికీ, మన చర్యలకు మనం బాధ్యత వహించాలి మరియు సహాయం కోసం దేవుడిని అడగాలి.

ఈ విధంగా, క్రీస్తులో మారడానికి, ఎదగడానికి మరియు పరిణతి చెందడానికి మనం దేవునితో సహకరిస్తాము. యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించిన క్షణం, పరివర్తన యొక్క ప్రయాణం ప్రారంభమవుతుంది. చనిపోయే వరకు ఈ దారిలోనే ప్రయాణిస్తాం. మనం ఆయనతో పరలోకంలో ఉండే వరకు మనం పూర్తి చేశామని భావించే సమయం ఎప్పటికీ ఉండదు (రోమన్లు 8:22-23; 1 యోహాను 3:2-3).

మీలో ఈ పని చేయమని దేవునికి మీ ప్రార్థనగా దీనిని చదవండి.

**తోటి పనివారు**

దేవుడు మన కుటుంబాలను కాపాడాలని కోరుకుంటున్నాను. ఆయన  తనను తాను విశ్వాసపాత్రుడిగా మరియు శక్తివంతంగా చూపిస్తూ మధ్యవర్తిత్వం వహించాలాని కోరుకుంటాడు, అయితే మీరు మొదట ఆయనను మీ కుటుంబానికి ప్రభువుగా అనుమతించాలి.

**యెహోవా ఇల్లు కట్టించనియెడల**
**దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే.**
**యెహోవా పట్టణమును కాపాడనియెడల**
**దాని కావలికాయువారు మేలుకొని యుండుటవ్యర్థమే.** (**కీర్తనలు 127:1**)

మీరు మరియు దేవుడు ఆయన తో కలిసి ప్రధాన స్థానంలో పని చేయాలి. దేవుని వాక్యం ఆయన విధేయతను ఆశీర్వదిస్తుంది (యెహోషువా 1:8; కీర్తన 18:20-21). క్రీస్తుతో సాన్నిహిత్యం మరియు సంబంధాల విషయంలో మనం అవిధేయులైనప్పుడు, దేవుడు మన తరపున

మధ్యవర్తిత్వం వహించగలడా (యోహాను 9:31; హెబ్రీయులు 11:6)? ఆయన నమ్మకమైనవాడు, అయితే మనము మన వంతు చేయవలసి ఉంది (ఫిలిప్పీయులకు 2:12-13).

మీరు దేవుణ్ణి మహిమపరచాలంటే, మీరు ప్రతిరోజూ ఆయనతో సన్నిహితంగా ఉండాలి. అప్పుడు మీరు పరివర్తనను అనుభవిస్తారు మరియు బలమైన పునాదిపై నిలబడతారు. మళ్ళీ, దేవుడు విధేయతతో చేయమని మిమ్ములను పిలిచిన అద్భుతం ద్వారా చేయడు.

భార్యాభర్తలుగా, క్రీస్తు పరిచారకులుగా, సేవకు మూలాధారం, మీ జీవిత భాగస్వామి పట్ల లేదా మీ పట్ల మీ జీవిత భాగస్వామి ప్రేమ కాదు అయితే, అది యేసుక్రీస్తు పట్ల మీకున్న ప్రేమ. ఆదరణ కోసం కోసం ఒకరి జీవిత భాగస్వామిని మాత్రమే చూడటం బాధ మరియు నిరుత్సాహాన్ని తెస్తుంది. మన నిజమైన ప్రతిఫలం దేవుని సూచనలకు వ్యక్తిగత విధేయత నుండి వస్తుంది. భార్యాభర్తలు తరచుగా కుటుంబ పెంపుడు జంతువు నుండి పొందే కృతజ్ఞత కంటే తమ జీవిత భాగస్వామి నుండి తక్కువ కృతజ్ఞతను పొందుతారని ఫిర్యాదు చేయడం తెలిసిందే.

దేవుని పట్ల ప్రేమ మరియు సేవ మీ ప్రయత్నాలకు ప్రేరణ అయితే, మీ జీవిత భాగస్వామికి సేవ చేయడంలో మరియు ఆయన ఇష్టాన్ని మరియు కోరికలను నెరవేర్చడంలో కృతజ్ఞత లేకపోవడం లేదా ఏ ఫలితం అయినా మీకు ఆటంకం కలిగించదు. పరలోకంలో ఉన్న తన తండ్రికి సేవ చేసి సంతోషపెట్టాలనే కోరికతోనే క్రీస్తు స్వయంగా భూమికి వచ్చాడు.

ఈ వచనం గురించి మీ ఆలోచనలను వివరించండి

ఆలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను. (మత్తయి 20:28)

దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి, తెలివైన పద్ధతులు కీలకం కాదు. ఆయన తో మీ సంబంధమే కీలకం. మనిషి యొక్క ఉత్తమ ప్రణాళికలలోదేవుణ్ణి ముందు ఉంచకపోతే, దేవుడు వాటిని విఫలం చేస్తాడు. ఈ వర్క్‌బుక్ యొక్క మిగిలిన భాగంలో మేము పొందుపరచిన ఉపకరణాలు మీ వివాహంలో సహాయం చేయడంలో చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఉపకరణాలను సాధనాలుగా గుర్తుంచుకోవాలి, అయితే, దేవునికి సమర్పణ మరియు ఆయన చిత్తాన్ని మరియు ప్రణాళికను నెరవేర్చడం అనే అర్థం వస్తుంది. ఆయన వాక్యాన్ని అధ్యయనం చేయడం మరియు ప్రార్థన అన్నవి ప్రాథమిక ఉపకరణాలు. మనం నిరంతరం ఆయన ముఖాన్ని వెతుకుతున్నప్పుడు, దేవుని జ్ఞానం మరియు అయన త్రోవల్లో ఆశీర్వదించబడతాము.

మనం మన జీవిత భాగస్వాములకు పరిచర్య చేస్తున్నప్పుడు మన కుటుంబాన్ని నిర్మించే పునాది యొక్క సమగ్రత యేసుక్రీస్తుతో మన సంబంధానికి నేరుగా సంబంధించినది. అనుదిన ప్రార్థన, బైబిలు అధ్యయనం మరియు విధేయత చూపాలనే కోరిక ద్వారా మనం దేవునితో కలిసి పని చేస్తున్నాము, ఆయన మనలను శుద్ధి చేసి, మారుస్తూ, దైవభక్తి గల భార్యాభర్తలుగా మారడానికి వీలు కల్పిస్తాడు. మనం క్రమశిక్షణతో, అంకితభావంతో ఉండాలి మరియు ఎప్పటిలాగే, దేవుడు మన కోసం ఒక అద్భుతమైన వాగ్దానాన్ని కలిగి ఉన్నాడు.

> యేసుక్రీస్తు దాసుడును అపొస్తలుడునైన సీమోను పేతురు, మన దేవునియొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తుయొక్కయు నీతినిబట్టి, మావలెనే అమూల్యమైన విశ్వాసము పొందినవారికి శుభమని చెప్పి వ్రాయునది. తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగామీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. (2 పేతురు 1:1—4)

మీరు ప్రతిరోజూ ఉదయాన్నే లేచి, రోజులోని ప్రతి పరిస్థితికి శాంతి, జ్ఞానం, దైవిక శక్తి మరియు జ్ఞానం కోసం ఒక మాత్ర వేసుకోవాలి, మీరు ఈ విధంగా చేస్తారా? స్పష్టంగా, మనం మొదట ఆయనను వెతుక్కుంటూ రోజంతా ఆయనను అడుగుతూ ఉంటే దేవుడు మనకు వాగ్దానం చేస్తాడు.

## లోతుగా తవ్వండి

**ఈ వచనాలలో దేవుని వాగ్దానాలను గుర్తించండి.**

అటువలె మీరును అడుగుడి, మీ కియ్యబడును; వెదకుడి, మీకు దొరకును;తట్టుడి, మీకు తీయబడును. అడుగు ప్రతివానికియ్యబడును, వెదకువానికి దొరకును,తట్టువానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పామునిచ్చునా? గుడ్డునడిగితే తేలు నిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను. (లూకా 11:9—13)

యేసుక్రీస్తు సిలువపై మరణించినప్పుడు, ఆయన మన ప్రతి ఒక్కరి పేరులో కృప, తెలివితేటలు, జ్ఞానం మరియు శక్తిని నిక్షేపించాడు (ఎఫెసీయులకు 1:3). అయితే, మీరు ఆయన పేరును ఉపయోగిస్తే మాత్రమే మీరు మీ ఖాతా నుండి ఉపసంహరణ చేయవచ్చు మరియు ఆయనను స్వీకరించే మరియు విశ్వసించే వారికి ఆయన మాత్రమే తన పేరును ఇస్తాడు.

మీరు ఈ మధ్య ఎంత తరచుగా ఈ బ్యాంకుకు వెళ్లారు? భక్తితో కూడిన జీవితాన్ని గడపాలని, దేవునితో కొన్ని నిమిషాలు ఒంటరిగా ఉండాలనే మీ ప్రయత్నాలు పరధ్యానంలో మునిగిపోయాయా? వైఫల్యాన్ని మిమ్మలను మీ ప్రభువు నుండి దూరం చేయనివ్వకండి. ఆయన సహాయం కోసం అడగండి మరియు దానిని కొనసాగించండి. నిరుత్సాహంతో దోచుకోబడవద్దు లేదా ఉపయోగించక పోవడం వల్ల మీ ఖాతాను నిర్జీవం చేయకండి.

## కట్టడం కొనసాగించండి

'' ఆయన తో మీ సంబంధం బలహీనంగా లేదా పాతబడిందని దేవుడు మీకు వెల్లడి చేస్తే, ముందుగా చేయవలసినది క్షమాపణ అడగడం (**1 యోహాను 1:9**). ఆయన తో "నన్ను క్షమించండి. నేను మరచిపోయాను. నేను నా మొదటి ప్రేమను కోల్పోయాను. నేను జీవించుటకు కారణమైన నీతో మరియు నీతో సహవాసానికి బదులుగా, నా జీవిత విధులు, కోరికలు మరియు ఇబ్బందులను అనుమతించాను " అని చెప్పండి.

ఆపై కొత్తగా ప్రారంభించడానికి కట్టుబడి ఉండండి. ఒక అధ్యాయాన్ని చదవడానికి ప్రతిరోజూ పదిహేను నిమిషాలతో ప్రారంభించండి లేదా దేవుడు మీతో మాట్లాడే వరకు చదవండి. పదిహేను నిమిషాల ప్రార్థనతో ప్రారంభించండి. తనను తాను మీకు బయలుపరుస్తాడు అన్న నిరీక్షణతో ఆయన సన్నిధిలో మిమ్మలను మీరు ఉంచుకోండి, ఆయనను స్తుతించండి. మీరు అది పూర్తిచేసినతరువాత, యోహాను సువార్తను చదవడం ప్రారంభించండి మరియు మీరు చదివిన వాటిని ధ్యానించండి.

చివరగా, డైరీ తీసుకుని, . మీ భక్తి సమయాన్ని రికార్డుగా ఉంచుకోవడం అంటే, "ఈ రోజు నీవు నాతో ఏదైనా చెపుతావని నేను ఆశిస్తున్నాను." అని మీతోను మరియు ప్రభువు తోను చెప్పడం. ప్రభువు కోసం వేచి ఉండండి మరియు ఆయన  మీకు ఏది ఇచ్చినా, దానిని వ్రాసి, తేదీని నోట్ చేయండి. ఆయన  మీకు కొంత దిశానిర్దేశం చేయవచ్చు లేదా ప్రార్థన లేదా ఆయన  వాగ్దానాలను మీకు గుర్తు చేయవచ్చు.

ఓకే డైరీని ఉంచడం వల్ల, గతంలో దేవుడు ఏమి చేసాడో మరియు ఆయన మనకు ఏమి చూపించాడో చూడగలుగుతాము, మరియు ప్రస్తుత శోధన కోసం మన బలాన్ని పునరుద్ధరించుకునేలా చేస్తుంది. ఒక రోజు, మీరు మీ డైరీని తిరిగి చూచిన్నప్పుడు, దేవుడు మీతో ఏవిధంగా మాట్లాడాడు అన్న విషయాల వల్ల మీకు కన్నీళ్లు వస్తాయి.

సాన్నిహిత్యం అనేది ఒక ప్రక్రియ. ప్రతిరోజూ పదిహేను నిమిషాలతో ప్రారంభించండి మరియు అది పెరుగుతుంది. మీరు క్రీస్తులో ఏ విధంగా ఉండాలో, ఎడతెగకుండా ప్రార్థిస్తూ, రోజంతా ఆయనతో సహవాసంలో ఏ విధంగా ఉండాలో నేర్చుకుంటారు. ఈ బలమైన పునాదిపై, మీరు దృఢమైన వివాహం మరియు కుటుంబాన్ని నిర్మించగలరు.
దేవునితో అనుదిన సాన్నిహిత్యాన్ని పెంపొందించుకునే మరిన్ని భక్తి సూచనల కోసం అంబంధం సి చూడండి:

# అనుబంధం - వనరులు

ఈ అనుబంధాలు అదనపు వనరులుగా చేర్చబడ్డాయి. అవి మొత్తం ఐదు సంపుటాలలోనూ కనిపిస్తాయి, అయితే ప్రతి సంపుటిలో అన్ని అనుబంధాలు చేర్చబడలేదు. మీరు నిర్దిష్ట అనుబంధాన్ని సమీక్షించాలనుకుంటే, దిగువ జాబితాలో అది ఎక్కడ ఉందో కనుగొనండి.

అనుబంధం ఎ: తీర్మానపు లేఖ

అనుబంధం బి: మీ జీవితాన్ని క్రీస్తుకు అప్పగించడం

అనుబంధం సి: దేవునితో దైనందిన సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడం

అనుబంధం డి: సిఫార్సు చేయబడిన పుస్తకాలు

అనుబంధం ఇ: సమర్ధవంతంగా వినడం, సమర్ధవంతమైన స్వీయ-మూల్యాంకనం

అనుబంధం ఎఫ్: మీ ప్రేమపూర్వక సంభాషణను మెరుగుపరచడం

అనుబంధం జి: చక్రాన్ని విచ్ఛిన్నం చేయడం

అనుబంధం హెచ్: భర్త అవసరాలు

అనుబంధం ఐ: వ్యతిరేకతకు భర్త యొక్క బైబిలు పరమైన ప్రతిస్పందన

అనుబంధం జే: భర్త తన భార్యను పరిశుద్ధపరచడానికి చేసే బైబిలు మార్గాలు

అనుబంధం కే: భార్య అవసరాలు

అనుబంధం యల్: సహచర అవసరాలు

అనుబంధం యమ్: సాధారణ అడ్డంకులు

అనుబంధం ఎన్: పురుషుల కోసం వివాహంలో శారీరక సాన్నిహిత్యం

అనుబంధం ఓ: మహిళలకు వివాహంలో శారీరక సాన్నిహిత్యం

అనుబంధం పి: నమ్మకం మరియు క్షమాపణ

అనుబంధం క్యు: వివాహం స్వీయ-మూల్యాంకనం

అనుబంధం R: పదకోశం సంపుటం 1 సంపుటం 2 సంపుటాలు 2 & 3 సంపుటం 4 సంపుటం 5

# అనుబంధం ఎ- సమర్పణ లేఖ

ప్రియమైన శిష్యుడా,

మీరు ఈ పాఠాలను ప్రారంభించినప్పుడు, మీ వివాహం కోసం ఆయన మార్గదర్శకత్వం మరియు జ్ఞానాన్ని కోరినప్పుడు దేవుడు ఆశీర్వదిస్తాడని నేను మిమ్మును ప్రోత్సహించాలాని అనుకుంటున్నాను.

వర్క్‌బుక్‌లను పూర్తి చేయడానికి తీవ్రమైన సమర్పణతో ఉండమని నేను మిమ్ములను సవాలు చేయాలనుకుంటున్నాను. దేవుడు మిమ్ములను ప్రారంభించడానికి నడిపిస్తే, మీరు పూర్తి చేయాలని ఆయన కోరుకుంటున్నారని తెలుసుకోండి. ఈ క్రింది సమర్పణను చదివిన తరువాత, దయచేసి క్రింద సంతకం చేసి తేదీని నోట్ చేయండి.

ప్రభువు తన సత్యాలను వెల్లడించుటకు, మీరు విశ్వసించాలాని మరియు ఆయన చిత్తాన్ని నెరవేర్చే కృప "శక్తి" మీకు ఇవ్వాలని నా ప్రార్థన.

పూర్తి చేయడానికి సమర్పణ

నా వివాహం కోసం ప్రభువు చిత్తం మరియు మార్గదర్శకత్వం కోసం, మరియు ప్రతి తరగతికి (నమోదు చేసుకున్నట్లయితే) హాజరగుటకు, ప్రతి పుస్తకాన్ని పూర్తి చేయడానికి, నాకు కేటాయించిన హోంవర్క్‌ని పూర్తి చేయడానికి మరియు నా జీవిత భాగస్వామి కోసం ప్రార్థించడానికి నేను కట్టుబడి ఉంటాను.

ప్రతి భాగస్వామి వారి యొక్క వర్కబుక్కును సంతకము చేయాలి. ఇరువురికి ఒకే బుక్ ఉంటే, వేరొకటి అడగండి లేదా పూర్తి పాఠాన్ని FDM. WORLDలో డౌన్లోడ్ చేసుకోండి. అప్పుడు ఈ పాఠాన్ని పూర్తిచేయుటకు ప్రతి భాగస్వామికి ఒక వర్క్ బుక్కు ఉంటుంది.

# అనుబంధం బి

# మీ జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుకోవడం

బహుశా మీరు వివాహం యొక్క కొన్ని రంగాలలో కష్టపడి ఉండవచ్చు మరియు మీ పోరాటాలు బలహీనమైన లేదా అస్థిరమైన ఆత్మీయ జీవితం యొక్క ఫలితమని గ్రహించవచ్చు. మనము ఆయన రాజ్యాధికారానికి సమర్పించుకున్నప్పుడు, దేవుడు మనలను ఆశీర్వదిస్తానని, ప్రోత్సహిస్తానని మరియు బలపరుస్తానని వాగ్దానం చేస్తున్నాడు.

> **యెహోవా తన ప్రజలకు బలము ననుగ్రహించును**
> **యెహోవా తన ప్రజలకు సమాధానము కలుగజేసి**
> **వారి నాశీర్వదించును. (కీర్తనలు 29:11)**

ప్రభువుకు ఒక ప్రార్థన వ్రాయండి. మీ జీవితంలో ఆయనకు మొదటి స్థానం ఇవ్వడానికి కట్టుబడి ఉండండి మరియు మీ వివాహంలో ఆయన మీకు ఇచ్చిన పాత్రను నెరవేర్చడానికి సహాయం కోసం అడగండి.

బహుశా మీరు మీ జీవితాన్ని క్రీస్తుకు ఎన్నడూ అప్పగించలేదు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని మరియు ఆయన తో సంబంధాన్ని కలిగి ఉండటానికి మీకు మార్గాన్ని అందించాడని తెలుసుకోండి. సమర్పణకు మీరు కొన్ని పనులు చేయాలి.

1. మీరు పాపులని గుర్తించండి మరియు అంగీకరించండి.
ఎందుకంటే అందరూ పాపం చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోయారు. (రోమా 3:23)
ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము. (రోమా 6:23)
2. యేసు మీ పాపాల కోసం సిలువపై మరణించాడని విశ్వసించండి మరియు పాపులు క్షమించబడటానికి మరియు దేవునితో సమాధాన పరచబడడానికి ఆయనే ఏకైక మార్గం.

యేసు అతనితో, “యేసు —నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు.” (యోహాను 14:6)
లేదా మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.” (అపొస్తలుల కార్యములు 4:12)

3. మీ పాపాలను యేసు వద్ద ఒప్పుకోండి మరియు పశ్చాత్తాపపడండి (విచారాన్ని కలిగియుందండి), మిమ్మల్ని క్షమించమని అడగండి.

"ప్రభువు సముఖము నుండి విశ్రాంతికాలములు వచ్చునట్లును. మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి." (ఆపోస్తలుల కార్యములు 3:19)
"అదేమనగా—యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు." (రోమా 10:9)

4. యేసును మీ హృదయంలోకి రావాలని ఆయనను అడగండి ఆయనను మీ రక్షకుడిగా మరియు ప్రభువుగా స్వీకరించండి.

"తన్ను ఎందరంగీకరించిరో వారికంద రికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను."(యోహాను 1:12)

క్రీస్తుతో మీ సరికొత్త సంబంధాన్ని ప్రారంభించడానికి క్రింది ప్రార్థనను పునరావృతం చేయండి.

ప్రభువైన యేసు, నేను పాపిని అని అంగీకరిస్తున్నాను. నా పాపానికి చింతిస్తున్నాను. నా కోసం సిలువపై చనిపోయినందుకు మరియు నా పాపానికి మూల్యం చెల్లించినందుకు ధన్యవాదాలు. దయచేసి నా హృదయంలోనికి రండి. నీ పరిశుద్ధాత్మతో నన్ను నింపండి మరియు నీ శిష్యునిగా ఉండుటకు నాకు సహాయము చేయండి . నన్ను క్షమించి నా జీవితంలోనికి వచ్చినందుకు ధన్యవాదాలు. నేను ఇప్పుడు దేవుని బిడ్డను మరియు నేను ఒకానోక రోజు నీతో పరలోకానికి నిన్ను వెంబడిస్తాను. ధన్యవాదాలు. ఆమెన్.

# అనుబంధం సి

# దేవునితో అనుదిన సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడం

రక్షణ ద్వారా పొందుకునే గొప్ప బహుమతి, దేవునితో సన్నిహిత, ఆధారపడే సంబంధాన్ని కలిగి ఉండటమే. ఆయన మీ నుండి కోరుకునేది ఏమీ లేదు.

**సమయాన్ని కేటాయించండి.**

రోజులోని ఉత్తమ సమయాన్ని (ఉదయం లేదా సాయంత్రం) ఎంచుకోండి మరియు దేవునితో అనుదిన భక్తికి కట్టుబడి ఉండండి. మీరు పట్టుకోలేని లక్ష్యంతో నిరుత్సాహానికి గురికాకండి. చిన్నగా ప్రారంభించండి, ఆపై మీరు పెరుగుతున్న కొద్దీ సమయాన్ని జోడించండి. ప్రతి రోజు పదిహేను నిమిషాలతో ప్రారంభించండి.

## బైబిలు గ్రంథాన్ని ఎంచుకోండి.

ఒక అధ్యాయం (లేదా సుదీర్ఘ అధ్యాయమైతే తక్కువ) లేదా కొన్ని వచనాలు చదివి, దానిపై ధ్యానం చేయండి. అదనంగా, మీరు అనుదిన భక్తి పుస్తకం నుండి కూడా చదవాలనుకోవచ్చు. అనుబంధం D చూడండి: సూచించబడిన పఠనం కోసం సిఫార్సు చేయబడిన పుస్తకాలు.

## ప్రార్థించండి.

మీరు ఇప్పుడే చదివిన సత్యాల గురించి ప్రత్యేకంగా ప్రార్థించండి. అవి మీ జీవితానికి ఏ విధంగా వర్తిస్తాయో వెల్లడించమని దేవుడిని అడగండి. ఆయన అధికారానికి మిమ్ములను మీరు సమర్పించుకోవడానికి మరియు విధేయతతో స్పందించడానికి వినయం కోసం ప్రార్థించండి.

## ఆయన మాట వినండి.

కొన్ని నిమిషాలు మౌనంగా గడపండి, వినండి. ఇది మొదట అసౌకర్యంగా ఉండవచ్చు. మనము నిరంతరం పరధ్యానంలో జీవిస్తుంటాము మరియు నిశ్శబ్దంగా కూర్చోవడం అలవాటు చేసుకోలేదు. పట్టుదలతో ఉండండి మరియు దేవుడు మీతో మాట్లాడటానికి నమ్మకంగా ఉంటాడు. పరిశుద్ధాత్మ మీలో నివసిస్తున్నాడని మరియు మీ ఆలోచనలలో మీకు పరిచర్య చేయగలడని జ్ఞాపకం ఉంచుకోండి.

## ఒక డైరీని ఉంచండి

వ్యక్తిగత ఉపయోగం కోసం, మీ ప్రార్థనలు, అనుభవాలు, ఆలోచనలు లేదా ప్రతిబింబాలను దానిలో నమోదు చేయండి. మీకు సంబంధిత వచనాలు ఏవో మరియు ప్రభువు మీ హృదయంతో మాట్లాడే ప్రతిదానిని వ్రాయండి.

## తిరిగి ప్రార్థించండి.

మీ ప్రార్థనల గురించి ఉద్దేశపూర్వకంగా ఉండండి. మీకు మార్గనిర్దేశం చేయడానికి ACTS పద్ధతిని ఉపయోగించండి:

* A——ఆరాధన——దేవుని ఆరాధించడం మరియు స్తుతించడం.
* C——ఒప్పుకోలు ——ఏదైనా తెలిసిన పాపాలను ఒప్పుకొని పశ్చాత్తాపపడడం.
* T——కృతజ్ఞతార్పణ ——మీ జీవితంలో దేవుని ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలియజేయడం.
* S——విన్నపం ——మీ అవసరాలు మరియు ఇతరుల అవసరాల కోసం వినయంగా అభ్యర్థనలు చేయడం.

ఆయన సన్నిధిని తెలుసుకోవడానికి మరియు గుర్తించడానికి మీకు సహాయం చేయమని దేవుడిని అడగడం ద్వారా రోజును ముగించండి
.

# అనుబంధం డి సిఫార్సు చేయబడిన పుస్తకాలు

దేవునితో మీ సంబంధాన్ని మరింతగా పెంచుకోవడానికి అనేక అద్భుతమైన పుస్తకాలు ఉన్నప్పటికీ, మీకు మార్గనిర్దేశం చేయడానికి, బోధించడానికి మరియు సవాలు చేయడానికి మేము ఈ క్రింది వాటిని సిఫార్సు చేస్తున్నాము.

## శిష్యత్వం పుస్తకాలు

*క్రిస్టియన్ ఫౌండేషన్ ట్రూత్స్: ఎ స్ట్రాంగ్ ఫౌండేషన్ ఫర్ ఎ డిసిపుల్*, క్రెయిగ్ కాస్టర్
*ఎక్స్పీరియన్సింగ్ గాడ్, నోయింగ్ అండ్ డూయింగ్ ద విల్ ఆఫ్ గాడ్*, హెన్రీ టి. బ్లాక్‌బీ, రిచర్డ్ బ్లాక్‌బీ,
మరియు క్లాడ్ వి. కింగ్
*మ్యాన్ టు మ్యాన్*, చార్లెస్ ఆర్. స్విండాల్
*మెన్ ఆఫ్ కరేజ్*: గాడ్స్ కాల్ టు మూవ్ బియోండ్ ద సైలన్స్ ఆఫ్ ఆడం, డా. లారీ క్రాబ్
*పేరెంటింగ్ ఈజ్ ఎ మినిస్ట్రీ సిరీస్*, క్రెయిగ్ కాస్టర్

## ధ్యాన పుస్తకాలు

డైలీ ఎక్స్పీరియన్స్ విత్ గాడ్, ఆండ్రూ ముర్రే
డ్రాయింగ్ నియర్: డైలీ రీడింగ్స్ ఫర్ ఎ డీపర్ ఫెయిత్, జాన్ ఎఫ్. మాక్‌ఆర్థర్
ఎవ్రీ డే విత్ జీసస్: ఫస్ట్ స్టెప్స్ విత్ న్యూ బిలీవర్స్, గ్రెగ్ లారీ
*ఎక్స్పీరియన్సింగ్ గాడ్, నోయింగ్ అండ్ డూయింగ్ ద విల్ ఆఫ్ గాడ్*, హెన్రీ టి. బ్లాక్‌బీ, రిచర్డ్ బ్లాక్‌బీ,

మరియు క్లాడ్ వి. కింగ్

మీట్ ది బైబిల్: ఎ పనోరమా ఆఫ్ గాడ్స్ వర్డ్ ఇన్ 366 డైలీ రీడింగ్స్ అండ్ రిఫ్లెక్షన్స్, బ్రెండా

క్విన్ అండ్ ఫిలిప్ యాన్సీ

మూమెంట్స్ టుగెదర్ ఫర్ కపుల్స్, డెన్నిస్ అండ్ బార్బరా రైనీ

మై అట్మోస్ట్ ఫర్ హిస్ హయ్యస్ట్,, ఓస్వాల్డ్ ఛాంబర్స్

ఆన్ ద ఆదర్ సైడ్ ఆఫ్ గార్డెన్, బిబ్లికల్ వుమన్ హుడ్, వర్జీనియా రూత్ ఫుగేట్

స్ట్రీమ్స్ ఇన్ ది డెసర్ట్, మిసెస్ చార్లెస్ ఇ. కౌమాన్

ది లవ్ దేర్ డే బై డే: ఎ ఇయర్ ఆఫ్ డివోషన్స్ ఫర్ కపుల్స్, స్టీఫెన్ అండ్ అలెక్స్ కేంద్రిక్

ది పవర్ ఆఫ్ ఎ ప్రేయింగ్ వైఫ్, స్టార్మీ ఒమార్టియన్

ది వన్ ఇయర్ బుక్ ఆఫ్ సామ్స్, విలియం జే. పీటర్సన్ అండ్ రాండీ పీటర్సన్

ఉండర్స్టాన్డింగ్ టీన్స్, క్రెయిగ్ కాస్టర్

## పిల్లలు మరియు యవనస్తుల కోసం ధ్యాన మరియు శిష్యత్వ పుస్తకాలు

బాడ్ టు ది బోన్: ఫిఫ్టీన్ యంగ్ బైబిల్ హీరోస్ హూ లివ్డ్ రాడికల్ లైవ్స్ ఫర్ గాడ్, మెక్‌ఫెర్సన్

ఫేవరేట్ బైబిల్ స్టోరీస్, కరోలిన్ పాసిగ్ జెన్సన్ (వివిధ వయసులు)

గాడ్ అండ్ మీ, డివోషన్స్ ఫర్ గర్ల్స్, లిన్ మేరీ-ఇట్నర్ క్లామెర్‌తో సహా పలు రచయితలు-దయాన్ కోరీ, లిండా యం. వాషింగ్టన్, అండ్

జీనెట్ డాల్ (వివిధ వయసులు)

గాడ్ హావ్ గాడ్: ఫన్ డివోషన్స్ ఫర్ బాయ్స్, ఏజ్ 2—5 బై లిన్ మేరీ-ఇట్నర్ క్లామెర్

గాట్ హావ్ గాడ్, కూల్ దివోషన్స్ ఫర్ గైస్, లెగసీ ప్రెస్, లిండా ఎమ్‌తో సహా బహుళ రచయితలు

వాషింగ్టన్, మరియు జీనెట్ డాల్ (వివిధ వయసుల)

గ్రోయింగ్ లిటిల్ ఉమెన్: కాప్చరింగ్ టీచబుల్ మూమెంట్స్ విత్ యువర్ డాటర్, డోనా జె. మిల్లర్ లిండా హాలండ్

టాక్షీట్లు, డేవిడ్ లిన్ ద్వారా (జూనియర్ హైస్కూల్ మరియు హైస్కూల్ కోసం వివిధ పుస్తకాలు)

యూత్ డివోషన్స్, జోష్ మెక్‌డోవెల్

# అనుబంధం ఆర్ నిఘంటువు

ఈ నిర్వచనాలు, Webster's New International Dictionary of the English Language, G & C Merriam Company, and The Complete Word Study Dictionary, Spiros Zodhiates, AMG Publishers. Webster's Spiros Zodhiates, AMG Publishers. మొదలగు వాటినుండి తీసుకోబడ్డాయి.

ఈ నిర్వచనాలు Webster's New International Dictionary of the English Language, G & C Merriam Company మరియు The Complete Word Study Dictionary, Spiros Zodhiates, AMG Publishers నుండి తీసుకోబడ్డాయి.

నిలిచి యుండడం: ఓపికతో ఉండుట, నిలిచి ఉండుట; ఒక స్థలంలో కొనసాగుట; లొంగిపోకుండా భరించుట.

ధృవీకరించుట: నిర్ధారించుట; ప్రామాణికమైనదని ధృవీకరించుట; అనుకూలంగా ధృవీకరించుట.

అహంకారం లేదా గర్వం: అహంకారంతో ఉండుట; స్వీయ-ప్రాముఖ్యత యొక్క అనుభూతి లేక ప్రదర్శన, ఇతరుల పట్ల నిర్లక్ష్యం.
గర్వించదగిన: తనకు తానుగా ఉన్నత హోదా, అనవసరమైన ప్రాముఖ్యతను కల్పించడం.

అన్నిటినీ భరించుట: Stego (Geek) దాయుట. కప్పుట. ప్రేమ ఇతరుల లోపాలను దాచిపెడుతుంది లేదా వాటిని కప్పివేస్తుంది. ఓడ పై కప్పు నీరు లేదా వర్షాన్ని దూరంగా ఉంచుతుంది కాబట్టి ఇది ఆగ్రహాన్ని దూరంగా ఉంచుతుంది.

విశ్వసించడం: పిస్టుఓ (గ్రీకు). ఏదో ఒకదానిపై నమ్మకం కలిగి ఉండటం లేదా గట్టిగా ఒప్పించడం. ఇది ఆశించే నిరీక్షణ యొక్క వైఖరిని సూచిస్తుంది.

అతిశయంగా మాట్లాడడం: తన గురించి, లేదా తనకు సంబంధించిన విషయాలను గొప్పగా చెప్పుకోవడం; ప్రగల్భాలు.

సహచరుడు: మరొకరితో కలిసి ఉన్న లేదా కంపెనీలో ఉన్న వ్యక్తి; జీవిత భాగస్వామి, సహచరుడు, జీవిత భాగస్వామి వలే కొన్ని ప్రత్యేక సంబంధాల ఆసక్తి గల వ్యక్తి లేదా స్నేహితుడు. .

పోల్చదగినది: ఒకేలా ఉండనిప్రతిరూపం, మరొక వైపు, వ్యతిరేక భాగం, మిత్రుడు, సహచరుడు

రాజీ: పరస్పర ఏకాభిప్రాయాల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవడం.

దిద్దుబాటు: దైవిక జీవనాన్ని సూచిస్తూ, పడిపోయిన దానిని నిటారుగా ఉంచడం, దాని సరైన స్థితికి ఏ విధంగా పునరుద్ధరించాలో దేవుని వాక్యం చెపుతుంది.

అపవిత్రపరచడం: మియానో (గ్రీకు). గాజు మరక వంటి రంగుతో మరక, లేపనం చేయడం, కలుషితం చేయడం, అపవిత్రం చేయడం.

క్రమశిక్షణ: హుపోపియాజో (గ్రీకు). నాకౌట్ గుద్దులు ఇస్తున్న బాక్సర్లను వివరించడానికి ఉపయోగిస్తారు; నలుపు మరియు నీలం రంగులోనికి వచ్చే వరకు ముఖం యొక్క భాగానికి నేరుగా కళ్లకింద గుద్దులు. (సంబంధిత భాగాలు: 1 తిమోతి 4:7—8; జూడ్ 3; 2 పేతురు 1:5—6)

దైవిక శక్తి: శక్తి, డునామిస్ (గ్రీకు). క్రియాశీలక బలం, లేదా దేవుడు మాత్రమే చేయగలిగినది చేయగల సామర్థ్యం

సిద్ధాంతం: దేవుని దైవిక సూచన జీవితానికి, దైవభక్తికి మరియు కుటుంబానికి అవసరమైన సమగ్రమైన మరియు సంపూర్ణమైన దైవిక సత్యాన్ని అందిస్తుంది.

క్షేమాభివృద్ధి: ఓయికోడోమ్ (గ్రీకు). వేరొకరి ఆత్మీయ లాభం లేదా పురోగతి కోసం నిర్మాణాత్మకం; ఇల్లు లేదా నిర్మాణాన్ని నిర్మించడాన్ని సూచించడానికి ఉపయోగిస్తారు.
అన్నిటినీ సహించుట: భరించడం, హుపోమెనో (గ్రీకు). కష్టాల భారంగా, కింద ఉండడానికి, భరించడానికి, శ్రమ అనుభవించడం. రోగి యొక్క సమ్మతి, అది ఇకపై నమ్మకం లేదా ఆశ లేనప్పుడు దాన్నీ గట్టిగా పట్టుకోవడం.

ఆనందపరచడం: సగా (హీబ్రూ). యెషయా ఈ క్రియాపదానిని ఉపయోగించాడు, మత్తులో ఊగిసలాట, మెలికలు తిరగడం లేదా మత్తులో ఊగదానిని సూచిస్తుంది, (యెషయా 28:7). వైన్ లేదా బీర్ నుండి మాత్రమే కాకుండా ప్రేమ నుండి కూడా మత్తును నిర్వచించవచ్చు (సామెతలు 5:19-20).

అసూయ: మరొకరి శ్రేష్ఠత లేదా అదృష్టాన్ని చూసి అసంతృప్తి లేదా అసౌకర్యం, కొంత ద్వేషం మరియు సమాన ప్రయోజనాలను కలిగి ఉండాలనే కోరిక; హానికరమైన ద్వేషం.

నిరీక్షణ: ఎదురుచూపు, లేదా ఏదో జరుగుతుందని ఊహించడం ; ఊహించిన ప్రమాణం.

విడిచిపెట్టు: తిరస్కరించడం. ప్రతిరోజూ మన ప్రాధాన్యతలను దేవుని వాక్యానికి సమలేఖనం చేయడం, అప్పుడు అది మనపై ఆయన చిత్తాన్ని ఉంచుతుంది.

మృదువైన: సముచితమైన, సమానమైన; న్యాయమైన, మితమైన, సహనంగల, చట్టపరమైన నిర్వహణ అవసరం లేని. ఒక కేసు యొక్క వాస్తవాలను మానవీయంగా మరియు సహేతుకంగా చూసే శ్రద్ధను వ్యక్తపరుస్తుంది.

యదార్థత: డోకిమియోన్ (గ్రీకు). పరీక్షించి ఆమోదించబడినది. అన్ని మలినాలను తొలగించే ప్రక్రియలో ఉన్న లోహాలను వివరించడానికి ఉపయోగిస్తారు.

మహిమపరచుట: ఆలోచించడం, గౌరవించడం, ప్రశంసించడం, గౌరవనీయమైన స్థానంలో ఉంచడం ద్వారా లేదా గౌరవం ఇవ్వడం.

హృదయం: కార్డియా (గ్రీకు). కోరికలు, భావాలు, ఆప్యాయతలు, ఆవేశాలు, ప్రేరణల ఆస్థానం; మెదడు.

హృదయం: లెబాబ్ (హీబ్రూ). మనస్సు, అంతర్గత వ్యక్తి (సంకల్పం, భావోద్వేగాలు). ఈ పదం ప్రాథమికంగా అంతర్గత వ్యక్తి యొక్క మొత్తం వైఖరిని వివరిస్తుంది.

సహాయకుడు: అజార్ (హీబ్రూ). సహాయం, ఆధారం, ప్రోత్సాహం; ఒకరిని హత్తుకోవడం, రక్షణ మరియు మరొకరికి సహాయం చేసేవాడు.

సహాయకుడు: ఎజర్ (హీబ్రూ). సహాయం, ఇవ్వబడిన సహాయం, సహాయం చేసిన వ్యక్తులను సూచిస్తుంది. ఆదాము యొక్క సాటియైన సహాయకురాలిగా హవ్వ సృష్టించబడింది (ఆదికాండము 2:18, 20). ఇశ్రాయేలీయులకు సహాయకర్తగా ప్రభువు (హోషేయ 13:9). ఇశ్రాయేలు ప్రధాన సహాయకునిగా తండ్రియైన దేవుడు (నిర్గమకాండము 18:4; ద్వితీయోపదేశకాండము 33:7; కీర్తనలు 33:20; 115:9-11).

సహాయకుడు: వెంట వచ్చి సహాయం చేసేవాడు, నడిపించేవాడు కాదు.

నీతియందు ఉపదేశము : వాక్యం సానుకూల శిక్షణను అందిస్తుంది. సూచన అనేది తప్పుడు ప్రవర్తనను మందలించడం మరియు సరిదిద్దడం మాత్రమే కాకుండా, నిజానికి పిల్లలకి దైవిక ప్రవర్తనలో శిక్షణనిస్తుంది (అపో కార్యాలు 20:32; 1 తిమోతి 4:6; 1 పేతురు 2:1-2).

దయ: క్రిస్టోస్ (గ్రీకు). మంచి చేయుట; మృదువుగా, దయగా. కనికరముగా, కృపగలిగిన, మరియు మొరటైన, కఠినమైన, పదునైన, ఉగ్రమైన లేక క్రూరమైన వాటికీ వ్యతిరేకమైన మంచి స్వభావము.

తెలివితేటలు: ఎపిగ్నోసిస్ (గ్రీకు). జ్ఞానాన్ని పొందడంలో మరియు దానిని అన్వయించడంలో పూర్తిగా పాల్గొనడం.

దీర్ఘశాంతము లేదా సహనం: దీర్ఘ-సహనాన్ని కలిగి ఉండటం అనేది తొందరపాటుతో కూడిన కోపానికి వ్యతిరేకం; ప్రజల పట్ల అవగాహన మరియు సహనాన్ని కలిగి ఉంటుంది. విశ్వాసాన్ని కోల్పోకుండా లేదా వదులుకోకుండా పరిస్థితులను మనం భరించడం అవసరం.
ప్రేమ: అగాపే (గ్రీకు). యోగ్యత లేని పాపుల పట్ల దేవుని హృదయ స్పందన. అగాపే అనేది తాను ప్రేమించే వారియొక్క ప్రయోజనం కోసం, ఆయన కుమారుని యిక్క స్వచ్ఛంద త్యాగం ద్వారా మనిషికి క్షమాపణను తేవడం ద్వారా దేవుని యొక్క ప్రేమ ప్రదర్శింపబడింది. ఇతరుల కార్యాలతో సంబంధం లేకుండా దేవుని ఉండే ప్రత్యేక లక్షణం, ఇతరుల ఉత్తమ ప్రయోజనాలను కోరుతుంది; మనిషికి ఏది మంచిదో అది దేవుడు తనకు తెలిసిన దానిని చేయడంలో ఉంటుంది మరియు మనిషి కోరుకునేది కాదు. అగాపే అనేది బేషరతుగా ప్రేమించడాన్ని ఎంచుకోవడం.

ప్రేమ: ఫిలియో (గ్రీకు). సంతోషకరమైనది అని దేనిని మానవ ఆత్మ గ్రహిస్తుందో దాని స్పందనే ప్రేమ. ఇది అగాపే నుండి భిన్నంగా ఉంటుంది మరియు ఉన్నత స్థానం, ఉన్నత గౌరవం మరియు సున్నితమైన ఆప్యాయత గురించి మాట్లాడుతుంది మరియు మరింత భావోద్వేగంగా ఉంటుంది. స్నేహించేప్రేమ; ఆ ప్రేమ వస్తువు నుండి ఒకరు పొందే ఆనందం ద్వారా నిర్ణయించబడుతుంది. ఫిలియో షరతులతో కూడిన ప్రేమ.

ధ్యానించడం: మూలుగుట, ఉచ్చరించుట, గొణుగుట, విని వినపడనట్టు చదవడం లేదా తనలోతాను సంభాషించడం, మనస్సు గ్రహించేవిధంగా మననం చేయడం. నీటిలో నానబెట్టిన టీ బ్యాగ్ ద్రవంలోనికి ప్రవేశించినట్లు, మన మనస్సులు గ్రహించేలా లేఖనాలను ధ్యానించడం. బైబిలు ప్రపంచంలో, ధ్యానం ఒక నిశ్శబ్ద అభ్యాసం కాదు.

పరిచారకుడు (నామవాచకం): ఒక సేవకుడు లేదా వెయిటర్; పర్యవేక్షించే, పరిపాలించే మరియు నెరవేర్చే వ్యక్తి.

పరిచారకుడు (క్రియ): సర్దుబాటు చేయడానికి, నియంత్రించడానికి మరియు క్రమంలో పెట్టడానికి ; సేవ చేయడం, మరొకరికి సేవ చేయడం; సేవకునిగా ప్రభువు కోసం శ్రమించే వాడు.

అవినీతిని సహించకపోవడం (అధర్మం): ఎవరైనా పాపంలో పడటం లేదా తప్పు చేయడం మీరు చూసినప్పుడు, మీరు వారి పట్ల సంతోషంగా ఉండరు లేదా ప్రతీకారం తీర్చుకోలేరు.

పరిపూర్ణత చెందడం: టెలియో (గ్రీకు). పరిపూర్ణత పొందడం,, ఇది ఏదో ప్రక్రియలో ఉందని సూచిస్తుంది. ప్రత్యేకించి చివరివరకు పూర్తి చేయడం, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం, పని లేదా విధిని పూర్తి చేయడం అనే అర్థాన్ని ఇస్తుంది.

ప్రాధాన్యత: ఒకదానికంటే వేరొకదానిని ఎక్కువ ఇష్టపడడం. సరైనది లేదా కానిది.

సమకూర్చు: ప్రోనోయో (గ్రీకు). జాగ్రత్తగా ఆలోచించడం, ఆలోచించడం, పరిగణలోనికి తీసుకోవడం, శ్రద్ధ వహించడం, సామరస్యపూర్వకంగా ముందుగానే ఆలోచించడం, మరొకరికి సరఫరా చేయడంలో శ్రద్ధ వహించడం.

ఉద్దేశం: ఉద్దేశించిన లేదా ఆశించిన ఫలితం లేదా లక్ష్యం.

ప్రతిచర్య: ఒక ఉత్తేజానికి లేక ప్రేపరేపణకు స్పందించడం, లేదా వ్యతిరేకతతో వ్యవహరించడం.

శరీరంతో స్పందించడం: ఒక క్రైస్తవుడు ఒక పరిస్థితికి పాపాత్మకమైన రీతిలో, వారి పాత పతనమైన స్వాభావికమైన యొక్క అలవాటు లేదా పరిశుద్ధాత్మ శక్తి మరియు జ్ఞానం కంటే వారి బలం మరియు అవగాహనతో ప్రతిస్పందించడం.

సత్యంలో ఆనందించడం: గొప్ప ఆనందం కలిగి ఉండటం; దేవుని వాగ్దానాలపై ఆధారపడిన సత్యాన్ని బట్టి ఆనందించడం.

పశ్చాత్తాపపడుట: పాపాల నిమిత్తం, పశ్చాత్తాపం ఫలితంగా ఒకరి జీవితాన్ని సవరించడానికి; దేవుని యెదుట తాను చేసిన లేదా చేయడం విస్మరించిన వాటికీ పశ్చాత్తాపపడుట. వెనక్కి తిరిగి మరొక దిశలో వెళ్ళడానికి; ఒకరి మనస్సు, ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చే సంకల్పం మరియు జీవితాన్ని మార్చడానికి; పనులను వేరొక విధంగా చేయడానికి.

గద్దింపు: విశ్వాసం మరియు ప్రవర్తనలో ఏది తప్పు లేదా పాపం అని దేవుని వాక్యం చెపుతుంది.

స్పందించుట: సానుకూలంగా లేదా అనుకూలంగా స్పందించుట.

ప్రేమతో స్పందించడం: పరిశుద్ధాత్మ యొక్క అంతర్గత మార్గదర్శకత్వం, ప్రేమ, జ్ఞానం మరియు శక్తితో స్పందించడం.

సరిగ్గా విభజించడం: మీరు వడ్రంగి, తాపీపని లేదా ఒకదానితో ఒకటి కుట్టడానికి గుడ్డ ముక్కను కత్తిరించినట్లు నేరుగా కత్తిరించడం.

మొరటుగా: గరుకుదనంగా వర్ణించబడుట; కఠినమైన, తీవ్రమైన, అందవిహీనంగా, అసభ్యకరమైన, లేదా పద్ధతిలో లేదా కార్యాలలో అభ్యంతరకరమైనది.

సంతృప్తి పరచుట: రావా (హీబ్రూ). నీళ్లు ఇవ్వడం, తడపడం, నిండా త్రాగడానికి నీళ్లు ఇవ్వడం. ఇది ఎవరికైనా పానీయం ఇవ్వడాన్ని అక్షరాలా మరియు అలంకారికంగా సూచిస్తుంది (కీర్తనలు 36:8-9; 65:10-11). దీనర్థం కోరుకున్నదంతా తాగడం, సంతృప్తి పరచడం (సామెతలు 5:19; 7:18).

భద్రత: ప్రమాదం లేదా ముప్పు నుండి విముక్తి పొందే స్థితి, ఒకరు సురక్షితంగా ఉన్నారని మరియు ఒకరి శ్రేయస్సు మరొకరిచే భరోసా ఇవ్వబడుతుంది, భర్త నాయకత్వంలో భార్య సురక్షితంగా విశ్రాంతి తీసుకుంటుంది.

వెదకండి మరియు మీ మనస్సును సరిపరచుట: ఈ చర్య ఒక నిరంతర ప్రక్రియ అని తప్పనిసరి క్రియావాచకం సూచిస్తుంది. . వెతకడం అంటే చూడడం మరియు కనుగొనడానికి ప్రయత్నించడం. మనస్సును కుదుట పెట్టండి అన్నది, మీ ఇష్టాలను, ఆప్యాయతలను మరియు మనస్సాక్షిని సూచిస్తుంది.

మొదట వెతకండి: చేయుట మరియు ఎన్నడూ ఆపకుండుట (మత్తయి 6:33).

మీ సొంత విధానంలో వెదకండి: మీ చర్యలు లేదా మార్గాలు ఇతరులను ఏ విధంగా ప్రభావితం చేస్తాయనే ఆందోళన లేకుండా మీ స్వంత ఆసక్తులకు ఏది బాగా సరిపోతుందో దానిని అనుసరించడం. దేవుని లేదా మీ జీవిత భాగస్వామి యొక్క దృక్పధాలను కలిగిఉన్న సూచనలను స్వీకరించడానికి ఇష్టపడకపోవడం.

అధ్యయనం: తప్పనిసరి క్రియ; చేయవలసిన మరియు కొనసాగించవలసిన ఆదేశం. అత్యుత్సాహంతో కూడిన పట్టుదల, శ్రద్ధ వహించడం, ఒకరి ఉత్తమమైన పనిని చేయడానికి ప్రతీ ప్రయత్నం చేయడం, లక్ష్యాన్ని సాధించడంలో ఆసక్తిగా మరియు శ్రద్ధగా ఉండడాన్ని సూచిస్తుంది.

లోబడు: హుపోటాస్సో (గ్రీకు). లొంగిపోవడం, సహకరించడం, బాధ్యత వహించడం మరియు భారాన్ని మోయడం వంటి స్వచ్ఛంద వైఖరి.

చెడుగా ఆలోచించకపోవడం: లోగిజోమై (గ్రీకు) అంటే లెక్కించుటకు లేక గణించుటకు, లెక్కలతో ఒక్కరు నిమగ్నమై ఉండడం అని అర్థాన్నిచ్చే ఒకరి మనస్సులోని ఆలోచనలను ఏకం చేయడానికి ఒక అక్కౌంటింగ్ పదంగా వాడబడింది.

ప్రతి మంచి పని కోసం పూర్తిగా సన్నద్ధం: దేవుడు తన చిత్తాన్ని మనం అర్థం చేసుకోవాలని మరియు ఆయన వాక్యంలోని బైబిలు సూత్రాలను విధేయతతో అనుసరించడం ద్వారా శక్తిని పొందాలని దేవుడు ఉద్దేశిస్తున్నాడు.

రూపాంతరమవడం: మేతా మొర్ఫోసిస్ (గ్రీకు). దీని నుండి మనం పరివర్తన అనే పదానిని పొందాము. గొంగళి పురుగు నుండి సీతాకోకచిలిక వలే పూర్తి భిన్నంగా మారడం. .
సత్యం: దేవుని వాక్యం నుండి వచ్చింది; ఏది ఒప్పు మరియు తప్పు అని స్పష్టం చేస్తుంది.

చేతి పనితనం: పోయెమా (గ్రీకు). దీని నుండి మనం వాక్యం అనే పదాన్ని పొందాము. ఏదైనా చేయడానికి; ఒక పని, చేతిపని, పనితనం లేదా కళాఖండం.

# Bibliography- ముగింపు గమనికలు


1. జెన్నిఫర్ వోల్ఫ్, “ది సింగిల్ పేరెంట్ స్టాటిస్టిక్స్ బేస్డ్ సెన్సస్ డేటా,” వెరీ వెల్ ఫ్యామిలీ, చివరిగా సవరించినది మే 22, 2018, https://www.verywellfamily.com/single-parent-census-data-2997668.

2. “ప్యూ రీసెర్చ్ సోషల్ అండ్ డెమోగ్రాఫిక్ ట్రెండ్స్,” ప్యూ రీసెర్చ్ సెంటర్, సవరించబడింది 12/14/11, www.pewsocialtrends.org.

3. జాన్ మాక్ఆర్థర్ జూనియర్, ది మాక్ఆర్థర్ స్టడీ బైబిల్ (నాష్‌విల్లే, TN: వర్డ్ పబ్., 1997), జెనెసిస్ 2:18..

4. మాక్ఆర్థర్, ది మాక్ఆర్థర్ స్టడీ బైబిల్, 2 తిమోతి 3:16.

5. స్పిరోస్ జోదియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ: న్యూ టెస్టమెంట్ (చట్టనూగా, టి.ఎన్:ఎ. యమ్ జి పబ్లిషర్స్, 2000), 481.

6. జోదియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ, #5048.

7. మాక్ఆర్థర్, ది మాక్ఆర్థర్ స్టడీ బైబిల్, జెనెసిస్ 2:24.

8. మాక్ఆర్థర్, ది మాక్ఆర్థర్ స్టడీ బైబిల్, జెనెసిస్ 2:24.

9. రాండీ ఆల్కార్న్‌తో స్టీఫెన్ & అలెక్స్ కేండ్రిక్, ది రిజల్యూషన్ ఫర్ మెన్, ed. లారెన్స్ కింబ్రో (నాష్‌విల్లే, టి.ఎన్: బి అండ్ హెచ్ పబ్లిషింగ్, 2011), 115.

10. వారెన్ బేకర్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ: ఓల్డ్ టెస్టమెంట్ (చట్టనూగా, టి.ఎన్:ఎ. యమ్ జి పబ్లిషర్స్, 2003), 537.

11. స్పిరోస్ జోదియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ: న్యూ టెస్టమెంట్, (చట్టనూగా, టి.ఎన్:ఎ. యమ్ జి పబ్లిషర్స్, 2000), ఎలక్ట్రానిక్ ఎడిషన్.

12. జోదియేట్స్, ది కంప్లీట్ వర్డ్ స్టడీ డిక్షనరీ, ఎలక్ట్రానిక్ ఎడిషన్.

13. థామస్ డి. లీ మరియు హేన్ పి. గ్రిఫిన్, "1, 2 తిమోతి, టైటస్," ది న్యూ అమెరికన్ కామెంటరీ వాల్యూమ్. 34, (నాష్‌విల్లే: బ్రాడ్‌మాన్ & హోల్మాన్ పబ్లిషర్స్, 2001), 112.

14. వెబ్‌స్టర్స్ న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ది ఇంగ్లీష్ లాంగ్వేజ్; రెండవ ఎడిషన్ అన్‌బ్రిడ్జ్డ్; (స్ప్రింగ్‌ఫీల్డ్, MA: G & C మెరియం కంపెనీ, 1944).

## About the Author

## Craig Caster



**A fool. A student with dyslexia. A high school graduate with a third-grade reading level. An ignorant husband and abusive father. All described Pastor Craig Caster at one time in his life, but God had a different plan for him. Despite Craig's fear of**

**public speaking, God called him to full-time ministry in 1994. He stepped out in faith without formal education or a seminary degree. He was ordained in 1995 and has since written four books; discipled many men; counseled hundreds; led countless to Christ; and taught thousands through marriage and parenting seminars, men's retreats, and pastors' conferences throughout the US and internationally. All by the grace and power of God.**

**Although Craig gave His life to Jesus in 1979, his transformation started when he began to abide in Jesus and His Word daily. He truly believes Jesus desires a close relationship with each one of us. His life is forever changed because he pursues this relationship and is completely dependent on Christ.**

### Be Encouraged

**If you are struggling to trust that God can work in and through your life, be encouraged by Pastor Craig's story. Don't let your past sins, learning disabilities, fear of teaching or speaking, or lack of education stop you from being obedient to the call of God on your life. God desires to make you His disciple, and if you are married or have children, He wants to form you into a spouse and parent who honors Him. His grace is amazing and limitless. He loves you and desires to be glorified through you.**

### God's Promise to You

**Thanks be to God for His abundant promises and provision. Meditate on His promises from the words of "Simon Peter, a bondservant and apostle of Jesus Christ."**

**To those who have obtained like precious faith with us by the righteousness of our God and Savior Jesus Christ:**

**Grace and peace be multiplied to you in the knowledge of God and of Jesus our Lord, as His divine power has given to us all things that pertain to life and godliness, through the knowledge of Him who called us by glory and virtue, by which have been given to us exceedingly great and precious promises, that through these you may be partakers of the divine nature, having escaped the corruption that is in the world through lust.**

But also for this very reason, giving all diligence, add to your faith virtue, to virtue knowledge, to knowledge self-control, to self-control perseverance, to perseverance godliness, to godliness brotherly kindness, and to brotherly kindness love. For if these things are yours and abound, you will be neither barren nor unfruitful in the knowledge of our Lord Jesus Christ. (2 Peter 1:1–8)

# About Family Discipleship Ministries

Family Discipleship Ministries (FDM), a nonprofit ministry established in 1994 by founder and director Pastor Craig Caster, strives to support, educate, and train the body of Christ to minister to families. To accomplish this goal, FDM offers workbooks, supporting videos, and online materials for individual study, small groups, home-group study, and one-on-one discipleship. They conduct seminars on marriage, parenting, understanding teens, and church discipleship planning.

FDM's ministry goal is to exhort, train, and equip leaders of Christian churches to develop a vision for discipleship and provide biblically solid workbooks to help them minister to their church families. Since 1995, thousands of people have completed the marriage and parenting classes, and hundreds of churches within the US and abroad have ministered to their congregations using FDM materials. Their ministry also helps many families through free online resources found at FDM.world.

FDM actively ministers internationally in countries such as Russia, Ukraine, Cuba, Mexico, Africa, Singapore, Japan, and China. Find out more at FDM.world.